సంపుటి: 78 సంచిక: 17 పుటలు: 52

జాగృతి

కలి 5127 - శ్రీ విశ్వావసు మాఘ బహుళ అష్టమి
09-15 ఫిబ్రవరి 2026
వెల: ₹20/-

తెలుగు రాష్ట్రాలకు సంఘ శతాబ్ది సందేశం

ఆత్మ నిర్భరతే ఆయువుపట్టు

కేంద్ర బడ్జెట్ 2026-27

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

ఆదిభిక్షువు గూటికి వటవృక్ష పోటు

తమిళనాడు, కృష్ణగిరి జిల్లా, హోసూర్ సమీపంలోని బెగిలి గ్రామంలో చోళుల కాలం నాటి 900 సంవత్సరాల పురాతన శివాలయం బయటపడింది. స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు, పురావస్తు పరిశోధకురాలు జయలక్ష్మి కృష్ణగిరి మ్యూజియం, ప్రాంతీయ చరిత్ర డాక్యుమెంటేషన్ సమూహాల మద్దతుతో ఈ శివాలయాన్ని వెలుగులోకి తెచ్చారు. ఈ శివాలయం దాదాపు 200 సంవత్సరాల పురాతనమైన ఒక భారీ మర్రి చెట్టు కింద పూర్తిగా దాగి ఉంది. దాంతో తరతరాలుగా స్థానిక ప్రజలకు కనిపించకుండాపోయింది. పాండవగుడి అనే పేరున్న ఆ ప్రాంతం అందరికీ సుపరిచితమైనదే అయినప్పటికీ బెగిలి గ్రామస్థులు ఎవరూ శివాలయంలోకి ప్రవేశించలేకపోవడం విశేషం. 11వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం ఒకటవ కులోత్తుంగ చోళుడు కాలం నాటి శిల్ప కళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. సమీపంలోని త్రిశూలం, సూర్యుడు, చంద్రులను వర్ణించే రాతి శిల్పం ద్వారా పరిశోధకులు ఈ ప్రదేశం పురాతన ప్రాముఖ్యతను గుర్తించారు. ఈ చిహ్నాలు ఆలయం ఒకప్పుడు ఉన్నత హోదాను కలిగి ఉండేదని, అలనాటి రాజుల ఆదరణ పొందిందని సూచిస్తున్నాయి. అయితే శతాబ్దాల తరబడి ప్రకృతిలో మార్పులు, మానవ జోక్యం కారణంగా నేడు ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. దురాశాపరులు నిధుల కోసమని గర్భగుడిని ధ్వంసం చేశారు. శివలింగాన్ని ఎత్తుకొనిపోయారు. నంది విగ్రహం నామరూపాల్లేకుండా పోయింది.. సమీపంలోని నీరాళి మండపం (నీటి మండపం) కూడా శిథిలావస్థకు చేరుకుంది. ప్రధాన ఆలయంలో ఎక్కువ భాగం మట్టి పొరల కింద ఉంది. తొమ్మిది శతాబ్దాలనాటి శివాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకొనిరావాలని తమిళనాడు ప్రభుత్వం, పురావస్తు శాఖకు స్థానికులు, పురావస్తు పరిశోధకులు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర బడ్జెట్ 2026-27

ఆత్మ నిర్భరతే ఆయువుపట్టు

सत्यमेव जयते

- అంతర్జాతీయ అనిశ్చితులకు దీటుగా..
- మూడు కర్తవ్య నిష్టల ప్రతిపాదన
- సెమీ కండెక్టర్‌ల రంగంలో 2.0
- చేనేత, ఖాదీలకు విశ్వఖ్యాతి
- బ్యాంకుల పటిష్టతకు కమిటీ
- ఉద్యానపంటలకు ఊతం
- శ్రామికశక్తి ఉపాధికి కృషి
- నైపుణ్య వృద్ధికి పథకాలు

విశ్లేషణ 10వ పేజీ నుంచి..

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ఆయుధానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పదును లేకుండా చేశారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న సాకు చూపించి, భారత్ ఉత్పత్తులపై అమెరికా 50 శాతం వరకు ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. 2026-27 సంవత్సరానికి ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్ సమర్పించిన రెండు రోజులకే ప్రతీకార సుంకాలను 18 శాతం తగ్గించినట్టు అమెరికా ప్రకటించింది. ఇది యాదృచ్ఛికం కావచ్చు. లేదా ఒక క్రమంలోనే జరిగి ఉండవచ్చు. ఏమైనా అమెరికా సుంకాల బెదిరింపులకు భారత్ లొంగబోదన్న సంకేతం మాత్రం ప్రపంచమంతటికీ ఈ బడ్జెట్ ప్రతిపాదనతో వెళ్లింది. ఇది భారత సార్వభౌమాధికారం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మొదటి నుంచి చెబుతున్నట్టు 2047లో వికసిత్‌భారత్‌ను చూడాలన్న లక్ష్యంతోనే ప్రతి బడ్జెట్‌ను సమర్పిస్తున్నది. ఈ బడ్జెట్ కూడా ఆ బాటలో నడిచిందని నిపుణులు చెబుతున్నారు.

ఈ బడ్జెట్‌లోను ఆత్మ నిర్భర భారత్ తాత్పికత సుస్పష్టం. ఆత్మ నిర్భర భారత్‌లో అంతర్లీనంగా ఉండేదే సార్వభౌమాధికారం ఎడల తిరుగులేని నిబద్ధత. పాశ్చాత్య దేశాలు భారత్ పట్ల పైకి ఎలాంటి ప్రేమ కనపరిచినా, ఈ దేశం ఎదుగుదల మీద గుర్రుగానే ఉన్నాయి. ఆ ఎదుగుదల వేగం తగ్గించడానికి చూస్తున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ, తమ మాటను అలక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్నది ఇదే. ఆ సుంకాలతో ఔషధరంగం, జౌళి పరిశ్రమ, సముద్రం నుంచి వచ్చే ఆహారోత్పత్తులు దారుణంగా దెబ్బతిన్నాయి. కానీ ఇందుకు పరిష్కారం అమెరికా షరతులకు పూర్తిగా తలొగ్గి మన విధానాల నుంచి వెనక్కి తగ్గడం కాబోదు. అందుకే ట్రంప్ సుంకాల దెబ్బ పడిన ఆయా రంగాలకు బడ్జెట్‌లో చేయూతనిచ్చారు. వాటి ఎగుమతులను ప్రోత్సహించేందుకు పూనుకున్నారు. మూడం చెలలో దిగుమతులు తగ్గించాలని కూడా ప్రతిపాదించారు. ఆ విధంగా అమెరికా బాధిత రంగాలకు కస్టమ్స్ నుంచి ఊరట కల్పించారు సీతారామన్. ప్రపంచ మార్కెట్‌తో దీటుగా ఎగుమతులను విస్తరించాలన్న వ్యూహాన్ని కూడా అమలు చేస్తున్నారు.

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మాఘ బహుళ అష్టమి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

ఆత్మ నిర్భరతే ఆయువుపట్టు

జాగృతి పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు శ్రేయోభిలాషులకు **మహా శివరాత్రి శుభాకాంక్షలు** - అసోసియేట్ ఎడిటర్

ధారావాహిక నవల

(22) **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

20లో

ప్రత్యేక వ్యాసాలు

శ్రీనాథ మహాకవి 'శివరాత్రి మాహాత్మ్యం' పరిశీలన

సదాశివా! ప్రణమామ్యహమ్

26లో

జాగృతి

సంపాదకీయం

ఆత్మ నిర్భర భారత్, సార్వభౌమాధికారం

స్వదేశీ స్ఫూర్తిని బడ్జెట్‌లో ప్రతిఫలింపచేస్తూ మూడంచెల వ్యూహాన్ని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. మొదటిదశలో ఇతర దేశాలపై ఇప్పటికే ఆధారపడిన రక్షణ, ఇంధన, ఆరోగ్య రంగాలలో స్వయంసమృద్ధిని సాధించడానికి తక్షణమే కృషి ప్రారంభిస్తారు. రెండోదశలో ఇతర దేశాలతో పోటీ పడే విధంగా సెమీ కండక్టర్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చురింగ్ ఎగుమతులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తారు. మూడోదశలో దేశీయంగా సరసమైన ధరలకు దొరకని ఉత్పత్తులను మాత్రం దిగుమతి చేసుకుంటారు. భారత్ సహా ప్రపంచ దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్య చిప్‌ల కొరత. దీని పరిష్కారం కోసం భారత్ ఇంత క్రితమే సెమీ కండక్టర్ మిషన్‌ను విస్తరించుకుంది. దీనికి కొనసాగింపుగా ఇప్పుడు 2.0ను కొత్త బడ్జెట్‌లో ప్రకటించింది.

మోదీ ప్రభుత్వం మొదటి నుంచి దేశ భద్రతకు అగ్రతాంబూలం ఇస్తున్నది. గతంలో చైనా, పాకిస్తాన్ నుంచి సరిహద్దులకు ఉన్న ముప్పు ఇప్పుడు బాంగ్లాదేశ్ వైపు కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో రక్షణ రంగానికి నిధులు పెంచడం ఆహ్వానించదగినది. ఇదే బడ్జెట్ పరిభాషలో చెప్పాలంటే స్థూల జాతీయోత్పత్తిలో రక్షణ బడ్జెట్‌ను రెండు శాతానికి పెంచారు.

అనుత్పాదక వ్యయాలకు సాధ్యమైనంత దూరంగా ఉండడమే మొదటి నుంచి బీజేపీ, ఎన్‌డీఏ విధానంగా పాటిస్తున్నాయి. బడ్జెట్ ప్రతిపాదనకు, శాసనసభల ఎన్నికలకు మధ్య వ్యవధి తక్కువగా ఉంటే బడ్జెట్ నిండా తాయిలాలు తాండవించడం చూస్తాం. కానీ బీజేపీ ప్రభుత్వాలు ఈ అవాంఛనీయ పోకడకు ఆది నుంచి దూరంగానే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ నియమాన్ని మరింత కఠినంగానే అమలు చేస్తున్నది. ఈ బడ్జెట్‌లోను అలాంటి క్రమశిక్షణనే ప్రతిపాదన వేళ పాటించారు. ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి, నాలుగు రాష్ట్రాల శాసనసభలకు వచ్చే రెండు మూడు నెలలోనే ఎన్నికలు జరగబోతున్నాయి. అందులో పశ్చిమబెంగాల్, తమిళనాడులలో తన ఉనికిని బలంగా చాటుకోవడం ఒక రాజకీయపక్షంగా బీజేపీకి అత్యవసరం. అక్కడి పరిస్థితులు అలాంటివి. పశ్చిమ బెంగాల్ ఒక అరాచక రాష్ట్రం. వేర్పాటువాదానికి అధికారికంగా మద్దతు ఉన్న రాష్ట్రం. పొరుగు దేశం నుంచి చొరబాట్లు ఆపడానికి కంచె నిర్మించే పనికి కూడా అడ్డం పడుతున్న పార్టీ అక్కడ రాజ్యమేలుతున్నది. ఇక సెక్యులరిజం మాటున మెజారిటీ ప్రజల మనోభావాలను పదే పదే దారుణంగా అవమానిస్తున్న డీఎంకే అధికారంలో ఉన్న రాష్ట్రం తమిళనాడు. దేశ సమైక్యతకు డీఎంకే ముమ్మాటికీ ముప్పు. వీటిని ఓడించాలి. అయినా ఇందుకు కేంద్ర ప్రభుత్వం, దానిని నడిపిస్తున్న బీజేపీ ప్రజాకర్షక బడ్జెట్‌ను రుద్దలేదు. ప్రజాధనాన్ని తమ పార్టీ గెలుపునకు, పరోక్షంగా ఓట్లు కొనుగోలుకు ఉపయోగించే నీచత్వానికి దిగజారలేదు. ఓట్ల కోసం ఉచితాల బడ్జెట్‌ను దేశం మీదకు వదలలేదు.

ఇది పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవ దర్శన స్వర్ణోత్సవ సంవత్సరం. ఆత్మ నిర్భర భారత్ ఆశయం ఆ దర్శనం నుంచి అందినదే. ప్రపంచ దేశాలలో భారత్ ప్రత్యేకతను చాటడానికి, దేశీయమైన ఆలోచనలతో, స్వదేశీతో ముందుకు సాగడానికి ఆత్మ నిర్భర భారత్ రాచబాట అని ఇప్పుడు రుజువు అవుతున్నది. భారతీయుల ఆత్మగౌరవాన్ని, భారత సార్వభౌమాధికారాన్ని ఆ సిద్ధాంతం నిశ్చయంగా నిలుపుతుంది. వరసగా 9వసారి బడ్జెట్ సమర్పించినందుకు నిర్మలా సీతారామన్‌ను అభినందించాలి. సార్వభౌమాధికార స్పృహను నిర్ద్వంద్వంగా ప్రకటించిన మొదటి బడ్జెట్ ఇదే కావచ్చు. ★

38లో

కథ

అమ్మకూచి

- వసుంధర

తెలంగాణకు తోడ్పాటుగా కేంద్ర బడ్జెట్ (తెలంగాణ)	-	12
బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట (ఆంధ్రప్రదేశ్)	-	14
ద్రవిడవాదం ముసుగులో హిందూ వ్యతిరేకత (చర్చ)	-	18
ఐరోపాతో చరిత్రాత్మక ఒప్పందం (అంతర్జాతీయం)	-	24
జంట కళలు (మహిళ)	-	28
జానపద గీతిక-జాతి జీవనాళిక (గళమెత్తిన గతం)	-	30
అజిత్ మరణంతో శరద్‌కు రాజకీయ సమాధి?(నివాళి)	-	32
జాగృత కర్మయోగి (ప్రత్యేక వ్యాసం)	-	33
మమతా దీదీ ఆటకట్టు? (జాతీయం)	-	36
హిట్ వికెట్...బాంగ్లాదేశ్ క్రికెట్! (క్రీడ)	-	43
బాలజాగృతి	-	46
వరుస సినిమాలతో సరికొత్త జోష్ (సినిమా)	-	50



సైన్స, ధర్మం సమన్వయం

విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య విభేదాలు లేవు; రెండింటినీ సమన్వయం చేసుకుని మూఢనమ్మకాలను వదిలేయాలి. భారత్ విశ్వగురువుగా ఉద్భవించాలంటే ఇలాంటి సమన్వయం, ఐక్యత అవసరం అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ అన్నారు.

సంస్థ గురించి బయట జరిగే ప్రచారాన్ని నమ్మవద్దని, సంస్థను సందర్శించి, దాని పనితీరును ప్రత్యక్షంగా అనుభవించి, స్వంత అవగాహనను ఏర్పరచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో భాగంగా జనవరి 29,30 తేదీలలో విజయవాడ, నేషనల్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ క్యాంపస్‌లో 'భవిష్యత్ భారతదేశ దృక్పథం, దిశ' పేరిట జరిగిన కార్యక్రమంలో సంస్థ తత్వం, పనితీరు, భవిష్యత్తు కోసం దార్శనికతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజున ఆహ్వానితులతో సంభాషించారు. వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఆర్ఎస్ఎస్‌పై అపోహలను స్పష్టం చేసి, వాటిని దూరం చేయడానికి ప్రయత్నించారు.

ఆర్ఎస్ఎస్‌తో మరే ఇతర సంస్థకు పోలిక లేదని, సంస్థ కొనసాగిస్తున్న కార్యక్రమాలు అత్యంత విస్తారమైనవని అందుకే చాలా మందికి, కడకు ఆర్ఎస్ఎస్‌లో చాలా కాలంగా పనిచేస్తున్నవారికి కూడా ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవలసినది ఇంకా మిగిలి ఉంటుందని మోహన్ భాగవత్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ద్వితీయ సర్‌సంఘ్‌చాలక్ పరమపూజనీయ గురూజీ మాటను ప్రస్తావించారు. 15 సంవత్సరాలుగా సర్‌సంఘ్‌చాలక్‌గా పనిచేస్తున్నప్పటికీ ఆర్ఎస్ఎస్ గురించి తనకు తెలిసింది చాలా తక్కువ అని వారు ఒకానొక సందర్భంలో అన్నారని మోహన్ భాగవత్ తెలిపారు. ఏదైనా విషయానికి సంబంధించి కేవలం ప్రసంగాలు విన్నంత మాత్రాన, పుస్తకాలు చదివినంత మాత్రాన నిజ అనుభవం సాక్షాత్కారం కాదని, ఇది ఆర్ఎస్ఎస్‌కు కూడా వర్తిస్తుందన్నారు.

ఆర్ఎస్ఎస్ కేవలం ఒక సంస్థ కాదని, ఒక జీవన విధానమని భాగవత్ అన్నారు. దాని మూలాలను గుర్తుచేసుకుంటూ, హిందూ సమాజాన్ని ఏకం చేసే లక్ష్యంతో 1925లో విజయదశమి నాడు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గెవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏ వ్యక్తి, సమాజం లేదా పరిస్థితులకు వ్యతిరేకంగా, ఎవరితోనో పోటీపడటానికి ఏర్పడలేదని, రాజకీయ అధికారం కోసం ఆవిర్భవించలేదని స్పష్టం చేశారు. మాకు(ఆర్ఎస్ఎస్) అధికారం, పేరు, ప్రతిష్ఠలు లాంటివి ఏమీ అక్కరలేదని తేల్చిచెప్పారు. వాటి వెంట తాము పరుగులు తీసేదీ లేదని తెలిపారు. "సమాజ సంక్షేమం కోసం పనిచేసే నిస్వార్థ వ్యక్తులను సృష్టించడం ఆర్ఎస్ఎస్ లక్ష్యం" అని తెలిపారు.

హిందూ ధర్మ భావనను వివరిస్తూ, హిందూ అనేది ఒక మతం కాదని, వైవిధ్యాన్ని స్వీకరించే, అన్ని రకాల ఆరాధనలను గౌరవించే సాంస్కృతిక లక్షణం అని అన్నారు. భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ సాంస్కృతికంగా హిందువులేనని స్పష్టం చేశారు. బీజేపీ, వీహెచ్‌పీ వంటి సంస్థలు స్వతంత్రంగా పనిచేస్తాయని, అవి ఆర్ఎస్ఎస్ నియంత్రణలో లేవని కూడా స్పష్టం చేశారు.

ప్రతిరోజూ ఒక గంటసేపు జరిగే ఆర్ఎస్ఎస్ శాఖలు వివిధ కులాలు, ప్రాంతాలు, మతాల ప్రజలను ఒకచోట చేర్చి, క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యతను పెంపొందిస్తాయని భాగవత్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ ఎదుర్కొంటున్న విమర్శలను ప్రస్తావిస్తూ, దాదాపు 70 సంవత్సరాలుగా సంస్థ వ్యతిరేకతను, దుష్ప్రచారాన్ని భరించిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ముస్లింలకు లేదా మైనారిటీలకు వ్యతిరేకం కాదని, సమాజం, దేశం అభ్యున్నతి కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

1857 తొలి స్వరాజ్య పోరాటంలో భారతదేశం ఓడిపోవడాన్ని ప్రస్తావిస్తూ; 'ఆ పోరాటంలో మనం ఎందుకు ఓడిపోయాం? అని ప్రజలు ఆలోచించడం మొదలుపెట్టారు. మనకు ఏం తక్కువ? ధైర్య, సాహసాలతో మూర్తీభవించిన వీరసైనికులకు లోటు లేదు. ధన,ధాన్యాలు పుష్కలంగా ఉన్నాయి. వనరులు కావలసినన్ని ఉన్నాయి. ఆర్థికంగానూ, ఆధ్యాత్మికంగానూ నిండుగా ఉన్నాం. ఐనా మనకు ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులు, మనతో ఏ మాత్రం సరితూగని గుప్పెడు మంది పరాయి దేశాల నుంచి వచ్చి మన దేశంలోకి చొరబడ్డారు. మనపై విజయం సాధించారని భారతీయులు పరిపరి విధాలుగా కలతచెందారు. ఇదేదో ఒకసారో రెండు సార్లో జరిగింది కాదు లెక్కలేనన్ని సార్లు జరిగింది (విదేశీ చొరబాట్లు, వారి గెలుపు). అలా దురాక్రమణతో గెలిచినవారు భారత్‌పైన ఇస్లాంను రుద్దారు' అని మోహన్ భాగవత్ తెలిపారు. ఇలా ఎందుకు జరిగింది? అని భారతీయుల్లో అనేకులు ఆత్మపరిశీలన చేసుకున్నారు. చివరకు భారతీయులకు అన్నీ ఉన్నప్పటికీ ఐక్యత లేకపోవడం భారత్‌పై సంఖ్యా బలం లేని విదేశీయుల దండయాత్ర, దురాక్రమణ, విజయాలకు దారితీసిందనే ముగింపునకు వచ్చారని తెలిపారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వరాజ్య ఉద్యమం నందర్భంగా భారతీయుల్లో వ్యక్తి నిర్మాణం కోసం సంస్కరణలకు మహాత్మా గాంధీ నడుం బిగించారని చెప్పారు. అనేక మంది ఆయన బాటలో నడిచారు. అయితే స్వరాజ్యం సిద్ధించిన తర్వాత అలాంటి సంస్కరణవాదులంతా స్వప్రయోజనాలకు అంకితమై పోయారని అన్నారు. అయినప్పటికీ వ్యక్తి నిర్మాణం దిశగా సంస్కరణలు నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. స్వామి వివేకానంద, అరబిందో స్ఫూర్తిగా భారతీయ మూలాలకు చేరుకోవడంద్వారా ప్రతీ ఒక్కరు అంతర్గతంగా జాగృతమై బయటి ప్రపంచాన్ని మేల్కొలపాలని సభికులకు సర్‌సంఘ్‌చాలక్ పిలుపునిచ్చారు. ఆ క్రమంలో ప్రజల్లో అజ్ఞానాంధకారాన్ని తొలగించాలని, సమాజంలో అసమానత

తో విశ్వగురువుగా భారత్

విజయవాడలో డాక్టర్ మోహన్ భాగవత్

లను, పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ హెడ్గెవార్ జీవితం గురించి కూడా మాట్లాడారు. ఆయన దేశభక్తి, త్యాగం, సామాజిక ఐక్యత పట్ల నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు జన్మతః దేశభక్తులు. వారు మూడవ తరగతి చదువుతున్నప్పుడు విక్టోరియా మహారాణి పట్టాభిషేకం వజ్రోత్సవాలు జరిగాయి. ఆ సందర్భంగా పాఠశాలలో మిఠాయిలు పంచి పెట్టారు. డాక్టర్‌జీ వాటిని చెత్తబుట్టలో పారేశారు. అదేంటి అలా చేశావు? అని తోటి విద్యార్థులు ప్రశ్నించారు. అందుకు సమాధానంగా ఇది మన వేడుక కాదు. ఎవరైతే మనల్ని బానిసలుగా చూస్తున్నారో వారు వేడుక చేసుకుంటున్నారు. వారి వేడుక మనకు విషాదంతో సమానం. అలాగే వారు పంచిపెట్టిన మిఠాయిలు మనకు విషంతో సమానం అని బదులిచ్చారు. అలాంటి ఒక దేశభక్తితో కూడిన జ్వాలను అంతటి చిరుప్రాయంలోనే డాక్టర్‌జీ తనలో ఇముడ్చుకున్నారని తెలిపారు.

దేశంపై విదేశీ దురాక్రమణలను ప్రస్తావిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో రెండు పర్యాయాలు ప్రసంగించారని ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ తెలిపారు. విదేశీయులకు వారి స్వంత బలంతో భారత్‌ను జయించే తాహతు లేదు, కేవలం భారత్‌లో వేర్వేరు వర్గాల మధ్య అంతర్గత విభజనలను తమ శక్తిగా మార్చుకొని వారు మన దేశాన్ని కబళించారు, అలాంటి అంతర్గత విభజనలు భారత్‌ను బలహీన పరిచాయి అని అంబేడ్కర్ వ్యాఖ్యానించారని చెప్పారు.

కానీ నేడు మనం పార్లమెంట్‌లో వేర్వేరు పక్షాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాం. అది ప్రజాస్వామ్యంలో సర్వ సాధారణం అని ఎవరైనా అనవచ్చు. కానీ అలాగని మనలోని ఐక్యతా భావనను విస్మరించరాదు అని మోహన్ భాగవత్ తెలిపారు. ఐక్య పోరాటంతోనే మనకు స్వరాజ్యం వచ్చింది. స్వరాజ్యం సిద్ధిస్తే భారతీయులందరూ బాగుంటారనే ఐక్యతా భావనతో అనేక మంది స్వతంత్ర సమరయోధులు అమరులైనారు. మన పెద్దలు కూడా ఐక్యంగా ఉండటం ద్వారా సమాజంలోని అన్ని రుగ్మతలను పారదోలవచ్చు అని అన్నారని సర్‌సంఘ్‌చాలక్ గుర్తు చేశారు. అందుకనే డాక్టర్‌జీ భారతీయుల్లో ఐక్యతను తీసుకురావడానికి ఎనిమిది నుంచి 10 సంవత్సరాల కాలానికి అనేకానేక ప్రయోగాలు చేశారు. ఆ ప్రయోగాలు ఆశించిన ఫలితాలను ఇచ్చిన తర్వాత వారి సన్ని హితులు, శ్రేయోభిలాషుల సమక్షంలో విజయ దశమినాడు హిందూ సమాజం కోసం ఒక సంస్థను స్థాపిస్తున్నట్టు డాక్టర్‌జీ ప్రకటించారని చెప్పారు. సంస్థ ద్వారా మనం చేయాల్సిన పనులు ఏమిటి? అని కూడా ఉన్నవారు ప్రశ్నించినప్పుడు మనమంతా కూర్చొని మాట్లాడుకొని, సమాజంలో అనేకమందిని కలవడం ద్వారా కార్యాచరణను నిర్ణయిద్దాం అని డాక్టర్‌జీ అన్నారు. వారు చెప్పినట్టుగానే కూర్చొని



మాట్లాడుకోవడం, అనేకమందిని కలిసి చర్చించిన తర్వాత ఒక విధానాన్ని డాక్టర్‌జీ ప్రకటించారు. ఆ మెథడాలజీకి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని పేరు పెట్టారు. అయితే ప్రజలు ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోవడంలో దానికి అనుబంధంగా ఉన్న వీహెచ్‌పీ, బీజేపీ, తదితర సంస్థల ఆసరా తీసుకుంటారు. వాటిల్లో స్వయంసేవకులతో పాటుగా ఇతరులు కూడా ఉంటారు. అలాగని ఆ సంస్థల ఏర్పాటులో ఆర్ఎస్ఎస్ ప్రమేయం ఏ మాత్రమూ లేదు. వాటిని స్వయంసేవకులు ఏర్పాటు చేసుకున్నారు. అవి స్వయంప్రతిపత్తితో పనిచేసుకుంటూ ముందుకు సాగుతున్నాయి. వాటిపైన ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి నియంత్రణ ఉండదు. దేనినైనా నియంత్రించాలనుకునేవారికి అధికారం ఉండాలి. అలా చూసినప్పుడు ఆర్ఎస్ఎస్ వద్ద ఎలాంటి అధికారం లేదు. అందుచేత నియంత్రించే అవకాశం లేదు అని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా అన్ని రంగాలకు సంబంధించిన సంఘాలు ఉన్నాయి. మీకు ఇష్టమైన సంఘంలో చేరి ఆర్ఎస్ఎస్ కోసం పని చేయవచ్చు. ప్రపంచంలో అతిపెద్ద స్వచ్ఛంద సేవాసంస్థగా ఆర్ఎస్ఎస్ నిలిచింది. ఆర్ఎస్ఎస్‌కు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. కొన్ని ప్రభుత్వాలు గతంలో ఆర్ఎస్ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు చేరకూడదని నిషేధం విధించాయి, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఆర్ఎస్ఎస్ దృష్టిలో భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ హిందువే. భారతదేశ వారసత్వాన్ని, హిందుత్వాన్ని కాపాడాలంటే ఆర్ఎస్ఎస్ వంటి సంస్థతో కలసి పనిచేయడమే మార్గం అని పిలుపునిచ్చారు.

ఆ దిశగా సమాజంలో రావాల్సిన మార్పు గురించి మాట్లాడుతూ సమాజానికి ఆలోచనాశక్తి ఉండదు. నిర్ణయించే శక్తి అసలే ఉండదు. సాధారణంగా చూసినప్పుడు సమాజంలో ఎవరైనా సరే వారి పెద్దలను చూసి, తోటివారిని చూసి నడతను అలవరచుకుంటారు. అనుసరిస్తుంటారు ఆ దిశగా వ్యవహరిస్తుంటారు అని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా సర్‌సంఘ్‌చాలక్ తన స్వీయ అనుభవాన్ని వెల్లడించారు. “ఒకసారి రైల్వేస్టేషన్‌లో ఒక కూలీ నాకు తారసపడ్డాడు. అతడు ఎర్రచొక్కా వేసుకొని ఉన్నాడు. నువ్వెందుకు ఎర్ర చొక్కా వేసుకున్నావు? అని నేను అతడ్ని అడిగాను. అందుకు సమాధానంగా కూలీ సినిమాలో అమితాబ్ బచ్చన్ వేసుకున్నాడు కాబట్టి అని అతడు చెప్పాడు” అని మోహన్ భాగవత్ తెలిపారు. ఇలాంటి గుడ్డిగా అనుసరిస్తున్నవారు ఉంటున్న సమాజంలో మంచి మార్పును తీసుకురావడానికి అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు.

భాషలు, విజ్ఞానశాస్త్రం, మూఢనమ్మకాల గురించి మాట్లాడుతూ స్థానిక భాషలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. మాతృభాషలో విద్య తప్పనిసరి. విద్య, క్రమశిక్షణ, సాధనతోనే ప్రపంచ పోటీలో నిలబడగలం. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య విభేదాలు లేవు; రెండింటినీ సమన్వయం చేసుకుని మూఢనమ్మకాలను వదిలేయాలి. భారత్ విశ్వగురువుగా ఉద్భవించాలంటే ఇలాంటి సమన్వయం, ఐక్యత అవసరం అని మోహన్ భాగవత్ అభిప్రాయపడ్డారు. ★



సంఘ్ అర్థం కావా

దేశ నిర్మాణం కోసం తలపెట్టిన పంచపరివర్తన్ కార్యక్రమంలో పౌరులంతా భాగస్వాములు కావాలని, హిందూ రాష్ట్ర నిర్మాణం కోసం, సంస్థ నిర్దేశించుకున్న మార్గంలో వ్యక్తులను నిర్మాణం చేయడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్-ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యక్రమమని, వ్యక్తి మార్పు ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఫిబ్రవరి 1వ తేదీన హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో జరిగిన విశేష సమావేశంలో ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.

వచ్చే 15 సంవత్సరాలలో భారత్ ప్రపంచ దేశాలకు కరదీపిక కాగలదని, ఆర్ఎస్ఎస్‌ని అర్థం చేసుకోవాలంటే సంఘ్‌లో భాగం కావడం ద్వారానే సాధ్యమని సర్‌సంఘ్‌చాలక్ అన్నారు. వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఏ సంస్థ అయినా ఉత్సవాలు చేసుకుంటుందని, కానీ స్వయంసేవకులు అలా ఆలోచించక, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అనే ఆర్ఎస్ఎస్ కార్యాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించుకుని పలు కార్యక్రమాల యోజన చేశారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా '100 ఏళ్ల సంఘ్ యాత్ర-కొత్త ఆశయాలు' (100 years of Sangha Journey - New Horizons) పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 1000 మంది వరకూ పాల్గొన్న వివిధ రంగాల మేధావులను ఉద్దేశించి డాక్టర్ భాగవత్ ప్రసంగించారు. అంతకు ముందు హైదరాబాదులోనే ఐఏఎస్, ఐపీఎస్, సీనియర్ బ్యూరోక్రాట్స్, సినీరంగ ప్రముఖులతో సమావేశమై ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రస్తానం, లక్ష్యం, ఆశయాలు వంటి పలు అంశాలను తెలియజేశారు.

గత పది, ఇరవై ఏళ్లలో ఆర్ఎస్ఎస్ కార్యం ఎంతో విస్తరించిందని తెలియజేస్తూ ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోవడం చాలా కష్టమని, ఆర్ఎస్ఎస్ చేస్తున్న లాంటి పని సమాజంలో మరొకటి లేదని ఒకవేళ పైపైన అర్థం చేసుకుంటే తప్పుగా కూడ అర్థం కావొచ్చని అప్రమత్తం చేశారు. అందుకే, ఆర్ఎస్ఎస్‌లో భాగం కావడం ద్వారానే ఆర్ఎస్ఎస్ కార్యాన్ని అర్థం చేసుకుని అనుభవాన్ని పొందాలని అన్నారు. "సంఘ్ మొదటి సిద్ధాంతం ఉత్తమ దేశ నిర్మాణం లక్ష్యంగా వ్యక్తి నిర్మాణం చేయడం. ఇదే ముఖ్యమైన పని. దీని మీదే ధ్యాసను సంఘ్ ఉంచుతుంది. ఏ వ్యక్తినైతే నిర్మాణం చేస్తామో, ఆ వ్యక్తి అలాగే ఉండాలి కూడా. ఈ కార్యం ఎక్కువ సమయం తీసుకునేది, అలాగే కేంద్రీకృతంగా జరిగే పని. అందుకే వ్యక్తి నిర్మాణం అన్న ఒకే ఒక విషయంపై కేంద్రీకృతమై, సంఘ్ పనిచేస్తోంది. ఈ పని తప్ప, మరో పని చేయాల్సిన అవసరం సంఘ్‌కి లేదు" అని స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు దేశవ్యాప్తంగా లక్షా ముప్పై వేలకు పైగా చిన్నా పెద్ద సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారని, సమాజం నుంచి కూడా సహాయాన్ని తీసుకోగా మిగిలిన కార్యం కోసం అవసరమైనవి వారే భరిస్తూ పని కూడా పూర్తి చేస్తారని ఆర్ఎస్ఎస్ కార్యశైలిపై అవగాహన కల్పించారు. "సంఘ్ సేవా సంస్థ కాదు. సంఘ్ స్వయంసేవకులు పథ సంచలన్ చేస్తారు. అచ్చు మిలటరీ తరహాలోనే క్రమశిక్షణగా చేస్తారు. కానీ సంఘ్ పారా మిలటరీ ఆర్గనైజేషన్ కాదు. నిత్య శాఖలో లాఠీ శిక్షణలాంటివి ఇస్తారు. కానీ ఇదేమీ శారీరిక్ అఖాడా కాదు. అలాగే సాంఘీక్ గీత్, వ్యక్తిగత గీత్‌తో పాటు బ్యాండ్ కూడా ఉంటుంది. కానీ సంఘ్ సంగీత సంస్థ కాదు. పైపై మాటలను చూసి, సంఘ్‌ను అర్థం చేసుకుంటే తప్పుగా అర్థమవుతుంది" అని ఆర్ఎస్ఎస్ కార్యాచరణను మోహన్ భాగవత్ పరిచయం చేశారు.

స్వయంసేవకులు చాలా పనులు చేస్తున్నారని తెలియజేస్తూ.. కళారంగం మొదలు రాజకీయ క్షేత్రం వరకూ అన్ని రంగాల్లోనూ స్వయంసేవకులు ఉన్నారని, కొందరు స్వయంసేవకులు స్వయంగా ఆ రంగాలను నడుపుతుంటే, మరికొందరు ఎప్పటి నుంచో ఉన్న రంగాల్లో భాగస్వాములై నేడు అగ్రభాగంలో ఉన్నారని ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ వెల్లడించారు. వీరిని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంఘ్ నియంత్రించదని, పూర్తి స్వయంప్రతిపత్తితో వారు పనిచేస్తుంటారని వివరించారు. సంఘ్ భావజాలంతో, సంఘ్ ఇచ్చిన సంస్కారాల ఆధారంగా ఆ పనులన్నీ చేసేది స్వయంసేవకులే అయినప్పటికీ ఈ పనులన్నింటినీ చూడటం ద్వారా ఎవరూ సంఘ్‌ని అర్థం చేసుకోలేరన్నారు. స్నేహం, ప్రేమ ఆధారంగానే ఆర్ఎస్ఎస్ కార్యం నడుస్తుందని, ఇచ్ఛాపూర్వకంగా, వివేకంతో స్వయంసేవకులు సేవలందిస్తారన్నారు.

దేశాన్ని అభివృద్ధి చేయడం అనేది ప్రజల కోసం పనిచేసే కొన్నిసంస్థలు లేదా కొందరి పని మాత్రమే అని అనుకుంటారని, అయితే ఈ స్వభావాన్ని మార్చి, మనల్ని మనమే ఉద్ధరించుకోవాలి అని ఉద్బోధించడమే సంఘ్ పని అని ఆర్ఎస్ఎస్ దృష్టికోణాన్ని డాక్టర్ మోహన్ భాగవత్ వివరించారు. పార్టీలు, ప్రభుత్వాలు, నేతలు, మహా పురుషులు పోషించేది సహాయక పాత్ర మాత్రమేనని, సమాజమే యజమాని అని తేల్చి చెప్పారు. సమాజంలో ఏకత, గుణాత్మకత వచ్చేవరకూ దేశ భవితవ్యం మారదని, మారకుంటే మనం ప్రమాదంలో పడినట్లేనని అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో వ్యక్తి నుంచి వ్యవస్థ వరకూ దేశ సమగ్ర ఉన్నతి లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఆశిస్తున్న పంచ పరివర్తన్ గురించి వివరించారు. ఇందులో భాగాలైన 1.కుటుంబ ప్రబోధన్ 2.పర్యావరణ పరిరక్షణ 3.సామాజిక సమరసత 4.స్వదేశీ 5. పౌరవిధుల గురించి పరిచయం చేశారు.

నేడు హిందూ సమాజంలో తాము హిందువుల మని గర్వించేవారు, హిందువులమని వ్యక్తిగతంగా మాత్రమే అంగీకరించేవారు, హిందువుగా జీవిస్తున్నప్పటికీ బయటకు వ్యక్తం చేయనివారు, అసలు హిందువులమన్న మూలాలనే మరచిన వారు... ఇలా భిన్న వర్గాలున్నాయని డాక్టర్ మోహన్ భాగవత్ తెలియజేశారు. అందరమూ ఒకే సంస్కృతికి చెందిన వారం కాగా, అందరిలోనూ ఉమ్మడిగా ఈ చైతన్యం మేల్కొనేలా చేయడం నేడు సమాజం ముందున్న బాధ్యత అన్నారు.

ఆర్ఎస్ఎస్ కార్యం గురించి వివరించిన ఈ

లంటే సంఘ్‌కు రావాలి..

హైదరాబాద్‌లో డాక్టర్ మోహన్ భాగవత్

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్ సభికుల ప్రశ్నలకు బదులిచ్చారు. ఆర్ఎస్ఎస్ గురించి, ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు, సంఘ్‌లో మహిళల పాత్ర, హిందుత్వం, మతం, ధర్మం, సంస్కృతి, అంతర్గత సమస్యలు, కులవ్యవస్థ, సామాజిక సమరసత, యువతరం పాత్ర, స్వదేశీ, విద్య, కుటుంబం, దేశ భద్రత, జనాభా మార్పులు, భారత్‌తో ముడిపడిన అంతర్జాతీయ అంశాలు, దేశ నిర్మాణం, సమాజ సంబంధంగా పలువురు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ మోహన్ భాగవత్ జవాబులిచ్చారు.

సంఘ్ కార్యంలో భాగస్వాములు కావడమెలా అన్న ప్రశ్నకు బదులిస్తూ సమీపంలోని ఆర్ఎస్ఎస్ శాఖ లేదా ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థల ద్వారా నేరుగా ఆ పని చేయవచ్చని, అయితే సంఘ్ చేసే పనిని వ్యక్తిగతంగా చేస్తున్నవారు కూడా అంతే గౌరవనీయులంటూ తనను సంఘ్ ప్రేరితునిగా పేర్కొన్న భూదానోద్యమ మూలపురుషులు వినోభా భావేని డాక్టర్ మోహన్ భాగవత్ ప్రస్తావించారు.

భారత్ – అంతర్జాతీయ సంబంధాల గురించి అడిగిన ఒక ప్రశ్నకు డాక్టర్ మోహన్ భాగవత్ స్పందిస్తూ ఏ దేశమైనా తమ జాతీయ ప్రయోజనాల మేరకే అంతర్జాతీయ వ్యవహారాలను నిర్వహిస్తుంటుందని, భారత్ కూడా ఈ విషయంలో రాజీలేని ధోరణినే అవలంబించాలని అన్నారు. అంతర్జాతీయ పరిణామాలతో వ్యవహరించాలంటే ఏ దేశమైనా ఆర్థికంగా, సామాజికంగా శక్తిమంతమై ఉండాలన్నారు. ప్రపంచంలో ఎంత అలజడి ఉన్నప్పటికీ మన దేశంలో సామాజిక బాధ్యతతో కూడిన బలమైన కుటుంబ వ్యవస్థ కారణంగా వాటి ప్రభావం మనపై అత్యల్పమన్నారు.

అంతర్గత భద్రతకు సవాల్ విసురుతూ భారత్‌లోకి జరుగుతున్న బాంగ్లాదేశీయులు, రోహింగ్యా చొరబాట్ల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అక్రమంగా వచ్చినవారిని గుర్తించడం, నిర్బంధించడం, తిప్పిపంపడం ప్రభుత్వ విధులే అయినప్పటికీ, పౌరులు సైతం బాధ్యతతో వ్యవహరించాలని, ఇలాంటివాటిని అధికారులు, భద్రతా వ్యవస్థల దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ గురించి బయట జరిగే ప్రచారాన్ని నమ్మడం సరికాదని ఆయన పదే పదే కోరారు.

దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు సమాజ పరివర్తన జరగాలని, ఇందుకు అందరి సహాయ సహకారాలు కావాలని హైదరాబాద్ కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్‌ను కలుసుకున్న వివిధ రంగాల ప్రముఖులు, మేధావులను ఆయన కోరారు. సమాజాన్ని ప్రభావితం చేయగల స్థాయిలో ఉన్న ప్రముఖులు, ఆదర్శ వ్యక్తులు స్వయంఉదాహరణగా నిలిచి తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటివారిని చూసి సమాజం మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హెచ్ఐసీసీలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఐఏఎస్, ఐపీఎస్, ఇతర బ్యూరోక్రాట్ల కోసం జలవిహార్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి 150 మంది హాజరయ్యారు. దాదాపు 90 నిమిషాల పాటు ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ నటుడు వెంకటేశ్ ఇంటిలో దాదాపు 140 మంది సినీరంగ ప్రముఖుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్రప్రసాద్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

ముందే ఆహ్వానించిన కొన్ని ప్రశ్నలకు డాక్టర్ భాగవత్ సభా ముఖంగా సమాధానాలు ఇచ్చారు.

² హిందూదేశం అన్న భావన పురాతనమైనదని ఆయన చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు, ఎందరు రాజులు మారినా, బ్రిటిష్ పాలన వచ్చినా హిందూ సమాజం ధర్మానికి సంబంధించి మౌలిక విలువలను ఏనాడూ విడనాడలేదు. హిందూ అన్న భావన ఆవిర్భవించిన క్రమాన్ని డాక్టర్ భాగవత్ వివరించారు. హిందూదేశం భావన ఇక్కడి నేలలోనే ఉందని చెప్పారు. గురునానక్ దేవ్ హిందూధర్మం గురించి చిన్న పదాలతో ఇచ్చిన అర్థాన్ని అంతా స్మరించుకోవాలని ఆయన కోరారు.

² పాడుబడిన దేవాలయాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, వాటి బాధ్యతను విశ్వహిందూ పరిషత్, సాధుసంతులు స్వీకరించాలని అన్నారు. ఆలయం అంటే దేవుడు, పూజలకు కేంద్రం మాత్రమే కాదని, అది విద్యార్జన కేంద్రమని, ఆర్థిక వృద్ధికి, సంస్కారాన్ని ఇచ్చేందుకు పాటు పడిందని చెప్పారు. దేవాలయాల మీద ప్రభుత్వ అజమాయిషీ గురించి ప్రస్తావిస్తూ, వాటిని విముక్తం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మూడేళ్లలో కొన్ని మార్పులు వస్తాయని ఆయన తెలియచేశారు.

² రిజర్వేషన్ సౌకర్యం గురించి మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం వచ్చే వరకు, ఉపేక్షకు గురైన వర్గాలు ఉన్నంత వరకు అవి కొనసాగాలని అన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో కొత్తగా ఏర్పాటయిన దళిత చాంబర్ ఆఫ్ కామర్స్ గురించి తెలియచేస్తే, తాము లబ్ధి పొందిన తరువాత ఇతరు లకు మేలు చేయాలని పని చేస్తున్నారని అన్నారు.

² సంఘ్‌లో మహిళలకు స్థానం అనే అంశం మీద వివరణ ఇస్తూ రాష్ట్ర సేవికా సమితి సేవలను, మహిళలు ఎదగడానికి ఆ సంస్థ చేస్తున్న సహాయం గురించి తెలియచేశారు.

² జనాభా సమీకరణలలో వస్తున్న మార్పుల గురించి డాక్టర్ భాగవత్ ఆవేదన వ్యక్తం చేశారు. మతాంతరీకరణలు ఆపాలంటే హిందువులలో చైతన్యం పెరగాలని జవాబు ఇచ్చారు. ఘర్‌వాపసి విస్తరించాలని, ప్రభుత్వం చొరబాటు దారుల విషయంలో అనుసరిస్తున్న డిటెక్ట్, డెలీట్, డిపోర్ట్ విధానాన్ని ఆయన సమర్థించారు.

² సెల్‌ఫోన్ వాడకం విషయంలో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సర్‌సంఘ్‌చాలక్ సూచించారు. పిల్లలు దీనికి బానిసలైపోతున్నారని బాధపడే పెద్దలు మొదట తాము ఆ అలవాటును ఎంత అదుపులో ఉంచుకున్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ★

కేంద్ర బడ్జెట్ 2026-27

ఆత్మ నిర్భరతే ఆయువుపట్టు

ఒకే ప్రధాని సారథ్యంలో తొమ్మిదిసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా, అందునా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సృష్టించి, గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరి 1 తేదీన 2026-27-బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆర్థిక ప్రగతికి అవసరమైన సంస్కరణలు కొనసాగింపుగా, ప్రపంచంలో బలమైన ఆర్థికశక్తిగా ఎదగాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు కొనసాగింపుగా యువశక్తి బడ్జెట్‌ను మూడు కర్తవ్య నిష్టలతో మంత్రి ప్రవేశపెట్టారు. దేశ ఆర్థిక ప్రగతిని సుస్థిరపరుస్తూ వేగవంతం చేయటం మొదటి కర్తవ్యంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నాలు కొనసాగించటం రెండవ కర్తవ్యంగా, సమ్మిళిత అభివృద్ధి సాధనలో అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికవృద్ధిలో భాగస్వామ్యం కల్పించే "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ "(అందరితో అందరి వికాసం) లక్ష్యం మూడవ కర్తవ్యంగా ఈసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ మూడు కర్తవ్యాలకు తగిన మద్దతు లేక సహాయ వ్యవస్థలు అవసరం, వాటిలో సంస్కరణలు ప్రధానపాత్ర పోషిస్తాయి, అలాగే పటిష్టమైన అర్థ, ద్రవ్య వ్యవస్థలు అవసరం. దానివల్ల పెట్టుబడులు సేకరించి, తగు విధంగా కేటాయింపులు చేయడానికి ఉపయోగపడుతుంది. వీటికి తోడు శాస్త్ర సాంకేతికరంగ వ్యవస్థ కూడా ముఖ్యం. అందుకే ప్రభుత్వం ఈ వ్యవస్థలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, తగిన సంస్కరణలు అమలు జరుపుతూ వృద్ధిరేటును పెంచటానికి ప్రయత్నాలు చేస్తున్నది.

ఈ బడ్జెట్‌ను అంతర్జాతీయ అనిశ్చితుల నడుమ ప్రతిపాదించారు కాబట్టి, వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రయత్నాలు ఉండాలి. అదీకాక ఆర్థిక క్రమశిక్షణను పాటించాల్సిన అవసరం కూడా ఉంది. కాబట్టి, ఒక రకంగా క్లిష్టమైన పనే అని చెప్పాలి. అంతర్జాతీయ అనిశ్చితుల ప్రభావం తగ్గించాలంటే దేశీయ వ్యవస్థలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలి. దానికితోడు విదేశీ వస్తువులు, దిగుమతులు, విదేశీ రుణాలు వంటి వాటిపై ఆధారపడటం తగ్గించాలి. అలాగే మన ఎగుమతులు పెంచుకోవటానికి, మన దేశంలో స్వదేశీ ఉత్పత్తుల నాణ్యత పెంచటానికి తగిన చర్యలు తీసుకోవాలి. వీటిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించినట్టు స్పష్టమౌతున్నది. దేశీయ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచటానికి, ఉపాధి అవకాశాలు, ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత, మెరుగుపరచాలంటే EASE OF DOING BUSINESS మెరుగుపడాలి. అందుకోసం అనేక సంస్కరణలు అవసరం. 2025లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి చేసిన ప్రసంగానికి లోబడి 350 సంస్కరణలను అమలు జరిపినట్లు ఆర్థికమంత్రి పేర్కొన్నారు. వాటిలో జీఎస్‌టీ సంస్కరణలు, లేబర్ కోడ్ (కార్మిక చట్టాలు) వంటివి అనేకం ఉన్నాయి. ఇవన్నీ ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తాయి.

ఆర్థిక ప్రగతిని సుస్థిరంగా పెంచటానికి 6 ప్రధాన అంశాలలో ప్రభుత్వం మధ్యవర్తిత్వం లేదా ప్రమేయం కల్పించుకోవాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అవి: 1. ఏడు కీలక రంగాలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం. 2. పారంపర్యంగా విస్తరించిన పారిశ్రామిక వాడలకు పూర్వవైభవం తేవడం, 3. మధ్య, చిన్నతరహా, సూక్ష్మ సంస్థలకు ప్రాధాన్యం, 4. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట, 5. దీర్ఘకాలిక ఇంధన భద్రత, సుస్థిరత

కల్పించటం, 6. పట్టణ ఆర్థిక రీజియన్ల అభివృద్ధి. ఈ ఆరు ప్రధాన అంశాలలో సంస్కరణల ద్వారా ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయటానికి ఊతమివ్వాలని బడ్జట్‌లో ప్రతిపాదించారు. మొదటగా ఏడు కీలకరంగాలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచటానికి బయోఫార్మా శక్తిని ఒకటిగా గుర్తించారు. మన దేశంలో వర్తమాన కాలంలో ప్రజలు మధుమేహ, రోగనిరోధకశక్తి సమస్యలు, కాన్సర్ వంటి వ్యాధుల చికిత్స ఖర్చు పెరిగిపోతుండటంతో ప్రజలు ప్రత్యామ్నాయ ఔషధాల వైపు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రోగనివారణకు, చికిత్సకు, దీర్ఘాయువుకు మూలికా ఔషధాలు మంచివనే భావన పెరుగుతున్నది. ఈ ఔషధాలు మంచి గుణమిస్తున్నాయని గుర్తిస్తే ప్రపంచ వ్యాప్తంగా వీటికి మంచి మార్కెట్ పెరిగే అవకాశముంది కాబట్టి, రూ.10వేల కోట్లతో వచ్చే 5 సంవత్సరాలలో ఈ రంగంలో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యాలతో సరసమైన ధరకు అందించగలిగేలా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఒక పథకాన్ని ప్రవేశ పెట్టారు. అలాగే ఈ రంగంలోని ఔషధ పరిశ్రమల, అవసరాలకు తగిన నైపుణ్యం గల శ్రామిక శక్తిని సమకూర్చటంతోపాటు బలమైన పరిశోధనా వ్యవస్థను పెంచటానికి 3 నూతన NIPER లను ఏర్పాటు చేయటంతోపాటు ఇప్పటికే పనిచేస్తున్న 7 NIPERల స్థాయిని పెంచుతామని ప్రకటించారు. మౌలిక ఔషధాల పరిశోధనలు వేగవంతమై అవి నాణ్యతా పరమైన ప్రామాణిక పరీక్షలు దాటటంతోపాటు నూతన ఔషధాలు, చికిత్స పద్ధతులు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవని తేల్చటానికి దేశంలో వెయ్యి క్లినికల్ ట్రయల్స్ ప్రదేశాలను ఏర్పాటు చేయనున్నారు.

ఇక ప్రాధాన్యతావరంగా సంస్కరణలు వేగవంతం చేయడానికి గుర్తించిన మరో రంగం సెమీ కండక్టర్ల రంగం. దీనికోసం ISM-2 అనే నూతన విధానాన్ని త్వరలో అమలు జరపడం ద్వారా, పూర్తిస్థాయి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన సెమి కండక్టర్స్ ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం కృషిచేస్తుంది. గత సంవత్సరం రూ. 22,919 కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి పథక లక్ష్యాన్ని రెట్టింపు చేస్తూ పెట్టుబడిని కూడా రూ.40వేల కోట్లకు పెంచారు. మన దీర్ఘకాల ఇంధన భద్రతకు ఉపయోగపడుతూ, సాంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి పెంచే క్రమంలో అరుదైన ఖనిజ శుద్ధి ప్రక్రియ సామర్థ్యం పెంచటంతోపాటు అరుదైన ఖనిజాలలో తయారయ్యే మాగ్నెట్ల ఉత్పత్తికి గత నవంబర్‌లో (2025) ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. దాని కొనసాగింపుగా ఇటువంటి ఖనిజ నిక్షేపాలున్న రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ, ఆ ఖనిజాల మైనింగ్‌కు, శుద్ధి ప్రక్రియకు, పరిశోధనకు, వాటిని ఉపయోగించి చేసే ఉత్పత్తులకు ఊతమిచ్చేట్టు 4 రాష్ట్రాలలో ఒక రేర్ ఎర్త్ కారిడార్‌ను ఏర్పాటు

చేస్తున్నట్టు ప్రకటించారు.

ఖనిజవనరులు కలిగిన ఈ నాలుగు రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేలా చర్యలు తీసుకోనున్నారు. అలాగే రసాయన ఉత్పత్తుల విషయంలో దిగుమతులపై ఆధారపడడం తగ్గించి స్వావలంబన సాధించే దిశలో రసాయన ఉత్పత్తి పార్కులను రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. అలాగే, మన దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువుల ఉత్పాదకత, నాణ్యత పెంచటానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం అవసరమైన యంత్రాల ఉత్పత్తిని కూడా మన దేశంలోనే చేయడానికి అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. మౌలిక సదుపాయాల కల్పన రంగంలో అవసరమైన షిప్ కంటైనర్లను కూడా మన దేశంలోకి ఉత్పత్తి చేయడానికి రూ.10వేల కోట్లతో ఒక పథకాన్ని ప్రకటించారు. జౌళి రంగం అభివృద్ధికి 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలుచేస్తారు. ఉద్యోగ (ఉపాధి)కల్పనే లక్ష్యంగా మెగా టెక్స్‌టైల్ పార్కులను కూడా ఏర్పాటు చేయనున్నారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్‌లో భాగంగా చేనేత, ఖాదీ, చేతివృత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తారు. ఒక జిల్లాలో ఒక్కో రకం ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, అందుకు అవసర మైన నైపుణ్య శిక్షణ, ఉత్పత్తులలో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా పథకాన్ని అమలు చేస్తారు. వారసత్వ పారిశ్రామిక క్లస్టర్లు మన పారిశ్రామిక ప్రగతికి ఎంతగానో దోహదపడి చాలామందికి ఉపాధి అవకాశాలు కల్పించాయి. అయితే కాలక్రమంలో అనేక కారణాలవల్ల అవి ప్రాభవం కోల్పోయాయి. వాటిని పునరుద్ధరించడానికి ప్రత్యేక కార్యాచరణ అమలుచేయనున్నారు. అలాగే అంతర్గత జలమార్గాల అభివృద్ధిని కొనసాగించటం, తూర్పు నుంచి పడమర అంటే ఈశాన్య రాష్ట్రాల నుంచి గుజరాత్‌వరకు మార్గాన్ని మెరుగుపరచటం వంటి అనేక కార్యక్రమాల ద్వారా అభివృద్ధి బాటను సుగమం చేసే ప్రయత్నం చేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానానికి కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా పెట్టుబడి వ్యయాన్ని పెంచారు. రూ.12 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి వ్యయానికి కేటాయింపులు చేయడం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో రక్షణ రంగంపై తగినంత ఖర్చు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి, ఈ రంగానికి 5.94 లక్షల

ప్రధాన పద్దులపై ప్రభుత్వ వ్యయం (లక్షల కోట్ల రూ.లలో)

సంవత్సరం	నిర్వహణ	వడ్డీ	రక్షణ రంగం	సబ్సిడీలు	కేంద్ర పథకాలు	కేంద్ర ప్రాయోజిత పథకాలు	రాష్ట్రాలు, యూటీలకు
2017-18	4.73	5.29	1.06	2.24	5.88	2.85	10.85
2018-19	5.25	5.83	1.95	2.23	6.38	2.96	11.95
2019-20	5.70	6.12	2.07	2.62	7.57	3.10	11.45
2020-21	5.94	6.80	2.06	7.58	13.57	3.84	13.20
2021-22	6.93	8.05	2.29	5.04	12.10	4.54	17.06
2022-23	7.15	9.23	2.56	5.78	14.46	4.38	18.65
2023-24	7.69	10.64	2.90	4.35	14.23	4.45	20.65
2024-25	8.29	11.38	2.97	4.29	14.94	4.02	23.36
2025-26	7.83	12.76	3.12	4.26	16.37	4.20	23.36
2026-27	8.24	14.84	5.93	4.10	17.72	5.49	26.21

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

ఐఎమ్ఎఫ్ అంచనాల ప్రకారం సగటున ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2026లో 3.3 శాతం వృద్ధి చెందే అవకాశం ఉంది. అలాగే 2027లో ఆ వృద్ధి స్వల్పంగా తగ్గి 3.2 శాతం ఉండవచ్చని అంచనా వేశారు. మన దేశంలో జాతీయ గణాంక కార్యాలయం అంచనాల ప్రకారం మన వాస్తవ స్థూల జాతీయ ఉత్పత్తి 2025–26లో 7.4 శాతం వృద్ధిని సాధించవచ్చు.

ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం మన స్థూల జాతీయ ఉత్పత్తి 8 శాతం కంటే ఎక్కువ వృద్ధిని నమోదు చేస్తుందని NGO అంచనావేసింది. మన స్థూల జాతీయ ఉత్పత్తి వృద్ధికి ఎక్కువగా దోహదపడుతున్నది సేవల రంగమే. సేవల రంగం 9.1 శాతం వృద్ధిని నమోదు చేయగా నిర్మాణ, ఉత్పత్తి రంగాల వృద్ధి 7 శాతంగా నిలిచింది. అదే వ్యవసాయ రంగం వృద్ధి మాత్రం 3.1 శాతానికి పరిమితమైనది. గత సంవత్సరం అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండి, వరి, గోధుమ, మొక్కజొన్న, నూనెగింజల ఉత్పత్తి పెరిగి, మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగి 3577.32 లక్షల మెట్రిక్ టన్నులకు చేరినప్పటికి వ్యవసాయ రంగ వృద్ధి రేటు మాత్రం 3.1 శాతానికి పరిమితమైనది. మన జాతీయ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా ప్రస్తుత ధరల ప్రకారం 20 శాతం కాగా, మన శ్రామిక శక్తిలో 46.1 శాతం మంది అదే రంగంపై ఆధారపడి ఉన్నారు. ఇటీవలి కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిపాటు ఉద్యాన పంటల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరం ఉద్యాన పంటల ఉత్పత్తి ఆహార పంటల ఉత్పత్తికి మించిపోయి 3620.80 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. కొన్ని పంటల విషయంలో ముఖ్యంగా ఉల్లిపాయల ఉత్పత్తిలో మనం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే ఉల్లిలో నాలుగో వంతు మన దేశంలో ఉత్పత్తి అవుతున్నది. అందుకే ఈ బడ్జెట్‌లో ఉద్యాన పంటల ప్రోత్సాహానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఉద్యాన రైతుల ఆదాయాలు పెంచటానికి, దిగుబడి తక్కువగా ఉండే తోటల స్థానంలో అధిక దిగుబడి ఇచ్చే తోటల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నారు. కొబ్బరితోటలు, జీడిపప్పు, గంధపు చెట్ల తోటలు వంటి అధిక విలువ గల ఉద్యాన పంటల కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టారు. ఆధునిక శాస్త్ర సాంకేతికతను, కృత్రిమ మేధను ఉపయోగించి రైతులకు నిపుణులు, వ్యవసాయ శాస్త్రజ్ఞుల నుంచి సమర్థవంతమైన, సమయానుకూల సూచనలు అందించటం ద్వారా రైతులు తమ దిగుబడులు పెంచుకోవటానికి ఉపయోగపడేలా పథక రచన చేశారు. పంటల దిగుబడి పెరగాలంటే నాణ్యమైన విత్తనాల లభ్యత కూడా ముఖ్యం కాబట్టి గత దశాబ్దకాలంలా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించటానికి ప్రత్యేక శ్రద్ధతో పథకాలను అమలు చేశారు. వాటి ఫలితంగా ప్రస్తుతం లక్షలాది గ్రామాలలో విత్తన ఉత్పత్తి, వాటి నాణ్యత పరీక్ష, తదితర అంశాల ద్వారా 2.85 కోట్ల మందికి 1649.26 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నారు. అలాగే గత బడ్జెట్‌లో ప్రకటించిన ప్రధానమంత్రి ధన–ధాన్య– కృషి– యోజన– అమలు చేయటానికి అవసరమైన మార్గదర్శకాలకు జూలై 16,2025న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని అక్టోబర్ 11,2025న ప్రధానమంత్రి ప్రారంభించారు.

దేశంలో ఎంపిక చేసిన 100 జిల్లాల్లో ఎక్కడైతే పంట దిగుబడులు తక్కువగా ఉన్నాయో, ఎక్కడైతే పంటలు ముమ్మరంగా లేవో, ఎక్కడైతే రైతులకు పంట రుణాలు సరిగా లేవో అటువంటి 100

దేశంలోని 56 కోట్ల శ్రామిక శక్తి మన ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైనది. వచ్చే దశాబ్దకాలంలో మన దేశంలో 15 నుంచి 59 సంవత్సరాలలోపు వయసున్న వారి సంఖ్య 98 కోట్లకు చేరుతుందని అంచనా. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం 2030 కల్లా మన దేశ జనాభాలో 65 శాతం ప్రజల వయసు 15 నుంచి 59 సంవత్సరాలలోపు ఉంటుంది. ఈ శ్రామిక శక్తికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించటానికి గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి, ఉత్పత్తి, నిర్మాణ వ్యవసాయరంగాలు వేగంగా వృద్ధి చెందితే మన శ్రామిక శక్తికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయనే ఉద్దేశంలో ఆయా రంగాలలో సంస్కరణలను వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక ప్రగతిని కొంతమేరకు సాధించారు. దాని ఫలితంగా 2025 సంవత్సరంలో ఏప్రిల్ – సెప్టెంబర్ మాసాల మధ్యలో నిరుద్యోగ రేటు తగ్గింది. 2025 సంవత్సరంలో జులై–సెప్టెంబర్ మాసాలలో మొత్తం 56.2 కోట్లమంది (15 నుంచి 59 సంవత్సరాల లోపువారు) ఉపాధి పొందారు. అదే త్రైమాసికానికి 56 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉపాధి పొందారు. ఇటీవలి కాలంలో వ్యవసాయ రంగంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పురుషులకంటే మహిళలు ఎక్కువగా ఉపాధి పొందుతున్నారు. ఈ సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో వ్యవసాయరంగంలో ఉపాధి పొందిన మహిళా జనాభా దాదాపు 60 శాతంగా నమోదైంది. అంతేకాదు స్వయంగా ఏదో రకంగా ఉపాధి పొంది, మరికొంతమందికి ఉపాధి కల్పించటంలో కూడా (అంటే స్వయం ఉపాధి) పురుషుల కంటే మహిళలు తీసిపోలేదు. ఈ విభాగంలో ఉపాధి పొందుతున్న పురుషులు 42 శాతం ఉంటే, మహిళలు 35 శాతం. అయితే గ్రామీణ ప్రాంతాలలో మాత్రం స్వయం ఉపాధి పొందుతున్న వారిలో మహిళలే అధికం. Women & men India-2024 నివేదిక ప్రకారం మహిళలు నడుపుతున్న వ్యాపార, పారిశ్రామిక సంస్థలు పెరుగుతున్నాయి. మహిళల యాజమాన్యంతో నడిచే వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు 26 శాతాన్ని దాటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి రంగంలో మహిళా యాజమాన్యం క్రింద పనిచేస్తున్న సంస్థలు దాదాపు 60 శాతంగా నమోదైంది. 2023–24 PLFS నివేదిక ప్రకారం 4.9 శాతం మంది మాత్రమే (15 నుంచి 59 సంవత్సరాల మధ్య) ఏదో ఒక సంస్థలో నైపుణ్య శిక్షణ

జిల్లాల్లో ఈ నూతన పథకం అమలు జరుపుతున్నారు. ఈ పథకం ద్వారా పంట దిగుబడి పెంచటం, పంట మార్పిడులను ప్రోత్సహించటం, సాగునీటి లభ్యత పెంచటం, పంట రుణాలు అందుబాటులో ఉంచటం, కోతల అనంతరం పంటను నిలువ చేసుకోవడానికి గోదాములను అందుబాటులో ఉంచటం తదితర ప్రయత్నాల ద్వారా రైతుల ఆదాయాలు పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ పథకం ప్రారంభించిన స్వల్ప కాలంలోనే 9750 మెట్రిక్ టన్నుల పంటలను నిల్వచేయడానికి గోదాముల నిర్మాణం పూర్తి చేశారు. మరో 70వేల మెట్రిక్ టన్నుల పంట నిల్వకు గోదాముల నిర్మాణం చేపట్టారు. అలాగే సాగునీటి లభ్యత పెంచటానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పథకాలను అమలు చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాల క్రింద రూ.28.69 లక్షల కోట్లు అందించారు. రైతులకి ఇచ్చే వ్యవసాయ రుణాలపై రాయితీ ప్రక్కదారి పట్టకుండా, ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ఒక పోర్టల్‌ను ఇటీవల రూపొందించారు. దీనిద్వారా వడ్డీ రాయితీ పథకం అమలు చేసినప్పుడు మొత్తం రూ. 37,506.53 కోట్ల రాయితీలో రూ. 1080.88 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రక్కదారి పట్టిందని తేలింది. ★

శ్రామిక శక్తికి జవజీవాలు

పొందినవారున్నారు. అంటే దాదాపు 95 శాతం శ్రామిక శక్తికి నైపుణ్య శిక్షణ అందలేదు. అయినా సరే, తమ స్నేహితులు, తల్లిదండ్రులు, సహోద్యోగులు తదితరుల నుంచి నేర్చుకుని పనిచేస్తున్నారు. అయితే మన దేశంలో నైపుణ్య శిక్షణ సంస్థలకు కొదవలేదు. అక్కడ ఇచ్చే శిక్షణ వ్యక్తులకు దీర్ఘకాల ఉపాధి అందించే విధంగా ఉండటం లేదు.

గత సంవత్సరం పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సర్వేలో దేశ విద్యాసంస్థలలో బోధించే అంశాలకు, వాస్తవంగా ఉపాధి పొందటానికి అవసరమైన నైపుణ్యానికి చాలా వ్యత్యాసం ఉన్నట్టుగా గుర్తించారు. మన దేశంలో 9వ తరగతి అంతకుపైన విద్యను బోధించే విద్యాలయాలలో కేవలం 47 శాతం విద్యాలయాలు నైపుణ్య ప్రాధాన్య కోర్సులను అందిస్తున్నాయి.వీటిలో కూడా అనేక కారణాలవల్ల అటువంటి కోర్సులలో చేరే విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా (29 శాతం) ఉంటున్నది. దీనివల్ల అనేక రంగాలలో నైపుణ్యం లోపం ప్రస్ఫుటంగా కనపడుతుంది. అందుకే ఈ బడ్జెట్‌లో నైపుణ్య వృద్ధికి ముఖ్యంగా కొన్ని ఎంపిక చేసిన రంగాలలో నైపుణ్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. వైద్య అనుబంధ నైపుణ్య శిక్షణ సంస్థలను నవీకరించి, స్థాయిని పెంచటంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో నూతన వైద్య, ఆరోగ్య అనుబంధ నైపుణ్య శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. దీనివల్ల వచ్చే 5 సంవత్సరాలలో కనీసం లక్షమంది ఆరోగ్య అనుబంధ వృత్తి నిపుణులు అందుబాటులో ఉంటారు. ఇటీవల కాలంలో అనేక కారణాలవల్ల చాలామంది వయోవృద్ధులకు సంరక్షకులుగా ఉపాధి పొందుతున్నారు. అయితే అలాంటివారిలో చాలామందికి వారి వృత్తికి సంబంధించి శిక్షణగాని, నైపుణ్యంగాని లేవు. అందువల్ల సంవత్సరానికి 1.5 లక్షలమంది సంరక్షకులకు వైద్యపరికరాల వాడకం, అత్యవసర సమయాలలో చేయవలసిన పనులు, నిత్యం సంరక్షణలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలతో కూడిన నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఈ వైద్యరంగమేకాక, పర్యాటక రంగం, పశుపాలన తదితర రంగాలలో నైపుణ్య శిక్షణను పెంచటానికి పథకాలు ప్రకటించారు. ★

కోట్ల రూపాయలు కేటాయించారు. అలాగే రక్షణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్వదేశీ అనే పదాన్ని వాడనప్పటికి విధానాల అమలులో ముఖ్యంగా దిగుమతులపై ఆధారపడటం తగ్గించే ప్రయత్నం చేయటం, వివిధ రంగాలలో స్వావలంబన సాధించాలనే ప్రయత్నం, తయారీ రంగాన్ని తగువిధంగా సంస్కరించి దేశీయ ఉత్పత్తులను పెంచి తద్వారా సంపద సృష్టించటంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరచటం, వీలైనంతవరకు భారతీయ సంప్రదాయ, సంస్కృతులకు ప్రోత్సాహకాలు ఇవ్వటం వంటి అంశాలను పరిశీలించినప్పుడు స్వదేశీ విధానాలను అమలు జరుపుతున్నట్టు అనిపిస్తుంది.

గత కొన్ని సంవత్సరాలుగా అమలు జరిపిన సంస్కరణల ఫలితంగా దేశంలో బ్యాంకింగ్ రంగం తిరిగి గాడిన పడింది. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలు పటిష్టంగా ప్రజలకి అందించడానికి, రుణ సౌకర్యాలను మెరుగైన విధంగా అందిస్తూ బ్యాంకులు లాభదాయకంగా ఎదగడానికి తగిన సూచనలు చేయడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ నియమిస్తున్నట్టు ప్రకటించారు. అంతర్జాతీయ ఒడిదుడుకులు, అనిశ్చితుల నడుమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికి కస్టమ్స్ విధానంలో అవసరమైన మార్పులు చేయడానికి వెనుకాడలేదు. ఈ సంవత్సరం నుంచి నూతన ఆదాయపు పన్ను చట్టం అమలు జరుపుతున్నందున, గత సంవత్సరమే మధ్య తరగతి ఆదాయ వర్గాలకు ఆదాయపు పన్నుల భారీ ఊరటనిచ్చినందున, ప్రభుత్వ అవసరాలకు తగిన ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి కాబోలు వ్యక్తిగత ఆదాయపు పన్ను విషయంలో ఎటువంటి మార్పులు ప్రతిపాదించలేదు. కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నా, ఆయా రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు, తాయిలాలు ప్రకటించకుండా ఆర్థిక క్రమశిక్షణను పాటించే దిశగా బడ్జెట్‌ను రూపొందించారు. క్రమంగా మన ద్రవ్యలోటును తగ్గించటంలో తమ నిర్ణయాత్మక శక్తిని చాటుకున్నారు. కొవిడ్ అనంతరం, అంత త్వరగా మామూలు (సాధారణ) స్థితికి వచ్చిన దేశాలలో మన దేశం ఒకటి. కొవిడ్ సమయంలో దాదాపు 9 శాతానికి చేరిన ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించటం ఆర్థిక క్రమశిక్షణకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను సూచిస్తుంది. గత దశాబ్దకాలంలో ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నప్పటికి రాష్ట్రాలకు బదిలీ చేసే కేటాయింపులను 150 శాతానికి పైగా పెంచటం ద్వారా సమాఖ్య స్ఫూర్తిని చాటుకున్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ ప్రగతితోపాటు, సమ్మిళిత అభివృద్ధికి, దీర్ఘకాల అవసరాలను తీర్చటానికి, ప్రజల ఆకాంక్షలకు తీర్చటానికి రూపొందించిన బడ్జెట్ అని చెబితే అందులో అతిశయోక్తి లేదనిపిస్తుంది.

– సాయి, ఆర్థిక నిపుణులు

తెలంగాణకు తోడ్పా

ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 2026-27 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి అనేక కొత్త అవకాశాలకు ద్వారాలు తెరిచేలా ఉంది. వ్యవసాయం నుంచి పరిశ్రమల దాకా, విద్య నుంచి ఆరోగ్యం దాకా, మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ప్రజా సంక్షేమం దాకా.. ప్రతి రంగం లోనూ తెలంగాణకు ఈ బడ్జెట్ వల్ల ప్రయోజనాలను చేకూరనున్నాయి.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అందించే ఆర్థిక సహాయంలో ముఖ్యమైన అంశం పన్నుల వాటా. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ. 29,280 కోట్లు కేటాయించగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి 13.5 శాతం పెరుగుదలతో రూ. 33,180 కోట్లు కేటాయించారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చోదకంగా పనిచేయనుంది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన అభివృద్ధి కార్యక్రమాల కోసం, ప్రజా సంక్షేమ పథకాలను విస్తరించడానికి వినియోగించుకునే అవకాశం ఉంది. ఇది కేవలం సంఖ్యాపరమైన పెరుగుదల మాత్రమే కాదు, ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు వాటి హక్కులు సకాలంలో అందించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. ఇక్కడ 60 శాతానికి పైగా జనాభా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అందించిన ప్రోత్సాహం ప్రస్తావించుకోవాలి. కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచారు. ఇది దేశవ్యాప్తంగా 7కోట్ల 70లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. తెలంగాణలోని లక్షలాది మంది చిన్న, మధ్య తరహా రైతులకు ఇది గొప్ప ఉపశమనంగా చెప్పుకోవచ్చు.

కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ కోసం మొత్తం రూ. 1.26 లక్షల కోట్లు కేటాయించింది. ఈ భారీ మొత్తంలో గణనీయ భాగం తెలంగాణ రాష్ట్రానికే కేటాయించారు. రాష్ట్రంలో వరి, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తృతంగా జరుగుతోంది. ఈ పంటలకు అవసరమైన యూరియా, డిఏపి, పొటాష్ వంటి ఎరువులను సరసమైన ధరలో రైతులకు అందుబాటులో ఉంచడానికి సబ్సిడీ కీలకం. ఇది రైతుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, వారి ఆదాయాన్ని పెంచుతుంది. వీటికి అదనంగా, పప్పుధాన్యాల స్వయంసమృద్ధి పథకం తెలంగాణ రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించనుంది. రాష్ట్రంలో పప్పు ధాన్యాలు విస్తృతంగా సాగయ్యే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా రైతులు మెరుగైన విత్తనాలు, సాంకేతిక మార్గదర్శకత్వం పొందగలుగుతారు.

ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కేంద్ర బడ్జెట్ పలు ముఖ్యమైన ప్రకటనలు చేసింది. వచ్చే మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లా ఆస్పత్రుల్లో 'డేకేర్ క్యాన్సర్' సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని 33 జిల్లాల్లో కూడా ఈ సెంటర్లు ఏర్పాటవుతాయి. ఫలితంగా క్యాన్సర్ రోగులకు ప్రాథమిక స్థాయిలోనే చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఇది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అపారమైన ఊరట కలిగిస్తుంది.

అలాగే, రానున్న ఐదేళ్లలో దేశవ్యాప్తంగా కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు సృష్టించేందుకు ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలో ఇప్పటికే నిమ్స్, గాంధీ మెడికల్ కాలేజ్, ఉస్మానియా మెడికల్ కాలేజ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలున్నాయి. ఈ కొత్త సీట్ల కేటాయింపు ద్వారా రాష్ట్రంలో మరిన్ని వైద్య విద్యా సంస్థలు, అలాగే, ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశాలు లభించనున్నాయి. తద్వారా రాష్ట్రంలో వైద్యుల సంఖ్య పెరగనుంది.

హైదరాబాద్ మెట్రో రెండోదశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఎంఎంటీఎస్, మెట్రో ప్రాజెక్టులకు దాదాపు రూ. 28, 740 కోట్లు కేటాయించారు. ఈ నిధుల్లో ఎక్కువశాతం హైదరాబాద్ మెట్రో విస్తరణకు వినియోగించే అవకాశాలున్నాయి. ప్రస్తుత 72 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్‌ను మరో 116 కిలో మీటర్లకు విస్తరణ జరగనుంది. ఫలితంగా నగరంలోని ఎక్కువ ప్రాంతాలకు త్వరిత, సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్స్‌లో మూడు హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతున్నాయి. హైదరాబాద్-పుణే, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై కారిడార్స్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది హైదరాబాద్‌ను దేశంలోని ప్రధాన నగరాలతో అత్యాధునిక రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తుంది. హైస్పీడ్ రైళ్లు గంటకు 250 నుంచి 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 90 నిమిషాల్లో, చెన్నైకి రెండు గంటల్లో, పుణేకు మూడు గంటల్లో చేరుకోవచ్చు. ఇది వ్యాపార, పర్యాటక రంగాలకు అపూర్వ ప్రోత్సాహాన్ని అందిస్తుందనడంలో సందేహం లేదు. ఈ కారిడార్‌తో హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో కీలక రవాణా కేంద్రంగా మారుతుంది.

హైదరాబాద్‌లో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఫేస్‌బుక్, ఒరాకిల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఐటీ దిగ్గజ సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. వీటితో పాటు దేశీయ కంపెనీలైన టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర కూడా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. బడ్జెట్ ఐటీ కంపెనీలకు పన్ను మినహాయింపుల మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. క్లౌడ్ డేటా సెంటర్లకు కూడా పన్ను ఉండదని ప్రకటించింది. ఈ నిర్ణయాలు హైదరాబాద్‌లోని ఐటీ పరిశ్రమలకు ప్రోత్సాహకరంగా మారనున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో 6 లక్షల మంది ఐటీ నిపుణులు పనిచేస్తున్నారు. కొత్త పన్నుల మినహాయింపుల వల్ల మరిన్ని కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ముందుకు వచ్చేందుకు అవకాశం కలుగుతుంది. ఇది రాష్ట్రంలో

టుగా కేంద్ర బడ్జెట్

మరిన్ని ఉద్యోగావకాశాలు పెరగడానికి, ఎగుమతి ఆదాయం పెరుగుదలకు తోడ్పడుతుంది.

హైదరాబాద్ నగరం ఇప్పటికే 'బల్క్ డ్రగ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా పేరు పొందింది. డాక్టర్ రెడ్డీస్, సిప్లా, అరబిందో ఫార్మా, లూపిన్, హెటిరో వంటి ప్రముఖ ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 'బయోఫార్మా శక్తి' అనే కొత్త పథకాన్ని ప్రకటించింది. ఇది జీవసంబంధ మందుల పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుంది. తెలంగాణలోని ఫార్మా కంపెనీలు ఈ పథకం ద్వారా భారీగా ప్రయోజనాలు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జెనెరిక్ మందుల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఆ ఉత్పత్తిలో హైదరాబాద్ వాటా 40 శాతం. బయోఫార్మా శక్తి స్కీం ద్వారా కంపెనీలకు పరిశోధన కోసం నిధులు, పన్ను మినహాయింపులు, సాంకేతిక మద్దతు లభిస్తాయి. ఇది రాష్ట్ర ఫార్మా రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో దోహపడుతుంది.

రాష్ట్రంలో సుమారు 5 లక్షల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) యూనిట్లు ఉన్నాయి. ఇవి 25 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్ ఎంఎస్ఎంఈ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. దేశవ్యాప్తంగా 38 లక్షల యూనిట్లకు 10వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధిని కేటాయించింది. ఈ నిధుల్లో తెలంగాణ వాటా సుమారు 1,300 కోట్ల రూపాయల దాకా ఉంటుంది. ఈ సాయం చిన్న పరిశ్రమలకు సాంకేతిక మెరుగుదల, మార్కెటింగ్ సహాయం, నాణ్యత నియంత్రణ సదుపాయాలు కల్పించడానికి ఉపయోగ పడుతుంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్న పారిశ్రామిక ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈలకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగ పడతాయి.

కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అనేక కార్యక్రమాలను ప్రకటించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం 'భారతీయ భాషా పుస్తక్' పథకం ప్రారంభించారు. ఇది దేశంలోని పలు భాషలతో పాటు తెలుగు భాషలో నాణ్యమైన పాఠ్య పుస్తకాలు, అనుబంధ పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడానికి, డిజిటలైజ్ చేయడానికి తోడ్పడుతుంది. మరోవైపు 500 కోట్ల రూపాయలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లో ట్రిపుల్ ఐటీ, ఐఐటీ, టాప్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కాలేజీలు ఉన్నాయి. దీంతో, ఈ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్ బలమైన పోటీదారుగా చెప్పుకోవచ్చు. అంతేకాదు, తెలంగాణలోని 33 జిల్లాల్లో బాలికల హాస్టళ్లు నిర్మించనున్నారు. ఇది బాలికా విద్యకు, శాస్త్రీయ విద్యకు అపూర్వ ప్రోత్సాహంగా చెప్పుకోవచ్చు.

మధ్యతరగతి వేతన జీవులకు, పన్ను చెల్లింపు దారులకు ఈ సారి కూడా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వేతనం మీదే ఆధారపడి జీవించే లక్షలాది మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల భారీ ఉపశమనం కల్పించింది. రూ. 12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇచ్చారు. ఇంతకు మునుపు ఈ పరిమితి రూ. 7 లక్షలుగా ఉండేది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలోని సుమారు 30 లక్షల మంది మధ్యతరగతి వేతనజీవులకు ప్రయోజనం కలుగుతుంది. వారికి ఏడాదికి రూ. 50వేల నుంచి రూ. 75వేల వరకు పన్ను ఆదా అవుతుంది. ఈ డబ్బులను వాళ్లు పొదుపు, పెట్టుబడి, ఇతర అవసరాలకోసం వినియోగించుకునే వెసులుబాటు లభిస్తుంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపిరి పోస్తుందని చెప్పవచ్చు.

తెలంగాణలోని 32 పట్టణాలకు అటల్ మిషన్ ఫర్ రెజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ పథకం కింద కేంద్రప్రభుత్వం నిధులు కేటాయించింది. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్ వంటి పట్టణాల్లో తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, నగర రవాణా మెరుగుదల, పార్కులు, గ్రీన్ స్పేస్‌ల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగపడతాయి. వీటికి తోడు హైదరాబాద్ వంటి నగరంలో రూ.వెయ్యి కోట్లకన్నా ఎక్కువ విలువైన మునిసిపల్ బాండ్స్ సేకరించగలిగితే, కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.100 కోట్ల ప్రోత్సాహకాన్ని అందజేస్తుంది. ఇది స్థానిక సంస్థలకు నిధుల సమీకరణలో కొత్త మార్గాన్ని తెరుస్తుందనడంలో సందేహం లేదు.

తెలంగాణలోని పలు ప్రాంతాలు వస్త్ర పరిశ్రమకు పేరొందాయి. పోచంపల్లి, వరంగల్, సిరిసిల్ల సహా ఆయా ప్రాంతాల్లో వస్త్ర పరిశ్రమ ఎంతోమందికి ఊతంగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. కేంద్ర బడ్జెట్లో టెక్స్-ఇకో కార్యక్రమాన్ని ప్రకటించారు. దీని ద్వారా టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోంది. రాష్ట్రంలోని వస్త్ర పరిశ్రమలకు ఇది గణనీయ ప్రయోజనం చేకూరుస్తుంది.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అనుకూలమైన అంశాలు ఎన్నో ఉన్నాయి. పన్నుల వాటా పెరుగుదల నుంచి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం వరకు, మెట్రో విస్తరణ నుంచి హైస్పీడ్ రైలు కారిడార్స్ వరకు, ఐటీ సంస్థలకు పన్ను మినహాయింపుల నుంచి ఫార్మా రంగంలో బయో ఫార్మా శక్తి మద్దతు వరకు, విద్య నుంచి ఆరోగ్యం వరకు ప్రతి రంగంలోనూ రాష్ట్రానికి ఎన్నోప్రయోజనాలు కలుగుతాయి.

కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ రుజువు చేస్తోంది. ప్రాంతీయ అసమానతలు తగ్గించడం, అన్ని రాష్ట్రాలకూ సమాన అవకాశాలు కల్పించడం కేంద్రప్రభుత్వం లక్ష్యం. తెలంగాణకు కేటాయించిన నిధులు, ప్రకటించిన పథకాలు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్రం నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించి, ప్రజల అభివృద్ధికి వినియోగించాల్సిన ఆవశ్యకత ఉంది.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

బడ్జెట్‌లో ఏపీకి

కేంద్ర బడ్జెట్‌లో పోలవరం నుండి బుల్లెట్ రైళ్ల వరకు, అమరావతి రాజధాని నుండి అరుదైన ఖనిజాల కారిడార్ వరకు.. ప్రతి అంశంలోనూ ఏపీకి అగ్రతాంబూలం దక్కింది.



1. ఏపీ మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్లు

దేశంలోని వివిధ నగరాల మధ్య ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల కోసం ప్రకటించిన కారిడార్ల లో అత్యధిక భాగం ఆంధ్రప్రదేశ్ గుండానే వెళ్లనన్నాయి.

కేంద్రం ప్రకటించిన మూడు కీలక కారిడార్లు: 1.హైదరాబాద్ – అమరావతి – చెన్నై, 2.హైదరాబాద్ – బెంగళూరు, 3.చెన్నై – బెంగళూరు.

ఈ మూడు కారిడార్ల మొత్తం పొడవు 1,671 కి.మీ.లు కాగా, ఇందులో 51 శాతం, అంటే 857 కి.మీ.ల మేర రైల్వే లైన్ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్మిస్తారు. మిగిలిన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలన్నింటినీ కలిపినా 49 శాతం మాత్రమే ఉంది. దేశంలో మరే రాష్ట్రానికి ఈ స్థాయిలో హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్ ప్రతిపాదన లేకపోవడం గమనార్హం. ఈ ప్రాజెక్టు పూర్తయితే బుల్లెట్ రైళ్లు గంటకు గరిష్టంగా 320 కి.మీ. వేగంతో పరుగులు తీస్తాయి. దీనివల్ల ఒనగూరే లాభాలు అసాధారణంగా చెప్పవచ్చు. రాజధాని అమరావతి నుంచి హైదరాబాద్‌కు గంటలోపే చేరుకోవచ్చు. అమరావతి నుంచి తిరుపతి, చెన్నైలకు కేవలం రెండు గంటల్లోపు చేరుకునే అవకాశం ఉంటుంది. రాయలసీమ వాసులు కర్నూలు, అనంతపురం నుంచి హైదరాబాద్‌కు గానీ, బెంగళూరుకు గానీ గంటలోపు ప్రయాణంతో చేరుకోవచ్చు. ఇది కేవలం ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాదు, రాష్ట్రంలోని 11 జిల్లాలను కలుపుతూ పారిశ్రామిక కారిడార్‌గా మారుతుంది. విజయవాడ నుంచి విశాఖ వైపు మినహా, మిగిలిన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలన్నింటికీ ఈ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది.

అమరావతి మీదుగా వెళ్లే కారిడార్: హైదరాబాద్ – అమరావతి–చెన్నై కారిడార్ ఏపీ రాజధాని అమరావతి మీదుగా, కొత్తగా నిర్మించనున్న విమానాశ్రయానికి సమీపం నుంచి వెళ్లనుంది. దీనికోసం ఏపీలో దాచేపల్లి, అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. దీనివల్ల అమరావతికి అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీ లభిస్తుంది.

రాయలసీమకు వరం: హైదరాబాద్–బెంగళూరు కారిడార్ సీమ జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ మార్గంలో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, కియా కార్ల పరిశ్రమకు సమీపంలోని దుద్దేబండ, హిందూపురంలో స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కారిడార్ నిర్మాణం వల్ల వెనుకబడిన రాయలసీమ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారే అవకాశం ఉంది. కియా వంటి పరిశ్రమలకు ఇది ఎంతో మేలు చేస్తుంది.

ఈ ప్రాజెక్టులకు లక్షల కోట్ల నిధులు వెచ్చించనున్నారు. ఉదాహరణకు, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌కు రూ. 1.51 లక్షల కోట్లు, హైదరాబాద్–చెన్నై కారిడార్‌కు రూ. 1.90 లక్షల కోట్లు వ్యయమవుతుందని అంచనా.

2. భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా రాష్ట్రం

కేవలం మౌలిక వసతులే కాకుండా, భవిష్యత్ తరాలకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా కేంద్రం ఏపీని తీర్చిదిద్దుతోంది.

డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్: ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు 'రేర్ ఎర్త్' (అరుదైన ఖనిజాలు) మూలకాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగం, పునరుత్పాదక ఇంధన వనరుల తయారీలో ఇవి కీలకం. అరుదైన ఖనిజ నిల్వలు అధికంగా ఉన్న నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కారిడార్లు ప్రకటించగా, వాటిలో ఏపీ ఒకటి. రాష్ట్రంలో డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీనివల్ల రాష్ట్రానికి వచ్చే లాభాలు అనేకం. మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, ఉత్పత్తి రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. స్థానిక యువతకు అత్యున్నత స్థాయి సాంకేతిక ఉద్యోగాలు లభిస్తాయి. చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా, స్వావలంబన దిశగా భారత్ వేస్తున్న అడుగుల్లో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది.

సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం: రూ. 40,000 కోట్లతో కేంద్రం ప్రతిపాదించిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' లో భాగంగా రాష్ట్రానికి భారీ లబ్ధి చేకూరనుంది. కర్నూలు, తిరుపతిలో చిప్స్ తయారీ, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారం అందించనుంది.

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ. 14,000 కోట్ల పెట్టుబడితో 'సిలికాన్ కార్బైడ్ సెమీకండక్టర్' తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరింది.

3. జీవనాధార ప్రాజెక్టులు

రాష్ట్రానికి రెండు కళ్లు లాంటివైన పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన ఈ ప్రాజెక్టులకు జీవం పోస్తూ నిధులు కేటాయిస్తోంది.

పోలవరం ప్రాజెక్టు: పోలవరం జాతీయ ప్రాజెక్టు

పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,320 కోట్లు కేటాయించగా, ప్రాజెక్టు తొలి దశ పూర్తి చేయడానికి అవసరమైన రూ.12,157 కోట్లలో.. తాజా కేటాయింపులతో కలిపి ఇప్పటివరకు రూ.11,850 కోట్లు సమకూరి నట్లయింది. దీంతో తొలి దశకు కేంద్రం ఇంకా ఇవ్వాల్సిన మొత్తం కేవలం రూ.306 కోట్లు మాత్రమే. ఈ నిధులను కేంద్రం రాష్ట్రానికి అప్పు రూపంలో ఇస్తూ, చేసిన ఖర్చును జలవనరుల శాఖ ద్వారా రీయింబర్స్ చేస్తోంది. 2024-25లో రూ.5,512 కోట్లు కేటాయించగా, 2025-26లో

రూ.5,936 కోట్లు ప్రతిపాదించారు. అయితే, రాష్ట్ర అవసరాలు, నిధుల వినియోగాన్ని బట్టి ఈ మొత్తాన్ని రూ.3,017.40 కోట్లకు కుదించారు. ఇందులో ప్రస్తుతం రూ.1,500 కోట్లు విడుదల చేసి, అవి ఖర్చయ్యాక మరో విడత నిధులు ఇవ్వనున్నారు. అడ్వాన్సుగా ఇచ్చిన నిధుల్లో రాష్ట్రం రూ.4,318.96 కోట్లు (80%) ఖర్చు చేయడంతో, మిగిలిన నిధుల విడుదలకు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటివరకు పోలవరంపై మొత్తం ఖర్చు రూ.26,236.18 కోట్లు కాగా, జాతీయ హోదా వచ్చాక కేంద్రం రూ.21,505.47 కోట్లు వెచ్చించింది.

రాజధాని అమరావతి: అమరావతి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంలో కేంద్రం ముందుంది. ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుండి రుణాలను సమకూర్చడంలో కేంద్రం చొరవ తీసుకుంది. రాజధాని అమరావతికి ఏడీబీ, ఐబీఆర్‌డీ నుంచి రూ.1,561 కోట్లు సమకూరుస్తోంది. ఇది రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ఎంతగానో దోహదపడుతుంది.

4. వ్యవసాయం - గ్రామీణాభివృద్ధి

రాష్ట్ర రైతాంగానికి ఈ బడ్జెట్ ద్వారా విశేష ప్రయోజనాలు కలగనున్నాయి.

పీఎం కుసుమ్ - సూర్యఘర్: సౌరశక్తి ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకాల ద్వారా రాష్ట్ర రైతులకు మేలు జరగనుంది. కుసుమ్ పథకంలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లు, సూర్యఘర్ పథకంలో 2 లక్షల కనెక్షన్లు అదనంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. దీనివల్ల రైతులపై విద్యుత్ బిల్లుల భారం తగ్గి, ఆదాయం పెరుగుతుంది.

సహజ వ్యవసాయం: ఏపీ సహజ వ్యవసాయ సాగు ప్రాజెక్టు కోసం జీఐడీఈ నుంచి రూ.155.32 కోట్లు కేటాయించారు. ఇది రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుంది.

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం: అధిక విలువ కలిగిన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో సాగయ్యే కొబ్బరి, కోకో, జీడిమామిడి వంటి ఉద్యాన పంటలకు కేంద్రం ఆర్థిక సాయం అందించనుంది. ఇది కోస్తా జిల్లాల రైతులకు ఎంతో ఊరటనిస్తుంది.

గ్రామీణ రహదారులు: గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి గ్రామీణ రహదారుల ప్రాజెక్టుకు ఏఐఐబీ నుంచి రూ.500.99 కోట్లు కేటాయించారు.

5. పర్యాటక రంగం

రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లేలా కేంద్రం చర్యలు చేపట్టింది.

అరకు: అరకులోయలో ట్రెక్కింగ్, హైకింగ్ మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వీటిని అభివృద్ధి చేయనుంది. ఇది గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతుంది.

పులికాట్ సరస్సు: పక్షుల ప్రేమికులను ఆకర్షించేందుకు పులికాట్ సరస్సులో పక్షుల్ని మరింత దగ్గర్నుంచి వీక్షించేందుకు వీలుగా 'బర్డ్ వాచింగ్ ట్రైల్స్'కు ప్రాధాన్యం కల్పించనుంది.

6. విద్య, పారిశ్రామిక మౌలిక వసతులు

యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యను అందించే సంస్థలకు కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది.

విశాఖ పెట్రో యూనివర్సిటీ: విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీకి పెట్రోలియం శాఖ రూ.302 కోట్లు కేటాయించింది. గత సంవత్సరం కేటాయించిన రూ.50 కోట్లతో పోలిస్తే ఇది చాలా రెట్లు అధికం. ఇది ఇంధన రంగంలో పరిశోధనలకు ఊతమిస్తుంది.

విద్యా సంస్థలకు గ్రాంట్లు: రాష్ట్రంలోని స్వయం ప్రతిపత్తి సంస్థలకు ఆర్థిక సాయంలో భాగంగా గీతం యూనివర్సిటీకి రూ.50 లక్షలు, వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీకి రూ.12 లక్షలు కేటాయించారు.

మెగా టెక్స్‌టైల్ పార్కులు: దేశవ్యాప్తంగా మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటులో భాగంగా రాష్ట్రం నుంచి ప్రతిపాదించిన ధర్మవరం, పిఠాపురం, మంగళగిరి పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఇది చేనేత కార్మికులకు, వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వేలాది మందికి జీవనోపాధిని మెరుగుపరుస్తుంది.

షీమార్ట్‌ల ఏర్పాటు: మహిళా సాధికారతలో భాగంగా, క్లస్టర్ స్థాయిలో షీమార్ట్‌ల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో 670 పైగా మండలాల్లో ఒక్కోదానికి రూ.20 లక్షల మేర కేంద్ర గ్రాంట్ అందనుంది.

7. విశాఖ అభివృద్ధికి పెద్దపీట

కేంద్ర నౌకాయాన శాఖ నుంచి విశాఖపట్నం పోర్టు ట్రస్ట్‌కు రూ.450 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.250 కోట్లు అంతర్గత వనరుల నుంచి, రూ.200 కోట్లు ఇతర మార్గాల నుంచి సమకూరుస్తారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు రూ.100 కోట్లు కేటాయించారు. ఇది తక్కువే అయినప్పటికీ, ప్లాంట్ పునరుద్ధరణపై కేంద్రం దృష్టి సారించిందనడానికి ఇది నిదర్శనం.

2026 కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు కేవలం నిధుల కేటాయింపు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు దక్కిన గుర్తింపు. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టులన్నీ కార్యరూపం దాల్చి, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెడతాయని అనడంలో సందేహం లేదు. ఈ బడ్జెట్ నవ్యాంధ్ర నిర్మాణానికి పునాది రాయి మాత్రమే కాదు, బంగారు భవిష్యత్తుకు ముఖద్వారం కూడా.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సెప్టెంబర్, 2023లో సనాతన ధర్మాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు అందరికీ గుర్తుండే ఉండాలి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం, సమానత్వానికి వ్యతిరేకంగా ఉంటుందని అన్నారు. డెంగ్యూ, దోమలు, మలేరియా, కరోనా వంటి వాటిని వ్యతిరేకిస్తే సరిపోదు.. నిర్మూలించాలి.. అలానే మనం సనాతన ధర్మాన్ని కూడా నిర్మూలించాలి అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యల్ని తమిళనాడులోని బీజేపీ నాయకులు సహా హిందూ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. సోషల్ మీడియాలోనూ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయినా మరింత రెచ్చగొట్టేలా మాట్లాడారు ఉదయనిధి. మీ కాషాయపు రంగు పులుముకున్న వాళ్లు చేసే బెదిరింపులకు భయపడను.. మేం పేరియార్, అన్నా, కలైంగార్ వారసులం.. నేను ఈ వ్యాఖ్యలు ఇప్పుడే కాదు.. రేపు చేస్తాను.. ఎప్పుడూ చేస్తూనే ఉంటాను.. ఈ సనాతన ధర్మాన్ని నిర్మూలిస్తాం.. అని ట్వీట్ చేశాడు. దీంతో ఉదయ నిధి స్టాలిన్ మీద కేసులు నమోదయ్యాయి. మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఈ నెల జనవరి 20న సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యల విషయంలో అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది.

ద్రవిడవాదం ముసుగులో హిందూ వ్యతిరేకత

ఉదయనిధి స్టాలిన్ చేసిన ప్రసంగం వాస్తవానికి 'విద్వేషపూరిత ప్రసంగం' కిందకే వస్తుందని జస్టిస్ ఎస్. శ్రీమతి స్పష్టం చేశారు. ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలను విమర్శించిన బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియాపై నమోదైన క్రిమినల్ కేసును మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఉదయనిధి వ్యాఖ్యలను 'మారణహోమానికి పిలుపు'గా అభివర్ణిస్తూ మాల్వియా చేసిన పోస్ట్‌లో ఎటువంటి నేరం లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని పాటించే వారిని లక్ష్యంగా చేసుకుని మంత్రి ప్రసంగించారని, సనాతన ధర్మాన్ని అనుసరించే వ్యక్తిగా మాల్వియా కూడా ఆ వ్యాఖ్యల బాధితుడేనని కోర్టు పేర్కొంది.

విద్వేషపూరిత ప్రసంగం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, కేవలం ఆ ప్రసంగంపై స్పందించిన వారిపైనే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మూల కారకులను విస్మరించి, బాధితులపై చర్యలకు ఉపక్రమించడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది.

"డీఎంకే హిందూ మతంపై నిరంతరం దాడి చేస్తోంది" అని హైకోర్టు మధురై బెంచ్ తీవ్రంగా వ్యాఖ్యానించింది. తాజాగా ఉప ముఖ్యమంత్రి ఉదయ నిధి అదే భావజాలంతో సంబంధం కలిగి ఉన్నారని పేర్కొంది. ద్వేషపూరిత ప్రసంగాలకు పాల్పడుతున్న వారు తరచుగా శిక్షల నుంచి తప్పించుకు పోతున్నారని హైకోర్టు ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. భారతీయ సంస్కృతిలో సనాతన ధర్మం ప్రాముఖ్యతను వివరిస్తూ, మహాత్మా గాంధీ వంటి మహనీయులు కూడా తనను తాను సనాతన హిందువుగా పదేపదే ప్రకటించుకున్నారని కోర్టు గుర్తు చేసింది.

ధార్మిక విధుల్లో జోక్యం

స్టాలిన్ ప్రభుత్వం హిందువుల పండగలు, కార్యక్రమాలు వచ్చేసరికి అత్యంత వివాదాస్పదంగా వ్యవహరిస్తోంది. తాజాగా తిరుప్పరంకుండ్రం దీపం విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఊహించని షాక్ తగిలింది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరు ప్రసిద్ధ క్షేత్రాలలో మధురై సమీపంలో ఉన్న తిరుప్పరం కుండ్రం మొదటిది. కార్తికమాసంలో ఇక్కడి కొండ పురాతన స్తంభం వద్ద దీపం వెలిగించడం అనాదిగా వస్తున్న ఆచారం. అయితే అదే కొండపై అక్రమంగా ఏర్పాటు చేసిన సికందర్ బాదుషా దర్గా ఉండటంతో ఆ కొండ మొత్తం వక్ఫ్ బోర్డుకు చెందినదని, అక్కడ హిందువులు దీపం వెలిగించ డానికి వీల్లేదని దర్గా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దొరికిందే సాకు అన్నట్లుగా ప్రభుత్వం కొండపై దీపం వెలిగించడం నిషేధించింది. మద్రాసు హైకోర్టు మధురై బెంచికి ఫిర్యాదు చేరడంతో సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తిరుప్పరంకుండ్రంపై దీపం వెలిగించడానికి అనుమతి నిస్తూ తీర్పు ఇచ్చారు. ప్రభుత్వం ఈ తీర్పును పాటించకపోవడంతో హిందూ భక్తులు నిరసన తెలిపారు. కొండపై ఉన్న పురాతన స్తంభం వద్ద దీపం వెలిగించేందుకు ప్రయత్నించారు. భారీగా మోహరించిన పోలీసులు, భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టారు. మరోవైపు మత సామరస్యానికి విఘాతం కలిగించే ప్రయత్నం చేశారంటూ ఆ న్యాయమూర్తిని అభిశంసించేందుకు ప్రయత్నాలు జరిగాయి. పైగా ఆ తీర్పును వ్యతిరేకిస్తూ స్టాలిన్ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. విచారణ జరిపిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించింది. స్టాలిన్ ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. అల్లర్లు జరుగుతాయని కారణం చూపి కొండపై కార్తీక దీపం వెలిగించకుండా ఆపడం సరికాదని జస్టిస్ జీ జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మండిపడింది. హిందువులకు కార్తీక దీపం వెలిగించుకునే అవకాశం కల్పించింది.

తాజాగా కేరళ తిరుణవాయలోని నీల నది ఒడ్డున జరుగుతున్న మహా కుంభమేళ విషయంలోనూ స్టాలిన్ ప్రభుత్వం రాద్ధాంతం చేసింది. మహా కుంభ మేళాకు సంబంధించిన ఆచారాలలో పాల్గొనడానికి తమిళనాడులోని త్రిమూర్తి కొండల నుండి కేరళకు వెళ్తున్న పవిత్ర మహామేరు రథయాత్రకు తమిళనాడు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. పైగా మహా

మేరును రథం నుంచి వేరు చేయాలని, మహా మేరును విడిగా రవాణా చేసుకోవాలని ప్రభుత్వం కొత్త షరతులు విధించింది. రథయాత్ర ఊరేగింపు కేరళలోకి ప్రవేశించే ముందు తమిళనాడులోని తిరుప్పూర్, ఉడుమల్‌పేట్, పొల్లాచి, కోయంబత్తూర్, ఎట్టిమడై ప్రాంతాల గుండా వెళ్లాల్సి ఉంది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రం గుండా వెళ్లడానికి వీలు లేదని స్టాలిన్ సర్కారు చెప్పింది. విధిలేని పరిస్థితుల్లో నిర్వాహకులు రథాన్ని విడదీసి కేరళ సరిహద్దుకు తరలించి, అక్కడ నుండి పునరుద్ధరించి కేరళలోకి తీసుకువచ్చారు.

మరోవైపు అదే సమయంలో ముస్లింలు నిర్వహించే చందన వేడుకలకు మాత్రం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. హిందూ దేవాలయానికి చెందిన పవిత్ర స్థల వృక్షంపై ముస్లిం జెండాను ఎగురవేయడా

నికి అనుమతించింది. అయితే చివరికి కోర్టు ఆదేశాలతో దీనిని తొలగించారు. హిందూ భక్తులు కొండపై ఉన్న కాశీ విశ్వనాథుని ఆలయాన్ని సందర్శించడానికి కూడా అనుమతి ఇవ్వలేదు. మొత్తం మీద తమిళనాడు ప్రభుత్వం హిందూ వ్యతిరేకత, అన్య మతాల పట్ల ఆపేక్ష ఇక్కడ స్పష్టంగా బయటపడింది.

తమిళనాడు ఇప్పుడు గతంలో మాదిరిగా మౌనంగా హిందూ వ్యతిరేక ధోరణులను భరించే స్థితిలో లేదు. ద్రవిడవాదం, నాస్తికవాదం ముసుగులో పచ్చి హిందూ వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న డీఎంకే ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోంది. స్టాలిన్ ప్రభుత్వం ధార్మిక కేంద్రాలు, హిందువుల ఆలయాల విధులపై చేస్తున్న పెత్తనం చూస్తుంటే ఈ రాష్ట్రం కాస్తా మరో అయోధ్యగా మారుతోందని, హిందూ చైతన్యానికి వేదికగా మారుతోందని విశ్లేషకులు అంటున్నారు.

తమిళ ప్రజలు కుమార స్వామిని మురగన్ అంటారు. మురుగన్ శక్తి పీఠాల్లో ఒకైన తిరుప్పరంకుండ్రం విషయంలో వారి మనో భావాలను తీవ్రంగా దెబ్బతీసింది స్టాలిన్ సర్కారు. ఈ వివాదాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేసేవిగా ఉన్నాయి. తప్పులన్నీ ప్రభుత్వం తరపునే కనిపిస్తుంటే బీజేపీ మత విద్వేషాలను రగిలించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నారు డీఎంకే నాయకులు. మైనారిటీల ఓట్లే తమ ప్రాధాన్యత అని సంకేతాలు ఇవ్వడం ద్వారా సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారు.

సినీ పరిశ్రమదీ అదే ధోరణి

తమిళ సినీ పరిశ్రమ సైతం మొదటి నుంచీ హిందూ వ్యతిరేకతకు కేంద్రంగా మారిపోయింది. ఇందులో కమల్ హాసన్ మొదటి స్థానంలో నిలిచారు. ఆయన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా ఏ మతాచారాలను పాటించరు. నాస్తికుడిని అని చెప్పుకుంటారు. అది ఆయన వ్యక్తిగతం. కానీ అవకాశం దొరికినప్పుడల్లా హిందూమతం మీద విషం చిమ్ముతారు. సనాతన ధర్మం అనే సంకెళ్లను తెంచే ఏకైక ఆయుధం విద్య అని ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. చోళ రాజులు హిందువులు కాదని, బ్రిటీష్ వారు వచ్చే వరకు హిందూ అనే పదం లేదని అన్నారు. కమల్ గతంలో ఒకసారి నాథూరామ్ గాడ్సేను ఉద్దేశించి స్వతంత్ర భారత మొదటి ఉగ్రవాది ఒక హిందువు అని చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి.

అలాగే నటి జ్యోతిక ఒక అవార్డు ఫంక్షన్‌లో మాట్లాడుతూ, ఆలయాలకు విరాళాలు ఇచ్చే ముందు పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి గురించి ఆలోచించాలి అనగా.. దీనికి మద్దతుగా నటుడు సూర్య స్పందిస్తూ మానవత్వం మతం కంటే గొప్పదని పేర్కొన్నారు. హిందూ దేవాలయాలను లక్ష్యం చేసుకోవడం తమిళ నటీనటులకు కొత్తేమీ కాదు. బాహుబలి చిత్రంలో కట్టప్ప పాత్రతో వెలుగులోకి వచ్చిన నటుడు సత్యరాజ్ రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని వాడుకోవద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎల్‌టీటీఈ అధినేత దివంగత ప్రభాకరన్ చిత్రపటాన్ని ఆవిష్కరించే సమయంలో హిందూ దేవతలను ఉద్దేశించి సత్యరాజ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. మరో నటుడు విజయ్ సేతుపతి హిందూ దేవాలయాల్లోని పూజా విధానాలపై చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయి.

నటులు, సెలబ్రిటీలు ఏదో సందర్భంలో హిందూ వ్యతిరేకతను బాహాటంగా చాటుకొని వివాదాలకు కేంద్రమవుతున్నారు. సోషల్ మీడియా, హిందూ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ఇలాంటి చర్యలకు అడ్డుకట్టపడటం లేదు. తమిళ పరిశ్రమ డీఎంకే, ద్రవిడవాదుల కన్నుసన్నల్లో నడుస్తున్నందున వారి అవకాశాలకు ఎలాంటి ఢోకా లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం.

రెహమాన్ విక్టిమ్ కార్డు

చివరకు ఏఆర్ రెహమాన్ కూడ ఇలా తయారయ్యాడేంది అని ఆశ్చర్యపడక తప్పని పరిస్థితి ఇది. భారతీయ సినీ సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అంటే ఇష్టపడని వారెవరు? మూడు దశాబ్దాలుగా తమిళ, హిందీ, తెలుగు ఇతర దక్షిణాది చిత్రాలకు సంగీతాన్ని అందించి ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ప్రఖ్యాత ఆస్కార్ అవార్డు సహా 6 సార్లు జాతీయ ఉత్తమ సంగీత దర్శకుడిగా పురస్కారాలు, డజన్ల కొద్దీ ఫిలింఫేర్ అవార్డు పొందారు. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. గత కొంత కాలంగా సినీ పరిశ్రమలో యువ కళాకారుల ప్రవేశంతో ప్రేక్షకుల అభిరుచుల్లో కాస్త మార్పు వచ్చింది. కొన్ని సందర్భాల్లో రెహమాన్ డిమాండుకు తగ్గటు పారితోషికం ఇవ్వలేని పరిస్థితులు కూడా వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు అవకాశాలు తగ్గిపోవడానికి కారణం మతపరమైన వివక్ష కారణమంటూ కలకలం రేపారు. తాను తాజాగా సంగీతం అందించిన ఛావా చిత్రం సమాజాన్ని విభజించే అంశాలపై ఆధారపడి రూపొందిందని అన్నారు. రెహమాన్ వ్యాఖ్యలపై హిందూ సమాజం ఒక్కసారి మండిపడింది. ఇంత కాలం ఆదరించిన మెజారిటీ ప్రేక్షకుల మనోభావాలను దెబ్బతీయడాన్ని ఏమాత్రం సహించలేక పోతున్నారు. ముఖ్యంగా ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా ఛావా చిత్రం మీద ఆయన చేసిన వ్యాఖ్య అర్థం లేనిది.

రెహమాన్ తనకు అవకాశాలు తగ్గినందుకు మతం కార్డును వాడుకోవడాన్ని చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు కూడా తప్పుపడుతున్నారు. ఒకవేళ రెహమాన్ తనకు మళ్లీ అవకాశాలు పెరగాలని కోరుకుంటే 'ఘర్ వాపసీ' కావాలని కొందరు సూచించారు. ఏఆర్ రెహమాన్ అసలు పేరు దిలీప్ కుమార్. మతం మారిన తర్వాత అల్లా రఖా రెహమాన్ అనే పేరు పెట్టుకున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు రెహమాన్ తాను చేసిన వ్యాఖ్యలకు ఎంత వివరణ ఇచ్చుకోవాలని ప్రయత్నించినా ఎవరూ మన్నించలేకపోతున్నారు.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

"అరె.. నిజమా.. అయితే నిజంగానే నీ జీవితం అద్భుతం కేయూరా!" మధురం ఆయన కంఠంలో చిప్పిల్లుతోంది.

కాని కేయూరుని ముఖంలో ఆనందం లేదు. పైగా ఏదో చెప్పడానికి సంశయిస్తున్నట్లుంది.

"చెప్పు.. చెప్పు. ఏవిటి ఆగావ్??"

"నా భార్య పేరు కవ్వల.. బాలకవ్వల నా భార్య మహారాజా.."

చటుక్కున చెప్పి గణపతిదేవుని కాళ్లపై పడిపోయాడు కేయూర..

అగ్నిపర్వతం పేలినట్లు.. పగిలిన శకలాలు, ఎగసిన లావా తనపైనే పడినట్లు..

"ఇది నా ప్రమేయం లేకుండానే అన్ని.. అన్ని సింఘణ మహారాజులవారే నిర్ణయించి నిర్వహించారు ప్రభూ!"

కేయూరను సున్నితంగా వదలి కదిలి పక్కనున్న కుడ్యాన్ని ఆసరాగా చేసుకుని నిలుచున్నాడు.

కేయూర బాలకవ్వలను వివాహం చేసుకున్నాడా? చేశారా..? సింఘణే పూనుకుని చేసినట్లు చెబుతున్నాడు.. అంటే.. ఈ పెళ్లి ద్వారా సింఘణ ఎవరిని అవమానించినట్లు?ఎవరిని గౌరవించినట్లు? ఏమి జరిగి ఉంటుంది? ఎప్పుడూ ఈసడించి అవమాన పరచే కేయూరకు కవ్వలను ఇచ్చి చేయడం అంటే తనకు పెద్ద కవ్వల దక్కలేదని.. బాలకవ్వలను కేయూర లాంటి నీచ రాజకుటుంబికుడికి కట్టబెట్టి ఆమెను సింఘణ అవమానించాడు.. ఇది నిజం!!

తలవాల్చి రోదనగా తన కాళ్ల వద్ద కూలబడ్డ కేయూరను కాసేపు అలా చూస్తూ ఉండిపోయాడు గణపతిదేవుడు. తర్వాత తెప్పరిల్లి...

"జరిగిపోయింది కదా కేయూరా! తెలియజెప్పావు చాలు. ఆమెనిచ్చి వివాహం చేసి నీకు ఓ గౌరవనీయ జీవితం, పదవి కూడా ఏర్పరచాడన్నమాట. ఇకనేం.. సంతోషమే కదా. మరి నన్ను వెదుక్కుంటూ ఓ బృందంతో వచ్చావ్. ఏమిటి? ఎందుకు?"

"మహారాజు సింఘణ దేవుడు.. నన్ను నాబోటి మరికొందరిని కక్షకట్టి చిత్ర హింసలు పెడుతున్నాడు. అందుకనే మేమంతా కాకతీయ రాజ్యంలో బతుకు తెరువు చూసుకుందామని.. మిమ్మల్ని కలసి మాకింత చోటు చూపమని అడుగదామని వచ్చాము మహాప్రభూ.."

"సరే. సరే.. తప్పక.. ఇకపై మీరంతా ఇక్కడే నా రాజ్యంలోనే ఉంటారు.. సరేనా?!!"

కేయూర మరేదో చెప్పబోతుండగా గణపతిదేవుడే మళ్లీ అడిగాడు.

"ఇప్పుడు నీ భార్య.. ఎలా ఉంది?.. ఆమెకు నేను గుర్తున్నానా??"

"ఏమో.. ఆమె ఎక్కడుందో.. ఎలా ఉందో నాకు తెలియదు మహారాజా.."

చివ్వున చూశాడు గణతవతి దేవుడు. "అదేవిటి?"

"అక్క.. పెద్ద కవ్వల మరణంతో బాల కవ్వల జబ్బుపడింది. మాటా, చూపు కోల్పోయి కేవలం ఊపిరి పీలుస్తూ ప్రాణాలతో మంచం పట్టి ఉంది. ఆమెకు పెళ్లి చేస్తే తిరిగి లేస్తుందని ఎవరో వైద్యులు, మంత్రవేత్తలు చెప్పడంతో నన్ను పిలిచి పెళ్లి చేసుకోమని ఆజ్ఞాపించి మరీ పెళ్లి చేశాడు సింఘణ మహారాజు. ఆశ్చర్యంగా ఆమె కోలుకుంది.. తిరిగి మామూలు మనిషయ్యింది. ఆమె కోసం ఆమె భర్తగా నాకొక స్థాయి, హోదా కల్పించడానికి ఓ చిన్న విషయకు పాలకుడిని చేశాడు.. అంతే. కాని ఆమె నాతో ఎప్పుడూ కాపురం చేసింది లేదు. ఈ మధ్య ఏమి జరిగిందో ఏమో..! సింఘణ, బాల కవ్వల ఓ సయోధ్యకొచ్చారు. అంటే అయన రాజ్యవ్యవహారాలలో ఆమెను ఉపయోగించుకోవడం ప్రారంభించాడు. ఇప్పుడు ఆయన రాచకార్యాలకు ఆమె ఓ ఎర. ఆమె కోసం ఓ ప్రత్యేక పదవి సృష్టించాడు. ఆమె ఇప్పుడు దేవగిరిరాజ్య వాణిజ్య సంధివిగ్రహి. అంటే కన్నడ రాజ్యం పొడవునా ఉన్న వాణిజ్యశెట్టిలతో కలసి వారి భవంతులలో అతిథిగా ఉంటూ వారు నిర్వహిస్తున్న వాణిజ్య కార్యకలాపాలను పర్యవేక్షిస్తుందట. అంటే ఏమీ లేదు. కన్నడ, తెలుగు మాట్లాడే గ్రామాల లోని ప్రజలను వణిజుల ద్వారా నిత్యావసరాలు అందకుండా నియంత్రిస్తూ.. బెదిరిస్తూ కన్నడ రాజ్యాలన్నిటా నిర్బంధంగా మరాఠీ భాష మాట్లాడించడం ఆమె ప్రధాన కార్యక్రమం.."

ఆశ్చర్యంతో మ్రాన్పడిపోయాడు గణపతిదేవుడు.

కేయూరదేవునితో మాట్లాడిన అనంతరం గణపతిదేవుడు ఆంతరంగిక మందిరం నుండి బయటకు వెళుతూ, "సరే సరే. మీ అందరికి మా కాకతీయ రాజ్యంలోనే తగినస్థాయి కల్పిస్తాను. వెళ్లి మహాప్రధానులకు కలువు. మా మాటగా చెప్పు కేయూరా" అన్నాడు.

"మహాభాగ్యం ప్రభూ.."

"ఆ.. మరో మాట. నేను కారాగారవాసంలో ఉన్నప్పుడు నాగతిన్య అనే దీప రక్షకుడు.. గుర్తున్నాడా..?"

కేయూర అయోమయంగా చూశాడు. అతిసాధారణ ఉద్యోగులైన దీప రక్షకులను ఈయన గుర్తుపెట్టుకోవడం.. ఇన్నేళ్ల తర్వాత అడగడంతో అతని ముఖంలో అయోమయం కదలాడింది.

కేయూర స్పందన ఊహించాడు గణపతిదేవుడు.

"అతడు నూనెపోసే ఉద్యోగి నిజమే కాని అతడు నాకోసం నియుక్తుడైన కాకతీయ గూఢచారి అన్నది అసలు నిజం.." అన్నాడు.

నివ్వెరపోయి చూశాడు కేయూర.

"ఆ రోజు నూనె పోసే

గణపతి దేవుడు

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

వాడివేషంలో నన్ను పెళ్లి మండపానికి పంపింది అతడే." అన్నాడు. అతని గొంతులో కృతజ్ఞత..

చప్పున అన్నాడు కేయూర.. గుర్తొచ్చినట్లు, "ఆ.. అయితే వాడే. అతన్ని కూడా మీతోపాటు ఆ రోజు దేవగిరి సైన్యం పట్టుకున్నారు. అతన్ని ఉరి తీశారో లేదా కారాగారంలోనే మగ్గుతున్నాడో.. తెలియదు ప్రభు..!"

విషాదంగా ఇద్దరూ చాలాసేపు అలా ఉండి పోయారు.

అంతే జరిగి ఉండవచ్చు అన్నట్లు నిట్టూర్చి భారంగా కదిలాడు.

ఆయనతో మరో మాట.. అత్యంత ముఖ్యమైన మాట చెప్పాలని.. చెప్పలేక.. చెప్పే అవకాశం జారిపోయినందుకు చింతపడుతూ ఉండిపోయాడు కేయూరుడు.

* * *

దేవగిరి కోట..

చీకటి బాగా ముసురుకుంటున్నవేళ.

ఎలాంటి హడావిడి లేకుండా చాలా ప్రశాంతంగా నిశ్శబ్దంగా ఉంది కోట ప్రాంగణం. విశాలమై, బలిష్టమైన కోటలో ఎన్నో భవనాలు.. కోట ప్రధాన ప్రహరి పైభాగం నలుగురు కాపలా దారులు నడవగలిగినంత విశాలంగా ఉంటుంది. ఇద్దరిద్దరు చొప్పున నలుగురు ఎదురెదురుగా కాగడాలు పట్టుకుని పైభాగాన ఇరవై నాలుగు గంటలు కాపలా కాస్తుంటారు.

కోట వెలుపల ప్రహరీ దగ్గరగా మానవమాత్రులు తిరగడానికి లేదు. కోట సింహద్వారానికి చాలా దూరంగా ఆవలగా అక్కడక్కడా గుబురుగా.. చిన్న చిన్న అడవుల్లా ఉన్న చెట్ల నీడన సహజంగా బిచ్చగాళ్లు నివాసముంటారు.

ఆ నిశిరాత్రి వేళ ఓ గుబురుచెట్ల నీడకు ఒక్కరొక్కరుగా బిచ్చగాళ్లు వచ్చి చేరుతూ యోగక్షేమాలు అడుగుతున్నారు. "ఒరే.. కుంటోడా.. తిన్నావా.." అన్నారెవరో.. అప్పుడే కుంటుకుంటూ వచ్చిన ఓ వ్యక్తితో.

సదరు కుంటివాడు ఉస్సూరుమంటూ కూలబడి, "తిన్నా తిన్నా.." అన్నాడు పీలగొంతుకతో.

అక్కడ చేరిన ముష్టివాళ్లు రోజంతా దేవగిరి నగరంలో తిరుగుతూ విన్నవి, చూసినవి చెప్పు కుంటారు. సదరు కుంటోడు మాట్లాడకుండా అవన్నీ వింటూ అక్కడే కాసేపు ఉన్నాడు. తర్వాత కుంటు కుంటూ కాస్త దూరంగా మరో చెట్టు కిందికి పోయి ఆ చెట్టు కొమ్మలపై మడిచి పెట్టిన చింకి చాప, రెండు చిరుగుల దుప్పట్లు తీసి చెట్టు మొదట్లో పరుచుకుని నిద్రకు ఉపక్రమించాడు.

ఒకప్పుడు బలిష్టమైన శరీరం కావచ్చు కానీ ఇప్పుడు శిథిలమైన ఆ శరీరం గుండ్రంగా ఒక చిన్న శిథిలకొండలా మిగిలింది. పైగా కాళ్లు వంకర పోయినట్లు కుంటుతూ నడుస్తాడు. భుజాన జోలె.. చేతిలో బొచ్చె కనిపిస్తాడు. ఓ కన్ను కూడా లొట్టపోయినట్లు మూసుకుపోయి ఉంది. రెండవ కన్ను కూడా రెప్పలు వాలి మూసుకుపోయి ఉంటాయి. పగలంతా ఒక్కడే అడుక్కుంటాడు. రాత్రివేళ అక్కడికి చేరతాడు కాబట్టి వాళ్లతో ఉంటాడు కానీ దూరంగా మరోచెట్టు కింద పడుకుంటాడు. అతని పేరు ఎవరికీ తెలియదు. అందరూ 'కుంటోడా' అని పిలుస్తారు.

ముచ్చట్లు అయ్యాక కాసేపటికి అందరూ ముసుకుదన్ని పడుకున్నారు. పగలంతా అలసి సొలసిన వాళ్లంతా లిప్తల కాలంలోనే నిద్రలోకి జారుకున్నారు.

ఎప్పటిలాగే ఎందరో రక్షకభటులు కోట చుట్టూ.. కోట పైభాగానా.. నిర్దేశించిన ప్రదేశాలలో తమతమ విధులు నిర్వహిస్తున్నారు.అలా రాత్రి అయ్యే కొలది నిశ్శబ్దం సహజంగా ముసురు కుంటోంది. అక్కడక్కడ నీరసంగా వెలుగుతున్న కాగడాలు.. మిణుగురుల మెరుపులు.. తప్ప కోట పరిసరాలన్నిటా.. అంతటా చీకటి.

రాత్రి మూడవజాములోకి ప్రవేశిస్తోంది. కీచురాళ్ల ధ్వని తీవ్రంగా ఉంది. దోమల అల్లరి కూడా గట్టిగానే ఉంది.

కోట పైభాగాన కాగడాల వెలుగు దూరానికి కూడా కనిపిస్తోంది. ఆ వెలుగుతో పాటు కాపలా దారుల నవ్వులు, ముచ్చట్లు ఉండి ఉండి వినవస్తున్నాయి.

కుంటోడు కప్పుకున్న దుప్పటి తొలగించాడు. లేచి కూర్చున్నాడు.

అప్పటివరకు మొద్దుగా నిర్లిప్తంగా పరాకుగా ఉన్న కుంటోడు ఇప్పుడు చురుగ్గా ఉన్నాడు. కళ్లు పూర్తిగా తెరచి చీకటిలో కూడా అటూ ఇటూ చిరుతలా చూస్తూ మౌనంగా అడుగులో అడుగు వేసుకుంటూ కదిలాడు. బాట బాగా తెలిసినట్లు నిబద్ధతతో వెళ్లి వెళ్లి కోట ప్రహరీకి ఓ మూలగా కళ్లు పొడుచుకున్నా ఏమీ కనబడని చోట కూలబడ్డాడు. పైన కాపలా భటుల దివిటీ వెలుగు దాటిపోయేవరకు అలాగే ఉన్నాడు. తర్వాత చీకట్లోనే చేతులతో తడిమి ఓ చోట గోడరాతిని పుష్టిగా తోశాడు. ఆ రాయి కదిలింది. మరి కొన్ని రాళ్లు కూడా తొలగించాడు. వాటిని లోపలికి తోశాడు. తర్వాత మెల్లగా లోపలికి పాకాడు. ఆ రాళ్లను యథా స్థానంలో ఉంచాడు.

కుంటోడు ఇప్పుడు దేవగిరి కోటలో ఉన్నాడు. లేచి మెల్లగా వంగోని పాకుతూ, కుంటుతూ ఆ ప్రాంతమంతా తెలిసినట్లు ముందుకు వెళ్లాడు.

దగ్గరగా ఉన్న ఓ శిథిల భవంతి ముందు ఆగి లేచి నిలబడ్డాడు. కాసేపు తదేకంగా ఆ భవంతిని చూశాడు.

ఏవేవో గత స్మృతులు మనసును తొలుస్తుండగా.. ఏవేవో సన్నివేశాలు కళ్ల ముందు కదలాడుతుండగా ఉద్వేగంతో కళ్లు నీళ్ల కుండలుగా మారగా.. చేతులతో తుడుచుకుని మౌనంగా భవంతి లోపలికి వెళ్లాడు.

మరి కాసేపటికి బయటకు వచ్చాడు.

అటూఇటూ కాసేపు తచ్చాడాడు. తిరిగి మౌనంగా కుంటుకుంటూ వెళ్లి కోట గోడ రాళ్లను తొలగించి బయటకు పోయి రాళ్లను యథాస్థానంలో ఉంచి

మత్తి భానుమూర్తి

తిరిగి వెళ్లి తన స్థానంలో ఆ చెట్టు క్రింద పడుకున్నాడు.

అలా అతడు ప్రతి రాత్రి కోటలోకి ప్రవేశించి ఆ భవంతిలోకి వెళ్లి తిరిగి వస్తుంటాడు.

ఇప్పటికి ఇరవై ఏళ్లుగా అలా చేస్తూనే ఉన్నాడు. మరో కంటికి ఈ సంగతి తెలియదు. తెలియకుండా ప్రవర్తించడంలో అతనికి అపూర్వమైన అనుభవం ఉది.

దేవగిరికోటలోని ఆ భవంతి పాత కోష్టాగారం. ఇరవైఏళ్ల నాడు కోటలో యుద్ధఖైదీగా ఉన్న కాకతీయ గణపతిదేవుని ప్రేమించి.. ఆ రోజు అవతలగా జరుగుతున్న పెళ్లిమండపం నుంచి అతనితో ఇక్కడికి వచ్చిన దేవగిరి రాజకుమార్తె కవ్వల.. ఆ రాత్రే ఆమె దారుణంగా ఇక్కడే హతమైంది.

రోజూ అక్కడికి వచ్చి ఆ దారుణస్మృతులను గుర్తుచేసుకుని తిరిగి వెళ్లే కుంటోడు తన అసలు పేరును మర్చిపోయాడు కాని ఆ దారుణాలకు తనే కారణమన్న భావనను మర్చిపోలేదు.

ఆ తప్పుకు తన జీవితాన్ని బలి పెట్టుకున్నాడు నాగతిస్య.

ఆరోజే మందడి కాటయ నాయకత్వంలో మెరుపుదాడి జరిగింది. కాటయ నాగతిస్య ముందుకు వచ్చి "యువరాజు ఏడి?" అని అడిగే సమయానికి గణపతి పెళ్లి మండపంలో ఉన్నాడు.

అప్పుడు కాటయ కొట్టిన దెబ్బకు గింగరాలు తిరిగి పోయి దూరంగా పడి స్పృహ కోల్పోయాడు. అప్పుడే పెళ్లి మండపంలో మంటలు రేగడం, మరోపక్క కాకతీయ మెరుపుదాడిని గుర్తించి యాదవ సైన్యం కూడా ఎదురుదాడి చేయడంతో కాకతీయ సైన్యం నాగతిస్యను పట్టించుకోలేదు.

తెల్లవారేసరికి బయట గడ్డిలో స్పృహ లేకుండా పడి ఉన్న నాగతిస్యను పట్టి బంధించింది దేవగిరి సైన్యం.

ఆ రాత్రి గణపతిదేవుడు, కవ్వల పెళ్లి మండపం మంటల నుంచి బయటపడి దూరంగా ఓ మూలగా ఉన్న కోష్టాగారంలో ఉన్నారట. "అక్కడే కవ్వలను

దీప రక్షకుడుగా దీపాలకు నూనే పోసే దినచర్యలో ఉన్నాడు. పైనుంచి వచ్చిన ఆదేశాల మేరకు గణపతిదేవుని బంధించిన కారాగారం వద్దకు తన దినచర్యను మార్పించుకున్నాడు. ఊహాతీతంగా గణపతిదేవునితో అనుబంధం కుదిరింది. ఆయనను రక్షించి తీసుకుపోడానికి కాకతీయ సైన్యం మెరుపు దాడికి సిద్ధం అవుతోందని వార్త అందింది కాని అది ఏ రోజో అప్పటికి తెలియరాలేదు. ఖర్మకొద్దీ ఆ రోజే కోటలో జరుగుతున్న వివాహానికి వెళ్లాలని గణపతిదేవుడు మంకువట్టు పడితే నిర్ద్వందంగా తిరస్కరించాల్సింది పోయి అంగీకరించి పంపాడు.

అతడి అసలు పేరు నాగతిస్య. ఒకప్పటి కాకతీయ గూఢచారి.

పడుకున్నాడు కాని నిద్ర పట్టలేదు నాగతిస్యకు. రోజూ ఇదే పరిస్థితి. మనస్సంతా ఇదే సంఘర్షణ..

లోపల.. కళ్ల ముందు ఆనాడు.. దానికి ముందు, ఆ తర్వాత జరిగిన సన్నివేశాలు కదలాడుతున్నాయి.

* * *

దేవగిరి కోటలో అప్పటికి రెండేళ్లుగా కాకతీయ గూఢచారిగా ఉన్నాడు నాగతిస్య.

దీప రక్షకుడుగా దీపాలకు నూనె పోసే దినచర్యలో ఉన్నాడు. పైనుంచి వచ్చిన ఆదేశాల మేరకు గణపతిదేవుని బంధించిన కారాగారం వద్దకు తన దినచర్యను మార్పించుకున్నాడు. ఊహాతీతంగా గణపతిదేవునితో అనుబంధం కుదిరింది. ఆయనను రక్షించి తీసుకుపోవడానికి కాకతీయ సైన్యం మెరుపు దాడికి సిద్ధం అవుతోందని వార్త అందింది కాని అది ఏ రోజో అప్పటికి తెలియరాలేదు. ఖర్మకొద్దీ ఆ రోజే కోటలో జరుగుతున్న వివాహానికి వెళ్లాలని గణపతిదేవుడు మంకువట్టు పడితే నిర్ద్వందంగా తిరస్కరించాల్సింది పోయి అంగీకరించి పంపాడు.

ఖండ ఖండాలుగా కాకతీయ సైనికులు నరికి చంపేశారట.."అని తనను బంధించిన సైనికులు చెప్పుకోవడం విన్నాడు నాగతిస్య.

"సంకెళ్లు వేసి తీసుకెళ్లి కోష్టాగారం వద్ద ఖండఖండాలుగా ఉన్న కవ్వల శరీర భాగాలు చూపారు. కాకతీయ సైనికులు ఆమెను ఎందుకు చంపారు? గణపతిదేవుడే చంపించాడా??" అని అడిగారు.

వాళ్ల ప్రశ్నలు అలా ఉంచి ఆ సుకుమారురాలు కవ్వల శరీర భాగాలు..కాళ్లు వేరుగా,చేతులు వేరుగా.. తల వేరుగా.. మొండం మూడు ముక్కలుగా.. చూడగానే నాగతిస్యకు ఆకాశం ఊడి దబ్బున మీద పడినట్లు కళ్లు తిరిగిపోయాయి. బడబానలం మీదకు ఉరికినట్లయ్యింది. ముఖ్యంగా ఆమె నిర్జీవ నేత్రాలు అతనినే చూస్తున్నట్లు.. 'నా బ్రతుకు నాశనం కావడానికి నువ్వే కారణం' అంటున్నట్లు..

చటుక్కున స్పృహ తప్పాడు.

ఆమె ఎంతో అపురూపంగా సన్నగా పొడవుగా కోమలంగా జాజిమల్లె తీవేలా ఉండేది. ముఖ్యంగా ఆమె కళ్లు కోటి నక్షత్రాల వెలుగులను తమలో దాచుకున్నట్లు మిలమిల మెరుస్తూ కదలాడేవి. గణపతిదేవునితో ఆమె ముచ్చట్లు, మురిపాల నవ్వులు ఎన్నోసార్లు విని ఉన్నాడు. ఇలాంటి బిడ్డ నా కుమార్తె అయితే అను

కునేవాడు. అలాంటి ఆమె శిరస్సు గడ్డిలోపడి ఉండటం.. ఆ కళ్లు రెప్ప వెయ్యకుండా తననే చూడటం..

ఆమె చూపులు నాగతిస్యను అప్పటి నుంచి అలా వెంటాడుతూనే ఉన్నాయి. ఆమె జీవితం అలా ముగిసిపోవడానికి తనే కారణమని అతడి మనస్సులో ఓ భావన.. బలంగా ముద్ర పడిపోయింది.

అంతే.. అతడు మళ్లీ మామూలు మనిషి కాలేకపోయాడు.

కారాగారంలో వేసి దినమూ కొరడా దెబ్బలు.. కొట్టి కొట్టి దెబ్బలపై కారం పూసి హింసిస్తూనే ఉన్నారు.

ఓ గూఢచారిగా దెబ్బలకు, కారాగారవాసానికి సిద్ధమై ఉన్నాడు కాని కవ్వల మరణం.. ఆమె చూపు.. నాగతిస్య మనోనిబ్బరాన్ని చంపేసింది. కూర్చున్నా నిలుచున్నా పడుకున్నా తింటున్నా.. నడుస్తున్నా ఆ చూపు ఆమె చూపు.. అతనిని అతలాకుతలం చేసేసేది.

శారీరక దెబ్బలకన్నా మానసిక ఒత్తిడితో కుమిలిపోయాడు నాగతిస్య. నిజానికి ఆ కోష్టాగారం దగ్గరగానే కారాగారాలు ఉన్నాయి. లోపల బందీగా ఉన్నా ఆ కోష్టాగార భవనం తనకు దగ్గరగా ఉండటంతో అక్కడే ఆమెను కిరాతకంగా చంపారని గుర్తొచ్చినప్పుడల్లా బాధతో తల్లడిల్లిపోయేవాడు. గవాక్షాల నుంచి బయటకు చూడటానికి యత్నించే వాడు. కనిపించకపోయినా ఆ గాలి సోకినప్పుడు ఆమెను చూసినట్లే భావించేవాడు. బాధ మరింత పెరిగేది. తెలియకుండానే కన్నీరు వచ్చేది. కుమిలి పోయేవాడు.

దాదాపు ఐదేళ్ల కాలం అక్కడే గడచిపోయింది.

ఒకానొకరోజు ఓ దిగ్భ్రమ కలిగించే సంఘటన జరిగింది.

ఆ రోజు కారాగారం అంతా శుభ్రపరచారు. నాగతిస్యకు కూడా దుస్తులు మార్చారు. ఎందుకో తెలియదు. ఆరోజు సంధ్యవేళకు సైనికులు వచ్చారు. అంతా పరిశీలించారు.

మరి కాసేపటికి మహారాజు సింఘణదేవుడు, అతని తల్లి చిల్లాదేవి వచ్చారు. కేవలం నాగతిస్య కోసమే రావడంతో కారాగార ఉద్యోగులు సంకెళ్లతో బయటకు తీసుకువచ్చారు.

బయటకు వచ్చినప్పుడు ఆ ప్రదేశంలోనే కవ్వల మరణించినందుకు.. ఆమె తనను చూస్తున్నట్లు భావించినందుకు.. మళ్లా అక్కడికే తనను బయటకు తెచ్చినందుకు.. ఓ చెప్పరాని విచిత్రానుభూతి..

కానీ సింఘణదేవుడు, చిల్లాదేవిల కరకుచూపులు

ఊహ నుంచి బయటకు తెచ్చాయి.

సంకెళ్లతోనే మోకాళ్లపై పడి వందనం చేశాడు.

ఇద్దరూ అసహ్యంగా తీక్షణంగా చూస్తున్నారు.

"నువ్వన్నమాట.. ఈ దుర్మార్గాలకు మూల పాత్రధారివి.." అన్నాడు సింఘణదేవుడు. ఒకప్పుడు గణపతిదేవుడు చెప్పినవి నోరు తెరచి ఆలకించే యువరాజు ఇప్పుడు మహారాజు.

శిరస్సు నేలకు ఆన్చి మౌనంగా ఉండిపోయాడు.

చిల్లాదేవి అన్నది కరుగ్గా, "కవ్వలను చంపాల్సిన అవసరం ఎందుకొచ్చింది మీ కాకతీయ కుక్కలకు?"

చివ్వున తలెత్తబోయి అంతే వేగంగా తలవాల్చి అన్నాడు. "లేదు మహారాణి.. లేదమ్మా.. ఆమెను చంపడం ఎవ్వరికి అవసరం లేదు. ఆ రాత్రి కాకతీయ సైన్యం మెరుపుదాడి చేసింది కేవలం గణపతిదేవుల వారిని తీసుకు పోవడానికే గాని ఎవ్వరిని చంపడానికి కాదు. ఆ దుర్మార్గం ఎవరు ఎందుకు చేశారో నాకేమీ తెలియదు. నేను కేవలం గణపతిదేవులవారి బాగోగుల కోసం నియమితుడైనవాడిని. మెరుపుదాడి దాని సంగతులు నాకు తెలిసే అవకాశం లేదు మహారాణీ!"

"అది...గణపతిదేవులవారితో చెట్టపట్టాల్ వేసుకుని తిరగడానికి నువ్వే కారణం కదా?!"

"అయ్యయ్యో.. పెద్ద అభాండం. యువరాజుల వారి సంగతులు నాకెలా తెలుస్తా యమ్మా!? ఇది పూర్తిగా అభాండం మహారాణి. అదే నిజమనుకుంటే ఇప్పుడే నన్ను ఉరి తీయండి."

"మరైతే ఆయన్ను ఆ రోజు పెళ్లికి పంపింది నువ్వే కాదా? ఇది కూడా కాదంటావా??" అరచినట్లు అన్నాడు సింఘణ.

కాసేపు మౌనంగా ఉండి తల నేలకు రాస్తూ అన్నాడు, "అవును మహారాజా. అది నేను చేసిన తప్పు. అంగీకరిస్తున్నాను. ఆయన బలవంతం మీదనే చేశాను. మారువేషంలో ఆయన వెళ్లడానికి సహాయ పడ్డానంతే. వారు ఎంత వొత్తిడి చేశారో అర్థం చేసుకోవచ్చు మహారాజా.."

ఆ పెళ్లికి గణపతిదేవుడు వెళ్లడం వల్లనే మెరుపు దాడి విఫలమై, గణపతిదేవుడు తిరిగి దేవగిరి సైన్యానికి దొరికాడు. అది గుర్తొచ్చి కాబోలు ఇద్దరూ మరి రెట్టించి ప్రశ్నించకుండా వెనుదిరిగి వెళ్లి పోయారు.

కారాగార భటులు తిరిగి లోపలికి తీసుకు పోయేవరకూ ఆ కోష్టాగారాన్ని చూస్తూ ఉండి పోయాడు నాగతిస్య.

అప్పుడొచ్చింది నాగతిస్యకు అసలు ప్రశ్న.. మొదటిసారి.

"ఎవరు ఆమెను చంపారు? ఎందుకు చంపారు?"

ఒళ్లు జలదరించింది నాగతిస్యకు. ఆమె శరీర ఖండాలను చూసి చలించాడు కానీ అసలు మౌలిక ప్రశ్న వేసుకోలేదు. ఇప్పుడు ఆ ప్రశ్న ఉదయించాక గూఢచారి తత్వం మనసులో అనేకానేక ఆలోచనలను కలిగించింది.

ఎవరు ఆమెను చంపి ఉంటారు? కాకతీయ సైనికులా..! వాళ్లకు అవసరం ఏముంది? అసలు దేవగిరి సైనికులే ఎందుకు కాకూడదు..! యుద్ధ సమయంలో దొరికిన ఆడపిల్లలను చెరచి చంపి వేయడం సైనికులకు పెద్ద వినోదం. ఆ పని దేవగిరి సైనికులు కూడా చేయవచ్చు కదా? గణపతిదేవుని వదిలేసి ఆమెను మాత్రమే చంపారంటే ఇదేదో ఆలోచించదగ్గ విషయమే!

ఈ భావన అతనిలో పుట్టి మహావృక్షమై ఎదిగింది. రాత్రి పగలు అదే ఆలోచన.. పరిపరి విధాల పరిశీలన.

నాగతిస్యకు గణపతిదేవుడంటే మహా ఇష్టం. కారణం కాబోయే తన మహారాజు. తనతో అత్యంత స్నేహంగా ఉండటం. అతని వీరత్వం, పరిజ్ఞానం, శత్రు కారాగారంలో ఉన్నా ఏమాత్రం పిరికితనం లేకపోవడం, సహజమైన హాస్యధోరణి, తన పరభేదాలు లేకపోవడం.. దేవగిరి యువరాజ బృందమంతా అతనికి దాసోహం అనడం.. అలాంటి మహానేత తనతో ఆప్యాయంగా ప్రేమగా ముచ్చట్లు చెప్పడం.. పెళ్లికి పంపాలంటూ మారాం చేయడం. తను కరిగిపోయి తన వేషంలో పంపడం.. అన్ని అతన్ని కాసేపు మధురోహలలో తెలియాడేలా చేశాయి.

గణపతిదేవుడు కవ్వలను ఎంతలా ప్రేమించాడో అతడు చూశాడు. ఆమె కోసం ఎంతలా పరితపించాడో.. ఆమె కోసం ఎంతలా ఎదురు చూసేవాడో.. అతనికి స్పష్టంగా గుర్తు. ఈ ఆడపిచ్చి మగవాడిని.. వాడు రాజయినా.. మంత్రి అయినా.. ఎంతలా కదిపి కుదిపి వేస్తుందో గణపతిదేవుని చూసి అవాక్కయ్యేవాడు.

అంత అద్భుతమైన ప్రేమికుడు ఆమె మరణాన్ని చూసి ఎంతగా తల్లడిల్లాడో..

కవ్వల తల్లిదండ్రుల సంగతులు.. వారితో సింఘణదేవునికి, చిల్లాదేవికి ఉన్న గొడవలు తెలియవు. తల్లి, కొడుకు తనను అడిగిన ప్రశ్నలను మరోసారి మననం చేసుకున్నాడు. అంటే వాళ్లకు ఆమె గణపతి దేవునితో అన్యోన్యంగా ఉంటోందని తెలిసింది. కాబట్టి ఆమె పరాయివాడితో ప్రేమలో ఉన్నదన్న అక్కసుతో సింఘణే ఆమెను చంపించడానికి ఎక్కువ ఆస్కారం ఉంది కదా..

నాగతిస్య గజగజ వణికిపోయాడు. నొప్పులతో మూలుగుతూ పడుకున్నవాడల్లా లేచి కూర్చున్నాడు.

ఘ్రాస్పడిపోయి క్రింద చతికిలపడ్డాడు.

* * *

శత్రు రాజ్యాలు లేవు.. అన్ని సామంతరాజ్యాలే.. అందరూ అనుకుంటున్నట్లు కాకతీయ మహామండలేశ్వరుడు స్వతంత్ర చిన్న చిన్నరాజ్యాలపై యుద్ధం ప్రకటించడంలేదు. తమ రాజ్యానికి సామంతరాజ్యంగా ఉండాలంటూ చిన్నరాజ్యాల రాజులకు ఆహ్వానాలు పంపుతున్నాడు. మరోవైపు తెలుగువారు తమ భాషలో మాట్లాడటం, ఒకరిపై ఒకరికి పెనవేసుకుంటున్న అనుబంధాన్ని అందరూ గుర్తించి మరింత చేరువౌతున్నారు. రాజ్యాలు వేరువేరు పేర్లతో ఉన్నప్పటికి.. రాజ్యాల మధ్య సరిహద్దులు ఉన్నప్పటికి.. భాష వల్ల ఏర్పడుతున్న అనుబంధం.. పెరుగుతున్న సంబంధ బాంధవ్యాలు.. ఉధృత మౌతున్న కంచం పొత్తులు, మంచం పొత్తులు.. అన్ని మిళితమై తెలుగు ఆట, తెలుగు పాట, తెలుగు చిందు.. అన్ని సంగమించి 'తెలుగు సంస్కృతి' అనే గొప్ప అంశం ఆకాశమే హద్దుగా ఎదిగిపోతోంది.

(సశేషం)



ఐరోపాతో చరిత్రాత్మక

రెండు దశాబ్దాలుగా ఐరోపా సమాఖ్య దేశాలతో జరుపుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. జనవరి 27న ముగిసిన చర్చల ఫలితంగా రెండు బిలియన్ల ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఉమ్మడి మార్కెట్ విలువ ప్రపంచ దేశాల జీడీపీలో 25% కావడం విశేషం. అందువల్లనే ఈ ఒప్పందాన్ని "మదర్ ఆఫ్ ఆల్ డీల్స్" అని వ్యవహరిస్తున్నారు. వస్తుసేవలు, డిజిటల్ వాణిజ్యం, మేధోపరమైన ఆస్తులు, సుస్థిరాభివృద్ధి, భద్రత, రక్షణ సహకారం వంటి అన్ని రంగాల్లో భారత్- ఈయూ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. దీని ప్రకారం భారత్ నుంచి ఈయూ దేశాలకు జరిగే ఎగుమతుల్లో 99% వస్తువులపై అదేవిధంగా ఈయూ నుంచి మనదేశం దిగుమతి చేసుకునే 96.6% వస్తువులపై ఏవిధమైన సుంకాలుండవు.

ముఖ్యంగా మనదేశం ఎగుమతి చేసే వస్త్రాలు (12%), రెడీమేడీ గార్మెంట్స్, పాదరక్షలు, తోళ్ల ఉత్పత్తులు (17%), రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులకు (26%) ఈ సుంకాలనుంచి పూర్తి మినహాయింపు వుంటుంది. మొత్తం మీద చెప్పాలంటే మనదేశ ఎగుమతులపై 33 బిలియన్ డాలర్ల మేర సుంకాలను ఈయూ దేశాలు ఈ ఒప్పందం ద్వారా తొలగించనున్నాయి. ఈయూ దేశాలు ఎగుమతి చేసే యంత్రాలు, రసాయనాలు, ఔషధాలు, వైన్, ఆలివ్ ఆయిల్ వంటి కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులపై మనదేశం సుంకాలను గణనీయంగా తగ్గిస్తుంది. ఈ ఒప్పందం నేపథ్యంలో ఈయూ దేశాలలోని 144 ఉప-సేవారంగాలు ముఖ్యంగా ఐటీ సర్వీసుల కోసం మనదేశానికి చెందిన వృత్తి నిపుణులు ఇప్పుడు ఐరోపా దేశాలకు వెళ్లగలుగుతారు. ఈ ఒప్పందం పుణ్యమాని భారత్, ఈయూ దేశాలు ఇక ముందు యు.ఎస్. మార్కెట్‌పై అధికంగా ఆధారపడటం గణనీయంగా తగ్గుతుంది. రసాయనాలు, ఇంజినీరింగ్ రంగాల్లో మనకు మార్కెట్ మరింత అందుబాటులోకి వస్తుంది. రెండు పక్షాల మధ్య ఎటువంటి రిస్క్‌కు తావులేని వాణిజ్య భాగస్వామ్యం కొనసాగనుంది. యూరోపియన్ కంపెనీల నుంచి మనదేశంలోకి ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతాయి. "వికసిత్ భారత్-2047" విజన్‌కు అనుగుణమైన రీతిలో ఈ ఒప్పందం ఉండటం విశేషం. అయితే యూరోపియన్ కౌన్సిల్, యూరోపియన్ పార్లమెంట్‌ల ఆమోదం పొందడానికి ముందు ఈ ఒప్పందానికి సంబంధించిన చర్చల పాఠంపై న్యాయ సమీక్ష జరగాల్సి ఉంది. ఇదంతా పూర్తయి ఒప్పందం 2027లో పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈయూతో కుదిరిన ఎఫ్‌టీఏ కారణంగా మనదేశానికి వార్షికంగా 4.3 బిలియన్ యూరోలు అంటే 4.73 బిలియన్ యు.ఎస్. డాలర్ల మేర ఆర్థిక ప్రయోజనం కలుగనుంది. స్వల్పకాలం పాటు దీనివల్ల మన జీడీపీలో 0.1 నుంచి 0.3శాతం వృద్ధికి దోహదం చేయగలదు. అయితే దీర్ఘకాలంలో ఈ వృద్ధి గణనీయంగా ఉండ గలదని అంచనా. ఈ ఒప్పందం కారణంగా ఈయూ దేశాలకు మన ఎగుమతులు 41% పెరగను న్నాయి. ముఖ్యంగా శ్రామిక, ఎగుమతి ఆధారిత పరిశ్రమలు లాభపడ తాయి. రాబోయే నాలుగేళ్ల కాలంలో ఈయూ బ్యాంకులు మనదేశంలో 15 శాఖలను తెరిచేందుకు ఈ ఒప్పందం వీలు కల్పిస్తోంది. యుపీఐ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వేగంగా చెల్లింపులు జరుపు కునేందుకు అంగీకారం కుదిరింది. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ సభ్య దేశాలైన ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టైన్, నార్వే, స్విట్జర్లాండ్‌లు 2024 మార్చిలోనే ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ ఒప్పందంపై మనదేశంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చు కోవడం గమనార్హం. దీని ప్రకారం రానున్న 15 సంవత్సరాల్లో ఈ దేశాలు భారత్‌లో 100 బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులు పెడతాయి. ఈ దేశాలు 99.6% భారత్ ఉత్పత్తులపై సుంకాలు ఎత్తేయగా, 95% ఈఎఫ్‌టీఏ ఎగుమతులపై మనదేశం సుంకాలు తొలగిస్తుంది.

ట్రంప్ అహంకారానికి చెంపపెట్టు

మనదేశంపై 50% సుంకాలను విధించిన ట్రంప్ అహంకారపూరిత వైఖరికి "మదర్ ఆఫ్ ఆల్ డీల్స్" పేరుతో మనదేశం ఇచ్చిన గొప్ప సమాధానం ఇది. అంతేకాదు ఈ ఒప్పందంవల్ల ఈయూ దేశాలకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రత్యామ్నాయ మార్కెట్ అందుబాటులోకి వచ్చింది. ఫలితంగా ఇప్పటివరకు అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా కొనసాగిన యు.ఎస్. తన స్థానాన్ని కోల్పోనుంది. ఈ ఒప్పందం అమెరికా ప్రత్యామ్నాయ ప్రపంచ క్రమానికి దోహదం చేసిందనే చెప్పాలి. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న బెదిరింపు వ్యూహాలను అడ్డుకునేందుకు వివిధ దేశాలు ద్వైపాక్షిక ఒప్పందాల వైపు మొగ్గుచూపడం ఖాయం. భారత్-ఈయూల మధ్య కుదిరిన ఈ ఒప్పందం దీన్ని మరింత వేగవంతం చేయగలదు. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా ప్రభావాన్ని పరిమితం చేసే ఒక దీర్ఘకాలిక వ్యూహంగా ఈ ఎఫ్‌టీఏను పరిగణించ వచ్చు. ఈ ఒప్పందం ఫలితంగా భారత్ మార్కెట్లలో అమెరికా కంపెనీలకు ఈయూ కంపెనీలతో పోటీ తట్టుకోవడం కష్టంగా మారనుంది. ఎందుకంటే యు.ఎస్. ఉత్పత్తులపై మనదేశంలో టారిఫ్‌లు కొనసాగు తున్నాయి. ఇదే సమయంలో ఈయూ ఉత్పత్తులపై సుంకాలు ఎత్తేయడంవల్ల అవి చౌకగా లభ్యం కావడంతో అమెరికా కంపెనీలకు ఇబ్బందులు తప్పవు. మనదేశంపై 50% టారిఫ్ విధించిన ట్రంప్ అహంకారానికి మనదేశం తీర్చుకున్న ప్రతీకారం ఇది! తాను నిర్దేశించిన విధంగానే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలంటూ ఇప్పటివరకు మనదేశంపై ఒత్తిడి తీసుకొచ్చిన అమెరికా, ఇప్పుడు తానే ఒత్తిడికి గురవుతోంది. అమెరికా ఎగుమతి చేసే ఆటోమొబైల్స్, యంత్రసామగ్రి, రసాయనాలు, ఔషధాలపై టారిఫ్‌లు యథాతథంగా కొనసాగుతున్న తరుణంలో, ఇవే రంగాలకు చెందిన ఈయూ వస్తువులపై సుంకాలు లేకపోవడంతో యు.ఎస్. వస్తువులకంటే తక్కువ రేట్లకే మనదేశ మార్కెట్‌లో ఇవి లభ్యం కానున్నాయి. ఈ పోటీని తట్టుకోవడం యు.ఎస్. కంపెనీలకు చాలా కష్టం కానుంది. మన దేశ ఎగుమతులైన వస్త్రాలు, తోళ్లు, రత్నాలు, ఆభరణాలపై అమెరికా టారిఫ్‌లు విధించింది. ఈ ఒప్పందం కారణంగా ఇప్పుడు మన వ్యాపారులకు యు.ఎస్.కు ప్రత్యామ్నాయంగా ఏవిధమైన సుంకాలు లేని మార్కెట్ లభించింది. ఈ సందర్భంగా పూటకో వాణిజ్య విధానాన్ని అనుస రిస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు మనం థ్యాంక్స్ చెప్పాలి.

ఎందుకంటే కేవలం ఆయన తలతిక్క వైఖరి, మనకు-ఈయూ దేశాలకు మధ్య రెండు దశాబ్దాలుగా ఎటూ తేలకుండా నానుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఒక కొలిక్కి తెచ్చింది. ఒక చెడు మరో మంచికి దారితీస్తుందన్న సామెత మనదేశం

ఒప్పందం

విషయంలో నిజమైంది! భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందాన్ని వేగంగా కొలిక్కి తీసుకొచ్చే అంశంపై ఇప్పుడు యు.ఎస్.లో తీవ్రస్థాయి చర్చలు జరుగుతున్నాయి. లేకపోతే అంతర్జాతీయ వాణిజ్యంలో తాము ప్రాధాన్యం కోల్పోక తప్పదన్న సత్యం యు.ఎస్. విధానకర్తలకు ఇప్పుడు తెలుస్తోంది.

భారత్‌లో అధిక టారిఫ్‌లు తగ్గించాల్సిందే నంటూ పట్టుపట్టిన అమెరికా కార్ల తయారీ కంపెనీలు, ఇప్పుడు దశలవారీ సుంకాల తగ్గింపుతో తమ ప్రత్యర్థులైన ఈయూ కంపెనీల కార్లు మనదేశంలోకి ప్రవేశించనుండటంతో నోరెళ్లబెట్టాయి. కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులు ప్రధానంగా పాల ఉత్పత్తులను అనుమతించాల్సిందేనని అమెరికా పట్టుపట్టింది. కానీ ఇప్పుడు ఈ అంశం లేకుండానే ఈయూతో భారత్ ఒప్పందం కుదుర్చుకోవడం యు.ఎస్.కు మింగుడు పడటంలేదు. ఇక ముందు వాణిజ్య చర్చలో ఈ రెండు అంశాల విషయంలో భారత్‌ను ఒప్పించడం సాధ్యంకాదన్న సంగతి స్పష్టమైంది. భారత్-ఈయూ ఎఫ్‌టీఏ ఒప్పందం యు.ఎస్. జీడీపీపై కొద్ది ప్రభావం చూపినప్పటికీ, ప్రపంచ వాణిజ్య గతిశీలతను ఇది సమూలంగా మార్చివేసింది. ప్రపంచ వాణిజ్యంలో అమెరికా తన కేంద్రస్థానాన్ని కోల్పోయిందనే చెప్పాలి.

ఈయూ దేశాలకు వెసులుబాటు

ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య బ్లాక్‌ల మధ్య కుదిరిన ఈ ఎఫ్‌టీఏ నేపథ్యంలో ఇప్పటి వరకు చైనాపై అమితంగా ఆధారపడే పరిస్థితి నుంచి ఈయూ దేశాలు బయటపడతాయి. ప్రపంచ తయారీ హబ్‌గా ఉన్న చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ తమకు అత్యంత విశ్వసనీయ తయారీ భాగస్వామిగా ఈ దేశాలు పరిగణిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు "చైనా-ప్లస్ -వన్" వ్యూహాన్ని అనుసరించనున్నాయి. అంతేకాదు ఈ ఒప్పందం ఇండియా- ఈయూల మధ్య "జోన్ ఆఫ్ ట్రస్ట్" ఏర్పాటుకు కారణమవుతోంది. దీనివల్ల కృత్రిమమేధ, సెమికండక్టర్లు, హరిత సాంకేతిక పరిజ్ఞానంపై చైనా, యుఎస్‌లపై ఇప్పటి వరకు అధికంగా ఆధారపడే పరిస్థితి నుంచి బయట పడి, మనదేశంతో ఈ రంగాల్లో మరింత లోతైన సమన్వయ సహకారాలను వృద్ధి చేసుకోనున్నాయి. సుంకాలు లేకపోవడంతో చైనా కంపెనీలతో మనదేశ కంపెనీలు ఈయూ మార్కెట్‌లో పోటీపడగలవు.

ఇకముందు ఇండియన్ కంపెనీలు యూరోపియన్ సాంకేతిక ప్రమాణాలతో ఉత్పత్తులు చేయడం వల్ల, చైనా వస్తువులు మనదేశంలోకి ప్రవేశించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఈయూ కంపెనీలు రానున్న కాలంలో చైనా నుంచి తమ పెట్టుబడులను ఇండియాకు తరలించే అవకాశాలు మెరుగుపడతాయి. యూరోపియన్ ఫ్యాషన్ బ్రాండ్లు, ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పుడు చైనా ఫ్యాక్టరీలపై ఆధారపడుతున్నాయి. ఈ కంపెనీలు తమ కార్యకలా పాల్లో సింహభాగాన్ని భారత్‌కు తరలించ వచ్చు. ఇక భారత్ తయారీ రంగం యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను అప్‌గ్రేడ్ చేయడం (బ్రెజిల్స్ ఎఫెక్ట్) వల్ల, కేవలం ఈయూ దేశాలలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా చైనా తయారీ వస్తువులకు భారత్ గట్టి పోటీ ఇవ్వగలదు. ఈవిధంగా యు.ఎస్, జపాన్‌లలో చైనా మార్కెట్ ఆధిపత్యాన్ని భారత్ సవాలు చేసే అవకాశాలే అధికం. రాబోయే దశాబ్ద కాలంలో చైనాకు రావలసిన మార్కెట్, ఇండియా-ఈయూ కారిడార్‌కు తరలడం వల్ల డ్రాగన్‌కు ఆర్థిక నష్టాలు తప్పవని విశ్లేషకుల అంచనా. ఈ నేపథ్యంలో ఇండియా-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని చైనా నిశితంగా పరిశీలిస్తోంది. భారత్-ఈయూల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందం వల్ల, ఈయూ సాంకేతిక పరిజ్ఞానం భారత్‌లోకి ప్రవేశించనుంది.

వివాదాల్లో భారత్ తటస్థ వైఖరి

రష్యాకు అత్యంత ఆప్త మిత్రదేశమైన భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం వల్ల ఈయూ-రష్యాల మధ్య ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కొనసాగుతున్న విభేదాలు తగ్గుముఖం పడతాయా అన్న ప్రశ్న సహజంగానే ఉదయిస్తుంది. ప్రత్యక్షంగా ఈ ఒప్పందం ఈయూ-రష్యా సంబంధాల్లో

భారత్‌లో అధిక టారిఫ్‌లు తగ్గించాల్సిందే నంటూ పట్టుపట్టిన అమెరికా కార్ల తయారీ కంపెనీలు, ఇప్పుడు దశలవారీ సుంకాల తగ్గింపుతో తమ ప్రత్యర్థులైన ఈయూ కంపెనీల కార్లు మనదేశంలోకి ప్రవేశించ నుండటంతో నోరెళ్లబెట్టాయి. కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులు ప్రధానంగా పాల ఉత్పత్తుల ను అనుమతించాల్సిందేనని అమెరికా పట్టుపట్టింది. కానీ ఇప్పుడు ఈ అంశం లేకుండానే ఈయూతో భారత్ ఒప్పందం కుదుర్చుకోవడం యు.ఎస్.కు మింగుడు పడటంలేదు.

ఎటువంటి మార్పులు తీసుకురాకపోయినప్పటికీ, పరోక్ష ఆర్థిక లింక్ కొనసాగే అవకాశముందన్నది కొందరు విశ్లేషకుల అంచనా. భారత్ రష్యానుంచి చమురు కొనుగోలు చేయడంపై ఈయూ దేశాలతో మనకు అభిప్రాయ భేదాలున్నప్పటికీ, రష్యాతో ఆ దేశాలకున్న అంతరాలను తగ్గించడంలో ఒక సంభాషణ కర్తగా వ్యవహరించే అవకాశముంది. ఇది ఇప్పటికిప్పుడు జరిగేది కాకపోయినా, కాలగమనంలో ఇది సాధ్యం కావచ్చు. ఈయూ, రష్యాలతో మనదేశం నెరపుతున్న సన్నిహిత సంబంధాలే ఇందుకు కారణం. ఇరు పక్షాలు భారత్ ప్రత్యేక స్థానాన్ని ఇప్పటికే గుర్తించాయి. వివాదాల్లో భారత్ తటస్థ వైఖరి అనుసరించడం కూడా ఇందుకు ప్రధాన కారణం.

మూడో ఆర్థిక శక్తిగా భారత్

2028 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని మోర్గాన్ అండ్ స్టాన్లీ సంస్థ ఇప్పటికే అంచనా వేసింది. ఈయూ దేశాలతో కుదిరిన ఎఫ్‌టీఏ అమల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే మనదేశం ఈ స్థాయికి ఎదిగే అవకాశాలు మెండుగా వున్నాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ప్రపంచానికి కృత్రిమేధకు సంబంధించిన నివుణులను అందించే స్థాయిలో ఉండటంతో ప్రపంచ కుబేరులు మనదేశంలో పెట్టు బడులకు ముందుకొస్తున్నారు. ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలైన రోత్స్‌చైల్డ్ అండ్ కో, బ్లాక్‌రాక్‌లు 2025-26లో మనదేశంలో పెద్దఎత్తున పెట్టు బడులు పెట్టేందుకు రావడమే ఇందుకు ఉదాహరణ.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఫిబ్రవరి 15
మహా శివరాత్రి

శ్రీనాథ మహాకవి 'శివరాత్రి మాహాత్మ్యం' పరిశీలన

శ్రీనాథుని కావ్యాల్లో కాశీఖండం, భీమేశ్వర పురాణం, హరవిలాసం, శివరాత్రి మాహాత్మ్యం వంటి కావ్యాలు శివభక్తి పారమ్యాలు. 'శివరాత్రి మాహాత్మ్యం' కావ్యాన్ని పరిశీలించటమే ప్రస్తుత వ్యాస ముఖ్యోద్దేశ్యం.



శ్రీనాథుడు వార్ధక్య దశలో క్రీ.శ. 1440 ప్రాంతంలో ఈ కావ్యాన్ని రచించాడు. దీనికి 'సుకుమార చరిత్ర' అనే నామాంతరం ఉంది. అవసాన దశలో శ్రీశైలంసందర్శించిన శ్రీనాథుడు ఈ కావ్యాన్ని అక్కడి శాంత భిక్షావృత్తి మఠాధిపతికి మూలభృత్యుడైన 'ముమ్మడి శాంతయ్య'కు అంకితమిచ్చాడు.

శివరాత్రి మాహాత్మ్యం కావ్యానికి మూలం స్కాంద పురాణాంతర్గతమైన ఈశాన సంహిత మూలంలో 326 అనుష్టుప్పుల్లో మూడు అధ్యాయాల్లో ఉన్న ఈ కథను శ్రీనాథుడు అయిదు ఆశ్వాసాల ప్రబంధంగా రచించాడు. ఈ కథను మొదట బ్రహ్మ, విష్ణులకు శివుడే చెప్పాడు. కాని దాన్ని అన్ని పురాణాల మాదిరిగా సూతుడే నైమిశారణ్యంలో శౌనకాది మహామునులకు చెప్పినట్లు మార్చాడు.

ఈ కథలో నాయకుడు 'సుకుమారుడు' అనే బ్రాహ్మణ యువకుడు. అతడు పరమ భ్రష్టుడై కన్నకూతురితో కూడా కామకలాపాలు సాగించిన దుర్మార్గుడు. అయినా శివరాత్రి రోజున శివదర్శనంతో శివలోకం చేరుకున్నాడు. శ్రీనాథుడే రచించిన కాశీఖండంలో గుణనిధి కథ కూడా ఇటువంటిదే.

ఈ కావ్యంలోని మొదటి ఆశ్వాసం ప్రధాన ఇతివృత్తం కథా కథనానికి ప్రస్తావనాప్రాయంగా ఉంది. అయిదో ఆశ్వాసంలో శివరాత్రి మాహాత్మ్యం, శివభక్తుల లక్షణాలను వివరించాడు.

ప్రత్యేకించి రెండో అశ్వాసంలో 15,17,96,97,98 పద్యాలకు మూలాలు కాదంబరిలో ఉన్నాయి. వర్ణనలను కూడా కాదంబరి నుంచి గ్రహించాడు.

ఈ కావ్యంలో శ్రీనాథుడు భట్టబాణుని కాదంబరిలోని రసవత్తరమైన భాగాలు పెక్కింటిని స్వీకరించాడు. అందుకే పూర్వకవిస్తుతిలో శ్రీనాథుడు మొదట 'బాణునద్భుత శాస్త్ర బహుకళాపారీణు' అని ప్రశంసించాడు.

శృంగార నైషధంలోని కొన్ని వర్ణనలను రసవత్తరంగా విస్తరించి రాశాడు. అందులోని...

"వాని కలలోన కానని వనజ,
ముఖియు, వాని నూర్పున పేర్మొని మానవతయు,
వానినాత్మ భావించి వరుని గరయనప్పళంపనిసతయున్
లేదయ్యెనచట" (శృ.నైషధం 1-62)

డా॥పి.వి.సుబ్బారావు
9849177594,
విశ్రాంత అధ్యాపకుడు

అనే పద్యాన్ని రసవత్తరంగా విస్తరించి రాశాడు.

"హృదయముప్పిళ్లూరనేకాంతమున నుండి వాని
చింతింపని వనజముఖియు / నొకమారతని చూచి
యెండొక్క మరి చూడనఖిలషింపని
విద్రుమాదరయును / కలలోనవాని జక్కగ కౌగిటను
జేర్చి ముకుళితేక్షణనానిముద్దియయాను
నతని రూపంబు కుడ్యముల యందు లిఖింప
యందంబు జూడని యంగనయును / చెలుల చేతను
బ్రోది రాచిలుక చేత వాని గుణంబు విని
కుచద్వంద్వ సీమ జాద కొన పులకింపని పైదలయును
పన్నిదము వేసినను లేదు పట్టణమున'

అతని రూపురేఖావిలాసాలను చక్కగా వర్ణించాడు. కాశీఖండం గుణనిధి కథలోని పద్యాన్ని ఎట్టి మార్పు లేకుండా శివరాత్రి మాహాత్మ్యంలో యథాతథంగా స్వీకరించాడు.

"అరుణగభస్తిబింబ ముదయాద్రిపయిం బొడతేర గిన్నెలోఁ
బెరుగును వంటకంబు వడ పిండియలుం గుడువబెట్టని
ర్భర కరుణాధురీణయగు ప్రాణము ప్రాణము తల్లియున్నదే
హరహర! యెవ్వరింక కడు పారగ బెట్టెదరీప్సితాన్నముల్!!
(శివరాత్రి మాహాత్మ్యం 3-19)

కన్నతల్లి ప్రాణ సమానంగా అభిమానించి సూర్యోదయానికే తనకు ఇష్టమైన వంటకాలతో పెరుగు అన్నం తినిపించేది. ఇప్పుడు తన ఆకలి తీర్చేవారెవరు? అని ఆవేదనతో అలమటించాడు.

శివరాత్రి రోజున శివాలయంలో నైవేద్యాన్ని అపహరించేందుకు వెళ్లి దీపపు వెలుగులో అభిషేకితమైన శివలింగాన్ని దర్శించాడు. అతడు ఆలయంలో దొంగతనానికి వచ్చాడని కొట్టి చంపారు. అతడి మరణానంతరం అతడి కోసం యమభటులు, శివభటులు వచ్చారు. ఇటువంటి దుర్మార్గుడి కోసం మీరు రావటం సరైది కాదని యమ భటులు శివభటులతో వాదించారు.

అతడెంత దుర్మార్గుడైనా శివరాత్రి రోజున అభిషేకించిన శివలింగాన్ని దర్శించినందున 'పుణ్యాలోకప్రాప్తికి అర్హుడ'ని చెప్పారు. శివుడు భక్తసులభుడని, భక్తులను కరుణించి 'సులువుగా వరాలిచ్చే దైవమని' చెప్పటమే ఈ కథ ఉద్దేశ్యం. ★

యావద్భారత దేశాన్ని పులకింప చేసే మహా పర్వదినం శివరాత్రి. దాక్షాయణి అగ్ని ప్రవేశానంతరం తీవ్ర తపోనిష్ఠలో నిమగ్నమైన పరమేశ్వరుడు పెండ్లి కొడుకైన శుభతరుణం. లోకకంటకుడు వృతాసుర సంహారం తమ దంపతుల సంతతి వల్లనే సాధ్యమన్న పరమేష్టి వచనం మేరకు గౌరీకల్యాణం జరిగిన పర్వదినం. ఇది ఆధ్యాత్మిక ఔన్నత్యం చాటే పర్వదినమే కాక... దేశదేశాంతరాలలోని హిందూజాతి అఖండత్వాన్ని చాటే మహత్తర సామాజికోత్సవం.

సదాశివా! ప్రణమామ్యహమ్..

నిత్య, పక్ష, మాస శివరాత్రి అని పర్వదినాలు ఉన్నా మహాశివరాత్రికి మరింత విశిష్టత ఉందని శాస్త్రాలు చెబుతున్నాయి.'శివప్రియాతు దుపాసానార్ధ రాత్రి శివరాత్రి' (శివునికి ప్రియమైన,శివారాధనకు ఉత్కృష్టమైన రాత్రే శివరాత్రి) అని స్కంద పురాణం పేర్కొంటోంది.

'మాఘకృష్ణ చతుర్దశ్యామాదిదేవో మహానిశి
శివలింగ త్వయోద్భూతః కోటి సూర్య సమప్రభః
తత్కాలవ్యాపినీ గ్రాహ్యా శివరాత్రివ్రతేతిథిః'...

మాఘచతుర్దశి నాటి నిశిరాత్రి సమయంలో ఆదిదేవుడు శివుడు కోటి సూర్యులతో సమానమైన కాంతితో లింగ స్వరూపంగా ఆవిర్భవించాడు. నాటి నుంచి శివరాత్రి వ్రతమాచరణ ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

'శివరాత్రి మహోరాత్రం నిరాహారో జితేంద్రియః
అర్చయేద్వా యథాన్యాయం యథాబలమ పంచకః
యత్ఫలం మహాపూజాయాం వర్షమేక నిరంతరం
తత్ఫలం లభతే సద్యః శివరాత్రౌ మదర్చనాత్'...

ఇంద్రియనిగ్రహాన్ని పాటిస్తూ, శివరాత్రి నాడు ఉపవాస దీక్షతో శివలింగాన్ని పూజిస్తే.. పరమేశ్వ రుడిని ఏడాది పాటు పూజించినంత ఫలితం కలుగుతుందని ఆర్యోక్తి. ఆ రోజు ఎంతో విశిష్టమైనది కనుకనే 'జన్మానికో శివరాత్రి' అనే నానుడి పుట్టిందం టారు. ఆ ఒక్కరోజు చేసుకున్న పుణ్యమే విశేష ఫలితాలను ఇస్తుందని భావన. ఇతర రోజులలో మాటెలా ఉన్నా ఆనాడు నిరాహారులై, జాగరణతో శివయ్యను అర్చించిన వారు మోక్షార్హులవుతారనేందుకు గుణనిధి, కన్నప్ప (తిన్నడు), నత్తీరుడు, బెజ్జమమాదేవి లాంటి పాత్రలు ఎన్నో ఉదాహర ణలుగా ఉన్నాయి.

శివుడు అభిషేకప్రియుడు. అభిషేకం అంటే శివలింగంపై పాలు, నీళ్లు పోయడం అని సాధారణ భావన. 'మన మనసును యోగంతో లగ్నం చేయడమే నిజమైన అభిషేకం' అంటారు పెద్దలు. 'నీ దయతో సిద్ధించిన ఈ జన్మను చరితార్థం చేసుకునేందుకు యత్నించే దాసానుదాసుడను' అనే భావనతో తనను తాను అంకితం చేసుకోవడం, శరణగతి కోరడం. చెంబుడు శుద్ధోదాకాన్ని లింగాకృతిపై పోసి, చిడికెడు భస్మాన్ని చల్లే సామాన్యులను, మహన్యాసపూర్వక నమక చమకాదులతో ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహిం చే అసామాన్యులను శివయ్య ఏకరీతిన కరుణిస్తాడని విశ్వాసం. నిజానికి.. జ్ఞానం, విచక్షణతో ఆలోచించడమే 'అభిషేకం' అని చెబుతారు. ఆత్మను పరమాత్మతో అనుసంధానించినపుడు ఆత్మప్రక్షాళన జరుగుతుందని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు.

'పరమేశ్వరుడు భక్తుల హృదయ దీపమై వెలిగే పరంజ్యోతి.కూర్చొని ఆలపిస్తే నిలబడి వింటాడు. నిల్చుని గానం చేస్తే ఆనంద తాండవం చేస్తాడు. ఆకాశం జటాజూటంగా (హ్యోమకేశుడు), దిక్కులే వస్త్రాలై (దిక్+అంబరుడు) దిగంబరుడుగా, చంద్రుడు సిగపూవుగా, స్థిరమైన ఆనందమే స్వరూపంగా కలిగినవాడు. సామీప్య, సారూప్య, సాయుజ్యంతో శంకర కరుణకు పాత్రులు కావచ్చు' అని జగద్గురువు శంకర భగవత్పాదులు శివతత్వాన్ని కీర్తించారు.మన హృదయ పుష్పాలను శివార్పణ చేస్తే చాలు. ముక్తి కరతలామలకమవుతుందని 'శివానందలహరి'లో పేర్కొన్నారు.

ఆయన 'ఆదిభిక్షువు'వే అయినా ఐశ్వర్యప్రదాత. అందుకే 'దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ' అని వశిష్ఠ మహర్షి 'దారిద్ర్య దహన స్తుతి'లో శ్లాఘించారు. లోక శ్రేయస్సు కోసం కష్టాలను ఇష్టంగా భరించడం, ప్రమాదాలను ప్రమోదంగా స్వీకరించడం శంకర తత్వం. క్షీరసాగర మథనవేళ ఆవిర్భవించిన హాలాహలాన్ని గరళంలో నిలపడమే అందుకు ప్రథమోదహరణ. ఫాలనేత్రంలో అగ్నికీలాలు దాచిన వాడు. అయినా శాంతమూర్తి. భక్తాభీష్ట ప్రదాత. ఆయన మూడవ నేత్రం జ్ఞానానికి చిహ్నం. జ్ఞాని మోహాతీతుడు కనుకనే మన్మథుని జయించి జితేంద్రు డయ్యాడు. విషయ వాంఛలను త్యజించి అతి సామాన్య జీవితాన్ని గడిపిన మహనీయుడు. ఆయన వాహనం వృషభం నాలుగు పాదాల నడిచే ధర్మస్వ రూపం.

నిత్యం శాస్త్రోక్తంగా, మంత్ర సహితంగా శివారాధన చేయ(లే)పోయినా 'ఓం నమశ్శివాయ'అనే పంచాక్షరిని జపించినా పుణ్యమేనని పురాణాలు చెబుతున్నాయి.

'మూడు మూర్తులకును మూడు లోకములకు
మూడు కాలములకు మూలమగుచు
భేదమగుచు తుదికభేదమై యొప్పారు
బ్రహ్మమనగ నీవె ఫాలయన'.. త్రిమూర్తులకు, ముల్లోకాలకు భూతవర్తమాన భవిష్యత్ కాలాలకు ఆధారమవుతూ, వాటిలో లీనమవుతూ, చివరికి నీలోనే ఐక్యం చేసుకునే ఏకైక అణుస్వరూపుడవు ఫాలలోచనుడా/ శివుడు' అని కీర్తించాడు పోతనా మాత్యుడు. 'శివశివ శివ యనరాదా... భవభయ బాధలనణచుకోరాదా' అని త్యాగరాజ స్వామి కీర్తించారు.

డా॥ ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్



'ఆంధ్ర భాషామతల్లికి మా శక్త్యానుసారము సేవ జేయుటయు అస్మన్ మనోభావ ప్రేరితములైన గీతములను మా సోదరీమణుల ఉపయోగార్థమిచ్చుటయు...

ఈ చిన్ని గ్రంథమును ప్రచురింప మమ్ము ప్రేరేపించినది?

– ఆ గ్రంథం 'లక్ష్మీశారద గీతములు'. అంతటి సాహితీ సంగీత వేత్తలు శ్రీమతులు లక్ష్మీ, శారదలు. ఒకరు గిడుగు లక్ష్మీకాంతమ్మ, మరొకరు జొన్నలగడ్డ శారదాంబ. వారివి స్త్రీల పాటలు. పుస్తక ప్రచురణ ఇప్పటిది కాదు. రమారమి 95 ఏళ్ల నాటిది! అంటే స్వాతంత్ర్యానికి ముందరి సంగతి. బువ్వంబంతి, మనోతత్వము గీతాంశాలు అందులోని అంతర్భాగాలు. అంతా కలిపి ఇటూ అటుగా వంద పుటలు!

అంతా గ్రాంథికమే కాదు, ఎంతగానో వ్యవహార అంశాలు కూడా. వీరివే శతకాలూ సుభాషితాలు కూడా. ఇద్దరూ బహుముఖ ప్రజ్ఞావంతులు. ఫిబ్రవరిలోనే భాషాదినోత్సవం. వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి బంధువు లక్ష్మీకాంతమ్మ. ఆడపడుచు శారదాంబ. ఉభయపడుతులవీ జంట రచనలు. రచనాశైలికి మెచ్చుతునకగా ఒకటి... బువ్వంబంతి గీతిక–

సీతారాములా బువ్వమూ! రమణులారా!
మనకెంత సంతసమాయెనే!
దండిగా హల్వాపురీ, మెండైన పిండివంటల్
లడ్డూ జిలేబి వడ్డనల్, చేడెలొడ్డించిరీ!
ఒప్పైన అప్పడముల్, ఒడియమూలావడల్
వింత వింతలే కూరలూ.... వనితరో చూడూ!
సన్నబియ్యపు పాయసం సరసాన్నమూలొడ్డించే
శారదాలక్ష్మీ నుతుడౌ... సీతాతో గూడి ఆరగించుమా బువ్వమూ!

అది 1903, ఆ తేదీ ఫిబ్రవరి 2. ఊరు రాజమహేంద్రి. అక్కడే వక్కలంక వారింట లక్ష్మీకాంతమ్మ జననం. భర్త అందించిన ఉత్సాహ ప్రోత్సాహాలతో భాషా సాహిత్య రంగాన ఎంతో ముందడుగు వేశారు. సంగీతపరంగానూ పేరు గడించారు.

సారస్వత రచనలు సాగించిన తొలి రోజుల్లోనే, శారదాంబతో కలం జోడీ ఏర్పడి ముమ్మరంగా కొనసాగింది.

శతక రామాయణం, రామచంద్ర శతకం, తిరుపతి వేంకటేశ్వర శతకం, మరెన్నో శతకాల పరంపర ఇద్దరి నుంచీ వెలువడటమే విశేషం.

ఆరోగ్య సామ్రాజ్యం, లేఖదూత, తదితరాలు కూడా.

ఇరువురి పద్యరత్నావళీ ఆనాడే ఎందరెందరినో ఆకట్టుకుంది. అయినా ఎంతగానో వినమ్రత. అది ఎలా ఉండేదంటే –

భాషా ప్రౌఢిమెకింతలేదు, ఘనమౌ భావంబులున్ లేవు, య
న్వేషింపన్ కడుప్రజ్ఞ లేదు, వినుమీ వేషంబు, నీ సారభో!
ధ్వానంబున్ కడు ప్రజ్వరిల్ల మది నావేశింప పద్యంబులన్!
భాషింపన్, మదినిచ్ఛగల్గి, లిఖియింపన్ జాలితిన్ భారతీ!

అనేంతగా, ఇద్దరూ చదువుల తల్లి అనుగ్రహప్రాప్తిని పొందినవారే. జాతీయతను మిళితంచేసిన వేరొక రచనలో....

'మాతా, భరతమాతా! గొనుమా జోహారూ!
శాంతిస్మితవదనోజ్వల విలసిత శశిర భూషితయా తల్లీ!
చారు శారదా చంద్రికా ద్యుతులతో
నీరద శ్యామాప్రభ రుచిర దీప్తులతో
రంగద భంగతరంగ సమన్విత
తరళ తరంగిణీయుతమౌ మాతా!....' అంటూ కొనసాగుతుందా గీతిక.

ముద్దు పాట పేరిట 'మాతృప్రేమ'ను ఆవిష్కరిస్తూ –

'నీ ముఖమే నా కన్నుల విందు
సర్వచింతలకెల్ల అది మందు
సంతసములకెల్ల పసందు
సకల సౌఖ్యములెల్ల నేగందు!' అనే చరణ విన్యాసం కనబరిచారు.

చిట్టివేళ్లు, ముద్దుగోళ్లు, నా తల్లి కాళ్లు అంటూ అమ్మ వాత్సల్యాన్ని అక్షరాల్లో ఒదిగేలా చేశారు కవయిత్రి ద్వయం. వారే వర్ణించినట్లు – ఆ ప్రేమానుబంధం పనస తొనలకన్న, ద్రాక్షఫలముకన్న, ఇక్షురసము కన్న, జుంటి తేనెకన్న మిన్న. ప్రత్యక్షర సత్యం.

వీరి కవితకు అభివందనం 1931లో అందింది.
సరస కవిత్వ తత్వరస సాగర పారగ భవ్యభారతీ
గురుతర సత్ప్రపాకలిత కోమలభావ విశేష శేముషీ!

అంటూ ప్రశంసలంద చేశారు పెద్దలు.

అప్పట్లో ఆ గోదావరీ ప్రాంత విద్యాశాఖ అధికారి రామమూర్తి.

'సరస గీతాది సాహితీ సహిత లార!
చిత్త సామ్రాజ్య వైభవ శ్రేయలార
లక్ష్మీ శారదలారా! శ్రీ లలితలార
నిత్య సౌభాగ్యమగు మీకు నెలతలార!'

అని ఉమ్మడిగా ఆశీర్వదించిన సందర్భమది.

రమాపతి, శారదాపతి శతక రచనలు కూడా ఆ ఇద్దరు మహిళలవే. 'సోదరీమణులారా' అని సంబోధించిన ఇరువురు కవయిత్రులూ తమ రచనలను ప్రేమ ప్రసూనాలుగా వర్ణించుకున్నారు. శారదాపతీ! అని ప్రస్తుతించిన శారదాంబ తనదైన పద్యచాతురితో చదువరులను అలరించారు.

చాటు పద్యాలపరంగానూ ఆరితేరారిద్దరూ! అదేవిధంగా పుష్పలతా వన వర్ణనతో పాఠకులను మురిపించారు. అక్షరాలను కదం తొక్కించారనేందుకు వేరొక నిదర్శనం:



కళలు

మంద మలయానిలానంద మందసంబు
సుందరోద్యాన వాటికా బంధురంబు
శాంతిరాగాది లక్షణ సంయుతంబు
మహిత వనరాజమిందిరా మందిరంబు!

ఇంతేకాక – చంద్ర, కాసార, వృక్ష, వాన వర్ణనలూ చేశారు వారు.

అలనాడు సమాజంలో వ్యాపించిన దురాచారాలపైనా కలం దూశారు. 'లక్ష్మీ శారదా కుమారీ నీతి' ద్వారా హితబోధలందించారు. నిత్య జీవితంలోని సమస్యల తీవ్రతనే రచనాంశాలుగా ఎంచుకున్నారు.

కీలక విషయం : లక్ష్మీకాంతమ్మ శైలిలో తేట తెలుగు, శారదాంబ రచనల్లో సంస్కృత పద సంపద అధికంగా ఉండటం. 'లేఖదూత' గురించి ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఉద్యోగరీత్యా దూరంగా ఉన్న భర్తకు, భార్యకు నడుమ సాగిన ఉత్తర రచనలే ఇతివృత్తం. లక్ష్మీకాంతమ్మ భర్త వెంకట రామమూర్తి. విద్యాశాఖాధికారి ఆయన. 'భవ్యభారతీ, విశేష శేముషీ' అని ఆమెను అక్షర పూర్వకంగా ప్రశంసించిందీ ఆయనే! పరస్పర ప్రోత్సాహమే కదా భర్తకైనా, భార్యకైనా శుభాశీస్సు!

కన్నీరు – పేరిట ఉన్నదే లక్ష్మీకాంతమ్మ అముద్రిత రచన.
శారదాంబది అనంత జాతీయతా భావన.
ఘనతరమైన ఈ భరతఖండమునన్ జననంబొసంగి నా
తనువు తరింప తీర్థ సముదాయములన్ భ్రమణం బొసంగి నీ
చనువు నొసంగి నన్ను సరసంబగు వాక్కుల ధన్యజేసితో
యనఘ! త్వదీయ దివ్య సదయాశ్రమ మిచ్చితి శారదాపతీ!

అంటూ స్తుతి చేశారు. భక్తి తత్పరతను అక్షరాక్షరానా కనబరిచారు.

భర్తను ఆమె త్యాగమూర్తి, సుశీలమూర్తి, స్థైర్యమూర్తి, శాంతమూర్తిగా కొనియాడి 'సత్యనియమానువర్తి'గా శ్లాఘించారు. మహేశ్వరికి తరుణుల పాలవెల్లి, నిజదాసజనంబుల కల్పవల్లి, భాగ్యములిచ్చు కృపామతల్లి అంటూ కుసుమాంజలి సమర్పించారు. 'నీ చరణము లెల్ల వేళల మనసారగ, కొల్తు, సుభాగ్యమిచ్చి మద్వరుని, గుణాల వాలుని శుభాంగుని గావుము' అంటూ చేతులు జోడించి అభ్యర్థించారు. ఆ పద్యాలన్నీ పతిభక్తి శీర్షికన వెలువడటం ఆమె నిజ జీవిత ప్రాభవానికి సూచిక.

జొన్నలగడ్డ శారదాంబ భర్త సత్యనారాయణమూర్తి. రచయితగా, న్యాయవాదిగా సుప్రసిద్ధులు. పలు నవలలు, నాటకాల రచన ద్వారా చదువరుల ఆదరాభిమానాలను చూరగొన్నారు. విహారి అనే కలంపేరుతో అనేకానేక సాహితీ ప్రక్రియలను వెలువరించారు. శ్యామల, నూర్జహాన్ అనేవి తన విఖ్యాత రచనలు. యాత్రా సాహిత్యం మీద ఎక్కువ మక్కువ పెంచిందీ ఆయననే ఆమె పలు సందర్భాల్లో కృతజ్ఞతలందించారు.

శారదాంబ వచన రచనలోనూ మేటి. అనువాద రంగానికి సంబంధించి, భర్త నుంచి మెళకువలను పుణికిపుచ్చుకున్నారు. చేదోడువాదోడుగా నిలిచారు.

లలిత సంగీత ప్రాచుర్యానికి ఇద్దరు నారీమణులూ (లక్ష్మీకాంతమ్మ, శారదాంబ) తమ జీవితాలను అంకితం చేశారు.

అంబ మంగళహారతికి ఇలా సారస్వతాన్ని జోడించారు వారు.

మంగళంబులందుకొనుమూ సంగీతలోల ప్రియా!
సుందరాంగుల మందారామా అందరికీ ఆధారమా!
ఇందుధర సుందరీ, ఇదే అందుమా నా హారతీ!
నీరద శ్యామాంగీ! లక్ష్మీ శారదలను బ్రోవుమా
వారిజాక్షి వందనమిదే! అంది శుభము గూర్చుమా!

ఈ పదాబంధాలన్నింటినీ పరిశీలించినపుడు, ఉభయుల సారస్వత శక్తి, సంగీత అనురక్తి ప్రస్ఫుటమవుతుంది.

రాజరాజేశ్వరీ దండకానికి సంబంధించి:

'మహామయీ! సౌభాగ్యముల్ గూర్చి, సత్యంబు చేకూర్చి, ధైర్యంబు మాకిచ్చి, శాంతితేజంబులున్ నిత్య సంతోషముల్ గూర్చుమో తల్లీ' అంటూనే– దివ్య తేజోమణీ, కీర్తి విస్తారిణీ, జ్ఞాన సంధాయనీ అని పద్యకవి తాపసూనాలతో అర్చించారు దేవిని.

తమ గీతములు స్వానుభవ మనోభావ జనకములని మొదట్లోనే ప్రకటించారీ జంట కవయిత్రులు. గీతాలను ఆలాపించేందుకు అనువైన వరసలనూ, చాలా భాగం స్వరాలనూ పుస్తకంలోనే సమకూర్చారు.

పద్మినీ ద్యుమణుల బాంధవ్య గరిమంబు
నిందుకైరవముల పొందు నెమ్మి
సురధునీ సుమనుల చోద్యంపు నెయ్యంబు
జ్ఞాన మానసిక ప్రశస్త మైత్రి
సుమ సౌరభంబుల సొంపైన మిత్రత
కుముదేశు కౌముదీ కూర్మిపేర్మి....

అన్నట్లు ఇద్దరు వనితా సాహితీ వేత్తల / సంగీత విద్వన్మణుల జంట కావ్యాలు ఆ రోజుల్లో పాఠక శ్రోతల మనోమందిరాలను దేదీప్యమానంగా తీర్చిదిద్దాయి. ఇరువురి కలాలూ గళాలూ కలగలిసి సమాజ జీవితంలో లలితత్వాన్ని పెంచి పోషించాయి. ఎంతైనా విశేషం!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



జానపద గీతి

'మె'ల్లగా సాగు ఎత్తైన వరిగడ్డి బండిపై పండుకొని గొంతులిచ్చెడి యువకుడు, చెరువు నీటనీదు బత్తెపై సవారు చేయు గోపబాలుడు, గుడ్డ యూయల కట్టి బిడ్డ నూపు తల్లి, కపిలపై నధిష్ఠించి వాలు వెంబడి దిగు తోటమాలి, ఏకాకిగా నేతాము దొక్కు రైతు, అల్ల గల పాటలు తొలిసారికే పరిణతములుగా రాజాలవు. ఎన్నిమారులో తిరిగి తిరిగి రూపు దిద్దుకున్న పాట మాత్రమే సహజముగా జానపదులలో ప్రవేశింపగలదు.' 'యానాదీస్' అన్న తన గ్రంథంలో వెన్నెలకంటి రాఘవయ్య రాసిన మాటలివి. తెలుగు వారైన యానాదుల గురించీ, వారి వాఙ్మయ సారస్వతాలను గురించీ ఆయన చేసిన అందమైన వ్యాఖ్యానిమిది (పేజీ 418-420). పతంగి భైరయ్య అనే యానాది పాడిన చెంచులక్ష్మి నాటకంలోని చెంచిత-నరసింహస్వామి సంవాదం కూడా అందులో పొందుపరిచారు.

ఆదిమ మానవుడు ప్రకృతిలోని లయాన్వితమైన శబ్దానికి అనుకరణగా తన గొంతు విప్పి రాగ మాలపించినప్పుడు.. ఆ రాగంలో ఇమిడే పదాలను పొదగ నేర్చినప్పుడు.. ఆనందం పొందినా, ఆవేదన చెందినా ఆ ఆదేశాన్ని తనకు తెలిసిన భాషలో భావయుక్తంగా పాడ నేర్చినప్పుడు జానపద కవిత ఆవిర్భవించింది. ప్రతీ జాతి కవితా సంపదకు జానపద కవిత మూలకందం. అందుకే 'జానపద గీతిక జాతి జీవనాళిక' అన్నారు పెద్దలు. మహనీయ చరిత్రకారుడు మల్లంపల్లి సోమశేఖరశర్మ వంటి పండితులు కూడా చేతులెత్తి నమస్కరించిన ఆ వాఙ్మయం శిష్ట వాఙ్మయ భిన్నమని కూడా చెప్ప వచ్చును.

అపారమైన కవితా సంపద కలిగిన తెలుగుజాతికి అతి ప్రాచీనమూ అజ్ఞాత కర్తృత్వమూ ఐన జానపద కవితా ఖనులు అనేకం. విద్వాంసులైన కొందరు ఈ గనులను తొలిచి బంగారు కణికల వంటి జానపద గేయాలను సాహితీ లోకానికి అందించారు. పండిత పామర జనరంజకమైన జానపదుల పాటలను ఏర్చి అక్షరాకృతిలో కూర్చిపెట్టారు. జానపద సాహిత్యం గురించి కృషి చేసిన పండితులు చైల్డ్, హెండర్‌సన్, సీగర్, లామ్సన్, గమ్మేర్, మిల్లర్, గ్రిమ్ వంటివారు, మన దేశం కృషి చేసిన టెంపుల్, గోవర్, ఎల్విన్‌కూల్డే, బోయల్, హెమెండార్ఫ్, మున్నగు పాశ్చాత్యులు, దేవేంద్ర సత్యార్థి వంటి భారతీయులు ఫోక్‌లోర్, పోక్‌సాంగ్ శబ్దాలనే వాడారు.

జీవితం, ప్రధానంగా గ్రామీణ జీవితం జానపద గేయాల పంక్తులలో నదీమతల్లిలా సాగిపోతూ ఉంటుంది. అదికూడా సంప్రదాయాలను, సంస్కృతిని ఆవిష్కరిస్తూ ఉంటుంది. ఈ పాట చూడండి!

బాలికలు పువ్వులు ఏరడం, మాలలు గుచ్చడం, వంటి దైవభక్తి పరాయణత ఈ గేయంలో ద్యోతకమవుతాయి.

"ప్రొద్దున్నె ప్రొద్దున్నె లేద్దామా!
అందుగల పువ్వులు కోద్దామా!
కోసినవి రాశులుగా పోద్దామా!
సాలింటి కాడ సన్నదారము తెద్దామా!
దాసరింటి కాడ సన్ననూది కొందామా!
అన్నిటిని దండలుగ గుచ్చుదామా!
దేవుడి గుళ్లోకి పోదామా!

కిరకిర తలుపులు తీద్దామా!
దేవుడు మెడలో వేద్దామా!"

కవిత్వం రెండు ప్రధాన స్రవంతులుగా విడదీయ వచ్చును. మొదటిది చేతనాకృతము. రెండవది అందుకు భిన్నమైనది. మొదటిది భావకుడైన కళాకారుని ప్రయత్నంతో తీర్చదిద్దినది. రెండవది పామరుడైన జానపదుని సృష్టి. అప్రయత్నంగా గొంతు నుండి ఉరికి తనకు తానే రూపుదిద్దుకొనేది. ఒక్కమాటలో - జానపదులు పాడుకొనేవి జానపద గేయాలు. జానపదులంటే పల్లెపట్టున ప్రశాంత జీవనం సాగించేవారు. ఈ పల్లెటూరి పాటలలో ఏముందని పెదవి విరిస్తే మన బాల్యం మనం మరచినట్లే. ఈ గేయాల మాధుర్యం అనుభవించి తీరాలి. అది ఎలాంటిదంటేనట- చెట్టు మీదనే మాగబండిన సీతాఫలము రుచినీ, గ్రీష్మతాపంతో ఎండి బీటలు వారిన పుడమితల్లి తొలకరి నాడు జలదరించునప్పటి సువాసననూ, కొండ కోనలందుపుట్టి ఎత్తులెక్కి పల్లాల వెంట పారి పల్లెటూళ్ల ప్రక్క ప్రక్కగా గలగల పరుగులెత్తే సెలయేటి నాదం, నడి యెడారిలో వలవలమని విరిసెడి పండు వెన్నెల సలువ- ఇన్నిటిని ఒకచోట కుప్పపోస్తే జానవద గేయమవు తుందంటారు. ఒక్కొక్క జానపద గేయం ఒక్కొక్క రసగుళిక. ఈ రసాస్వాదనకు సహృదయముతో పాటు సానుభూతి కూడా మిక్కిలి అవసరం.

ఇప్పుడొక గేయం చూద్దాం! ఇది దశావతారాలు క్రమాన్ని వర్ణించింది.

మరు జనమక మమ్మేలు మత్స్యావతార
గురుతుగా కృపజూడు కూర్మావతార
వరదుడవు కావయ్య వరాహావతార
సిరులు కరుణించు నరసింహావతార
వక్షమున సిరిగల్గు వామనావతార
రక్షించు మము పరశురామావతార
రాక్షసాంతక రఘురామావతార
పక్షి వాహన బలభద్రావతార
బ్రోవ నేర్చిన యట్టి బుద్ధావతారా
కావవే మము వేడ్క కలికావతారా
భాషావతి స్తోత్ర భానుప్రకాశా
శేషాచలాధీశ శ్రీవేంకటేశా!

ఏ తల్లీ తన కుమారుని కంట నీరును సహించ లేదు. 'ఏడవకు ఏడవకు వెట్టి అబ్బాయి- ఏడిస్తే నీ కండ్లు నీలాలు గారు' అని హృదయ తాపాన్ని వెలార్చు తుందామె. 'తన పాపకు అంగరక్ష. ఆది రక్ష, దివ్య రక్ష, దీపరక్ష. చిన్ని నా అబ్బాయికి శ్రీరామరక్ష' అని

క-జాతి జీవనాళిక

వేడుకొంటుంది. ఇతర బాలురకన్న తన కుమారుడే గొప్పవాడని, మంచివాడని తల్లి గాఢ నమ్మకం.

బాలికల ఆటలలో వినపడే జానపద గేయాల పాదులు ఎన్నో! 'చెమ్మ చెక్క' అంత ప్రసిద్ధిగన్నది, 'ఒప్పుల కుప్పా, ఒయ్యారి భామా', 'కాళ్లా గజ్జ కంకాలమ్మ', 'చేతి వెన్నముద్ద', 'తారంగం, తారంగం', 'చందమామ రావే', 'తప్పట్లోయ్, తాళాలోయ్'.. చెప్పుకుంటూపోతే ఎన్నో.

పంక్తులలో కొంచెం పల్లెల వాసన కొట్టినంత మాత్రం అది జానపద గేయం అనిపించుకోదు. ఆ సాహిత్యానికి కొన్ని లక్షణాలు ఉన్నాయి. 1. అజ్ఞాత కర్తృత్వము 2. స్థిరరూప రాహిత్యము 3. రచనా కాలం తెలియదు 4. మౌఖిక ప్రచారం 5. ఆకృతక శైలి 6.గేయత్వం 7. ఆశురచన 8. పునరావృత్తి (పల్లవి వంటిది) 9. జనసామాన్య పరిచిత వస్తువు. ప్రతీ జానపద గేయానికీ ఈ లక్షణాలన్నీ ఉండాల్సిన అవసరం లేదు. కానీ సార్వజనీనతలుంటే చాలు.

శిష్ట,, జానపద సాహిత్యాల లక్షణాలు వేరైనా, ప్రయోజనం ఒక్కటే. శిష్టుల రచనలు చదువరులైన కొద్దిమందికి మాత్రం పరిమితం. జానపద సాహిత్యం నూటికి తొంబదియైదు మందిని కదిలిస్తుంది. ఉపకరిస్తుంది. జానపద గేయాల విశిష్టత- వీటికి మన నిత్య జీవితాన్ని అల్లుకునే శక్తి ఎక్కువ. వెక్కిరించే పాటలు, ఆరోగ్యం గురించి హెచ్చరించేవి, పండుగ లను వర్ణించేవి, అలంకరణ ఇంకా ఎన్నో.. కాదేదీ వీటి ఇతివృత్తానికి అనర్హం.

తిండిపోతుల గురించి ఓ పాట ఉంది. అదే- తంజావూరు సత్రము బాపతు. కోస్తాలో సుమారుగా ఇలాంటి పాటే ఉంది, ***'నీళ్లు తోడర శివ - ఒళ్లు వంగదు అవ్వ'***. కన్నడంలోనూ వినిపిస్తుంది, ***'నీరు తారో మల్ల బావి గెబిద్దే నల్ల... ఊటకే బారో మల్లి- తయారిద్దే నల్లి'*** అనే పాట అది. ***'నీళ్లకు బోర తిమ్మ / నిద్దరొస్తాదమ్మ/ కట్టెలు తేరా తిమ్మ / కడుపు నస్తాదమ్మ / నట్టుకు (గడ్డి పీకడానికి) బోర తిమ్మా / నడుము నస్తాదమ్మ / పిన్నె (గిన్నె) తీసుకోరా తిమ్మ /ఇంతే చాలు మాయమ్మ / చేనికి బోర తిమ్మ / చిసుకులాస్తాయమ్మ / ఇంట్లో పండుకోర తిమ్మ / ఇంతే చాలు మాయమ్మ.'*** ఎంత హాస్యం, ఎంత వెక్కిరింత!

ఆడదానికి అయిదొవతనం ముఖ్యం. దానికి గుర్తే పసుపు కుంకుమలు, వాటి గొప్పదనం తెలిపే పాట-

'నీలమ్మ నీ మగడు నిన్నేలడమ్మ / ఏలకుంటే మానె ఎదురుంటె చాలు /సాకకుంటె మానె సల్లగుంటె చాలు / కంసాలి వారి మట్టెలు కాలి నుంటె చాలు/ సెట్టి గారి గాజులు సేత నున్న చాలు/ పరమేశు డిచ్చిన పసుపు కుంకుమలు నొష్ట కుంకుమలంటె యిష్టాలు దీరు / పసుపు ఒంటి నుంటె భయమేమి నాకు!'

జానపద గేయాల మీద చరిత్ర ముద్ర కూడా స్పష్టం. శ్రీకృష్ణదేవరాయల కాలానికి చెందిన ఒక గేయం ఉంది. అందులో రెండు చరణాలు మాత్రమే మనకు పరిచయం. వీటిని ప్రతాపరెడ్డి వెలుగులోకి తెచ్చారు.

"కొండవీడు మనదేరా కొండపల్లి మనదేరా
కాదని వాడుకు (ఎవడైనా) వస్తే కటకం దాక మనదేరా!"

పూర్వం రాజులు జైత్రయాత్రకు బయలుదేరే టప్పుడు 'ఉపశ్రుతి' శకునం చూసుకొనేవారు. దేవరాయలు కటకంపై దండెత్తడానికి పూర్వం తిమ్మరుసు ఒక చాకివాని ఇంటి పైనించి పొంచి చూస్తున్నాడట. ఆ ఇంట ఆ రజకుడు తన కొడుకును వారించేందుకు ఈ వీర గీతం ఆలపించాడట. అది శుభశకునంగా భావించి తిమ్మరుసు రాయలకు చెప్పాడట. ఆపై జైత్రయాత్రకు సేన బయలుదేరిందని కథ. ఇది రాయలసీమలో పుట్టిన గేయం.

18వ శతాబ్ది ప్రారంభంలో అటు ఓరుగల్లు నుండి ఇటు గోల్కొండ వరకున్న భాగమంతా వినిపించిన ఒక పాలెగాని చారిత్రక గాథ 'సర్వాయి పాపని కథ'. ఆంధ్ర జానపద గేయాలను సేకరించ డానికి పూనుకున్న జె.ఎ. బోయలే సేకరించిన ప్రథమ గేయమిదే.

వస్తాడె తాను సర్వాయి పాపడు / తల్లి కొలువుకు వడిగా వెళ్లేను / తల్లికి దండముగా నిలిచేను / యేరకట్టి వ్యవసాయము అమ్మ / ఎంగిలి ముంత ఎత్తలేను / కొట్టుడును గోల్కొండ పట్టణము / డిల్లీకి మోజురు నేడును / మూడు గడియల బందరు కొట్టుడును / మూల కోట కందనూరు సూచి / బంగారు కడియాలు పెట్టుడును / మనకంతా బంట్రోతు తన మేలు మన కులకాయి మానవద్దురా సర్వాయి పాప... ఇలా నడుస్తుంది.

భాగవత సంబంధ గాథలలో శ్రీకృష్ణుని పేరుతో శృంగార సాహిత్యం వృద్ధి చెందింది. దాని చుట్టూ సున్నిత హాస్యం ఉంది. రుక్మిణీ దేవి సీమంతం అనే పాటలో, శ్రీకృష్ణుడు సత్యభామతో తాను అక్రూరుని ఇంటికి భోజనానికి వెళుతున్నానని బొంకి రుక్మిణి ఇంటికి వెళ్లాడు. ఇది తెలిసిన సత్యభామ కృష్ణుని ఎగతాళి చేస్తుంది.

"ఈశ్వర భృంగి సంవాదము" పాటలలో శివుని తలపైనున్న పడతిని జూచి పార్వతి ఆరా తీస్తుంది. అంత శివుడు, 'నిండు వేసవి కాలమున జల ముండునో లేకుండునోయని దండిగా నది దెచ్చి జడలో దాచియుంచినాను గాని ఎరుగనే పార్వతి యెరుగనె" అని అంటాడు.

మృదువైన, సభ్యమైన హాస్యమే స్త్రీల పాటలలో ఉంటుంది. ఇట్టి హాస్యం జానపదుల నిత్య జీవితాన్ని సుఖమయం చేయడానికి దోహదపడుతుంది. జీవితంలోని స్తబ్ధతను పోగొట్టి ఉల్లాసం చేకూర్చ గలుగుతుంది. ఈ జానపద సాహిత్యంపై ఎంతో పరిశోధన జరిగింది. ఇంకా జరగాలి.

మూలం:

బిరుదురాజు రామరాజు : (1) త్రివేణి పేజి.3,31 సంపాదకీయం, (2) తెలుగుజానపద గేయ సాహిత్యం / బిరుదురాజు రామరాజు

డా. కొశింశెట్టి సీత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

అజిత్ మరణంతో శరద్‌కు రాజకీయ సమాధి?

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ దాదా పవార్ మరణించారు. అదొక విషాదం. అయన ఆకస్మిక మృతి, రాష్ట్ర రాజకీయాలను కొత్త మలుపు తిప్పింది. కొత్త లెక్కలు, కొత్త సమీకరణలను తెరమీదకు తెచ్చింది. ముఖ్యంగా, ఉభయ ఎన్సీపీల పునఃవిలీనం పై గత కొంత కాలంగా మీడియాలో జరుగుతున్న చర్చకు చుక్క పెట్టింది. ముఖ్యంగా, విలీనం ద్వారా, పార్టీ ఉనికిని, కుటుంబంలో తమ పెద్దరికాన్ని నిలుపుకోవాలని, కలలు కన్న, ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్ పవార్ ఆశలను ఆవిరి చేసింది.

మహారాష్ట్రలో మరో విమాన ప్రమాదం జరిగింది. మరో ముఖ్యనేత ప్రాణాలు కోల్పోయారు. ఒకటికి ఆరుమార్లు (వేర్వేరు కూటమి ప్రభుత్వాల్లో) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యలు నిర్వహించిన, జాతీయ వాద కాంగ్రెస్ (ఎన్సీపీ) అధినేత, అజిత్ దాదా పవార్ జనవరి 27న విమాన ప్రమాదంలో కన్నుమూశారు.

ముంబై నుంచి సొంత నియోజక వర్గం బారామతి బయలుదేరిన అజిత్ సొంత గడ్డపై కాలు పెట్టకుండానే కన్నుమూశారు.ఆయన ప్రయాణి స్తున్న ప్రత్యేక విమానం బారామతి విమానాశ్రయం రన్ వే' పై ల్యాండ్ అవుతున్న సమయంలో ప్రమాదం సంభవించింది. అజిత్ పవార్', విమానంలో ఉన్న పైలట్, సిబ్బంది ప్రాణాలు వదిలారు. దీనిని రాజకీయాలను ఎంతగానో ప్రభావితం చేసే విషాద సంఘటనగానో పేర్కొంటున్నారు.

నిజమే. మన దేశంలోనే కాదు, దినదిన ప్రవర్ధ మానంగా దిగజారి, అన్ని విధాలా అదుపుతప్పిపోతున్న అగ్రరాజ్యం అమెరికా సహా ప్రపంచ దేశాలన్నిటా గగనతల (విమాన, హెలికాప్టర్) ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయి. ప్రముఖులు చనిపోతూనే ఉన్నారు.

మన దేశం విషయాన్నే తీసుకుంటే, లోక్‌సభ అప్పటి స్పీకర్ జీఎంసీ బాలయోగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని, అరుణాచల్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ... ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ, కేంద్ర మాజీ మంత్రి మాధవరావ్ సింధియా, ఓపీ జిందాల్ ఇలా ఇంకా అనేక మంది రాజకీయ, వ్యాపార ప్రముఖులు, బిపిన్ రావత్ వంటి సైన్యాధికారులు, ఇతర ప్రముఖులు గగనతల ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు.

రాజకీయ ప్రభావం

అజిత్ పవార్, అకాల మరణం, మహారాష్ట్ర రాజకీయాలను, ఎలా ప్రభావితం చేస్తుంది? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా ఉంది. అలాగే, పవార్' ఫ్యామిలీ పాలిటిక్స్'ను ఏ విధంగా ప్రభావితం చేస్తుంది? ముఖ్యంగా ఉభయ ఎన్సీపీల విలీనంపై, ఎన్సీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రస్తుత ఎన్సీపీ ఎస్పీ వర్గం నేత శరద్ పవార్ కన్నకలలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయి? అనేది ఆసక్తి కరంగా మారింది. అజిత్ దాదా మరణం మొదలు, ఆయన సతీమణి సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం వరకు చకచకా చోటు చేసుకున్న పరిణామాలను గమనిస్తే దాదా మరణం సృష్టించిన రాజకీయ ప్రకంపనాలకు అద్దం పడుతోంది.

ముఖ్యంగా, ఉభయ ఎన్సీపీల విలీనం విషయంగా సాగుతున్న చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అజిత్ పవార్ మరణాన్ని అడ్డుపెట్టుకుని, ఉభయ ఎన్సీపీల విలీనం ముసుగులో శరద్ పవార్ తమ ఉనికిని కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నాలను, అందుకు ప్రతిగా, పవార్ పాచికలు తెలిసిన ఎన్సీపీ సీనియర్ నాయకులు వేగంగా తీసుకున్న నిర్ణయాలను గమనిస్తే, పవార్ పాచికలు పారే అవకాశాలు దాదాపు లేవని అంటున్నారు. ఆ విషయాన్ని శరద్‌పవార్ స్వయంగా పేర్కొన్నారు. విలీనం విషయంగా గత నాలుగు నెలలుగా నడుస్తున్న చర్చలకు, అజిత్ దాదా మరణంతో చుక్క పెట్టినట్లేనని పవార్ పేర్కొన్నారు. అదే సమయంలో, శరద్ పవార్ వర్గం నాయకులు ఫిబ్రవరి 12న విలీనం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని చెప్పడం విశేషం. అయితే, శరద్ పవార్ ఎత్తులు జిత్తులు తెలిసిన ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కరే వంటి ఎన్సీపీ సీనియర్ నాయకులు చకా చకా పావులు కదిపారు. ఎన్సీపీ శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేసి అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ సభ్యురాలు, సునేత్రా పవార్. ఎన్సీపీ శాసనసభ పక్ష నాయకురాలుగా ఎన్నుకున్నారు. ఆ వెంటనే ఆమె ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవిస్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. శాఖల కేటాయింపు జరిగింది.

ఎన్సీపీల విలీనం కథ ఇక్కడితో, ముగిసినట్లేనా? అంటే కాదు, అనే మాటే వినిపిస్తోంది. ముందు ముందు మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఇంకాస్త మారిపోతుందని అంటున్నారు. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన శరద్ పవార్ రాజకీయ చరిత్ర ముగింపు దశకు చేరుకున్న ప్రస్తుత పరిస్థితులలో పవార్, తమ మనుగడను కాపాడు కునేందుకు విలీనం ప్రయత్నాలు కొనసాగిస్తారని విశ్లేషకులు అంటున్నారు. ఇటు రాజకీయంగా ఉనికిని, అటు కుటుంబంలో పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలంటే, మరాఠాయోధుని ముందు ఉభయ ఎన్సీపీల విలీనం వినా, మరో మార్గం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో మరిన్ని మార్పులు తప్పవని అంటున్నారు.

ముఖచిత్రంలో మార్పులు

నిజానికి, అటు శివసేన, ఇటు ఎన్సీపీలలో సంభవించిన చీలికల నేపథ్యంగా గత మూడు నాలుగు సంవత్సరాలుగా, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, అవిభక్త శివసేన అధినేత, ఉద్దవ్‌ఠాక్రే అధికార దాహంతో, పార్టీ మూల సిద్ధాంతాన్ని వదిలి, హస్తం పార్టీతో చేతులు కలిపి, మూడునాళ్ల ముచ్చటగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టినప్పటి నుంచి, మహారాష్ట్ర రాజకీయాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ఈ క్రమంలోని పరిణామాలు, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఇప్పటికే మార్చివేశాయి.

మరీ ముఖ్యంగా, 2024 అసెంబ్లీ ఎన్నికలతో మూడు పార్టీల మహా వికాస్ కూటమి ఘన ఓటమితో మహా ముఖచిత్రమే మారిపోయింది. బీజేపీ సారథ్యం లోని, మహాయుతి కూటమికి ప్రజలు బ్రహ్మరథం

పట్టారు. మొత్తం 288 స్థానాలున్న అసెంబ్లీలో మహాయుతి' కూటమి 233 స్థానాలలో విజయకేతనం ఎగరేసి, చరిత్ర సృష్టించింది. మరో వంక, కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్ పవార్) పార్టీల మహా వికాస్ అఘాడి (ఏమ్వీఎ) 51 సీట్లకే పరిమితం అయింది. అందులోనూ శరత్ పవార్', ఆయన సారథ్యంలోని ఎన్సీపీ చీలిక వర్గం పరిస్థితి మరింత అధ్వాన్నం. ఎన్సీపీ ఎస్పీ కేవలం 10 సీట్లకే పరిమితం అయింది. అందుకే పవార్, విలీనం పాచిక విసిరారు అనేది విశ్లేషకుల మాట. అయితే, అజిత్ పవార్ వర్గానికి చెందిన ముఖ్యనాయకులు, శరద్ పవార్‌తో చేతులు కలిపేందుకు సిద్ధంగా లేరని అందుకే, శరద్ పవార్ విలీనం ప్రతిపాదనను మొగ్గలో తుంచేలా వ్యూహం పన్నారని అంటున్నారు.

అందులో భాగంగానే, సునేత్రా పవార్‌ను ప్రమాణ స్వీకారానికి ఒప్పించినట్లు చెపుతున్నారు. ఎన్సీపీ నేతలు, శరద్‌పవార్‌ను మాటమాత్రంగా అయిన సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం కూడా, విలీనాన్ని వ్యతిరేకించే ప్రఫుల్ పటేల్ ఇతర సీనియర్ నాయకుల వ్యూహంలో భాగమని అంటున్నారు. అందుకే, శరద్ పవార్ ప్రమాణ స్వీకారం గురించి తనకేమీ తెలియదని నిష్టురమాడినట్టు చెపుతున్నారు.

ఈ నిర్ణయం వెనుక ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. సునేత్రను డిప్యూటీ సీఎం చేయడం ద్వారా, అజిత్ పవార్ వర్గం స్వతంత్రంగానే ఉంటుందని, శరద్ పవార్ నాయకత్వంలోకి వెళ్లబోదని మహాయుతి స్పష్టం చేసింది. ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే వంటి సీనియర్ నేతలు తిరిగి శరద్ పవార్ వద్దకు వెళ్లడానికి ఇష్టపడలేదు. అందుకే సునేత్రా పవార్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుని, ఆమెను డిప్యూటీ సీఎంగా నామినేట్ చేయాలని నిర్ణయించారు. అలాగే, అజిత్ పవార్ మరణం తర్వాత ఆయన వెనుక ఉన్న ఎమ్మెల్యేలు చేజారిపోకుండా ఉండాలంటే.. ఆ కుటుంబానికి కీలక పదవి ఇవ్వడం ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ నిర్ణయానికి వచ్చారు. అందుకే, చాక చక్యంగా తమ చేతికి మట్టి అంటకుండా, కాగల కార్యాన్ని కానిచ్చారని అంటున్నారు.

రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

ప్రత్యేక వ్యాసం

ఫిబ్రవరి 11, మాఘ బహుళ ఏకాదశి గురూజీ జయంతి

గురూజీకి సంఘమే సంసారం. ఆ సంసారం దేశవ్యాప్తమైనది. దాన్ని ఇంకా అధికాధికంగా దేశమంతటా విస్తరింప చేశారు. గురూజీ భారతీయ సంస్కృతిలోని పరమోజ్వల తత్వానికి సాక్షాత్తు నడుస్తూ మాట్లాడుతూ కన్పించే ప్రతీక. ఆయన ఉపన్యాసాలు స్థిరంగా ఉండేవి. దానికంటే మించి ఆయన జీవన చరిత్ర పరిణామదాయకంగా ఉండేది. భగవద్గీతలో పరమేశ్వరుడు ప్రబోధించిన కర్మయోగాన్ని ఆయన బహు జాగ్రత్తగా తన ఆచరణలో సాధించారు. ఆయన మూర్తి కళ్ల ముందు ఎప్పుడూ కన్పిస్తూనే ఉంటుంది. అదే ఆదర్శం అందరికీ కర్తవ్య ప్రేరణను ప్రసాదిస్తుంటుంది.

జాగృత కర్మయోగి



1948లో తనపై విధించిన నిషేధాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ సత్యాగ్రహాన్ని ప్రారంభించింది. గురూజీ నాగపూర్‌కు సమీపంలోనే ఉన్న శివానీ జైలులో ఉన్నారు. అసత్యపు ఆరోపణలతో సంఘాన్ని నిషేధించారు. నిషేధాన్ని తొలగింప చేయడానికి, ఢిల్లీలో ఉన్న సంఘ హితైషి మౌళీ చంద్రశర్మ మధ్యవర్తిత్వానికి మార్గాన్వేషణ చేస్తున్నారు. ఆయన సర్దార్ పటేల్‌కు పరిచితులు. నాకా విషయం తెలియదు. నాకప్పటి వరకు సర్దార్ పటేల్‌తో కాని, మౌళీచంద్ర శర్మతో కాని పరిచయం లేదు. అలాంటి స్థితిలో 'కేసరి' చిరునామాకు మౌళీచంద్ర శర్మ టెలిగ్రాం వచ్చింది. 'టెలిగ్రాంలో నెగోషియేషన్సు' కోసం మీరు ఢిల్లీకి రావడం అవసరం అని ఉన్నది.

సంఘ్ సత్యాగ్రహాన్ని ఆపించడానికి పూనా వాస్తవ్యులు ప్రొ॥ త్ర్యంబక్ చికాజీ హార్దికర్ ఎంతో పట్టుదలతో యోజనా పూర్వకంగా ప్రయత్నిస్తుండే వారు. వారు వెంటబడి, ప్రేరేపించక పోతే ఈ వ్యవహారంలో నేను తల దూర్చేవాడినే కాదు. పూనాలో హార్దికర్, ఢిల్లీలో మౌళీచంద్ర శర్మ నా చేత ఈ పని చేయించారు. నేను అంతకు ముందు హార్దికర్ ప్రేరేపించగా సర్దార్ పటేల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపాను. కాని దీనికి పూర్వం, మౌళీచంద్ర శర్మ ఈ విషయంలో నాకెప్పుడూ ఏ సందేశమూ పంపలేదు, ఉత్తరమూ రాయలేదు. అదృష్టవశాత్తు సత్యాగ్రహాన్ని పర్యవేక్షించేందుకు బైట ఉండిపోయిన నాయకులలో బాబారావు భిడే ఒకరు. నాకు వచ్చిన టెలిగ్రాంను తీసుకొని వెళ్లి ఆయనను కలుసుకున్నాను. ఆయన విని 'నాకు కూడా స్పష్టమైన సమాచారం లేదు. ఢిల్లీలో ఏవో మంతనాలు జరుగుతున్నాయని విన్నాను. మీకందిన టెలిగ్రాం సందేశం ప్రకారం మీరు ఢిల్లీ వెళ్లండి. అక్కడ మీకు వివరాలు తెలుస్తాయి. నేను పుట్టినప్పటి నుండి ఉబ్బసంతో ఉన్నవాణ్ణి. మరొక సమాచారం లేదు, ఢిల్లీలో ఏవో మంతనాలు జరుగుతున్నాయని విన్నాను. మీతోపాటు ఒక స్వయంసేవకుడుంటాడు. ప్రయాణానికి ఏర్పాట్లన్నీ చేస్తాము' అని అన్నారు. ఆ విధంగా నేను విమానంలో ఢిల్లీ వెళ్లాను. మౌళీచంద్ర శర్మ, నేను సర్దార్ పటేల్‌తో కలిసే ఏర్పాటు చేశారు. సర్దార్ పటేల్ ఆరోగ్యం కూడా బాగాలేదు. మేము రెండుసార్లు కలుసుకున్నాము. రెండుసార్లూ మంచంలో పడుకునే మాట్లాడారు. సంఘంతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా సానుభూతి ఉన్నవాడు, గురూజీతో పరిచయమున్న వ్యక్తి ఒకడు అవసరమైంది గనుకనే నన్ను ఎంపిక చేసుకున్నట్లు అనిపించింది.

అటువంటివాడే ఈ పనికి తగినవాడు. సంఘంమీద మోపిన నిషేధాన్ని నేను తీవ్రంగా విమర్శించాను. 'కేసరి' పత్రికలో 'ముందు ఉరి. తరువాత విచారణ' లా సంఘాన్ని నిషేధించడం కనబడుతున్నదని తీవ్రధోరణిలో సంపాదకీయాలు రాస్తుండేవాణ్ణి. కొందరు నా మేలు కోరేవాళ్లు 'ఇలాగే రాస్తూపోతే నీవూ జైలుకు వెళ్తావ'ని హెచ్చరిస్తూ ఉండేవారు.

సంఘ్‌ను నిషేధించడం సర్దార్ పటేల్‌కు కూడా ఇష్టంలేదు. ఆయన 'ఢిల్లీ ప్రభుత్వంలో ఈ విషయంలో నేను ఒంటరివాణ్ణి అయినాను. గురూజీ ఏ కారణాన్ని పురస్కరించుకోనైనా సత్యాగ్రహాన్ని విరమింపచేస్తే, తదుపరి ప్రయత్నాలకు నా సహాయం లభిస్తుంది' అన్నారు. నేను శివానీ జైలుకు వెళ్లాను. అక్కడే కారాగారంలో గురూజీని ఉంచారు. ఢిల్లీ నుండి గృహమంత్రి ఆదేశాలందిన కారణంగా వారు గురూజీని కలిసేందుకు వెంటనే సమయం దొరికింది. అదీ ఇంత సమయం అని నిబంధన లేకుండా. ఇలాంటి విచిత్ర పరిస్థితిలో కూడా గురూజీ నిశ్చలంగా, శాంతంగా ఉన్నారు. ఏదైనా చేసి నిషేధం తొలిగేట్లు చూడాలని నాలాంటి హితైషులకు ఉన్నది. సంఘ్ తత్వ నిష్ఠకు ఏ హానీ జరుగరాదు. సంఘ ప్రతిష్ఠకు ఏ కించిత్ లోపమూ జరుపకూడదు. ఇవి దృష్టిలో ఉంచుకొని మీరు చేయగలిగింది చేయండని గురూజీ నిశ్చయం. సర్దార్ పటేల్ చెప్పారు గనుక సత్యాగ్రహాన్ని విరమించుకోడానికి ఆయన సిద్ధంగా లేరు.

నేను మళ్లీ ఢిల్లీ వెళ్లాను. ఈసారి సర్దార్ పటేల్‌ను చాలా రహస్యంగా కలుసుకునేట్లు ఆయన కార్యదర్శి ఏర్పాటు చేశారు. నన్ను చీకటిలో నిలబెట్టారు. పటేల్ పడుకున్నారు. ఆయన తలవైపున ఉన్న కిటికీని మూసివేశారు. దీపాలు ఆర్పారు. కొంతసేపటికి గది జాలీ తెరుచుకున్నది. నన్ను వెనుక తలుపులోంచి లోనికి పంపారు. సంఘం తరపున ఎవరో మధ్యవర్తి



సర్దార్‌జీని కలుసుకున్నారనే వార్త పత్రికల వాళ్లకు తెలిసిందని నాకు చెప్పారు. వాళ్లు వెదుకుతున్నారు. అందుకే అందరూ వెళ్లిపోయిన తరువాత మిమ్మల్ని లోపలికి పంపామని చెప్పారు.

సంప్రదింపుల సారాంశం ఏమంటే...గురూజీ సత్యాగ్రహాన్ని ఆపడానికి తమ సమ్మతిని, లేదా ఆశయాన్ని వ్యక్తం చేయాలి. కాని ప్రభుత్వం తరుపునగాని, ఏ ప్రభుత్వాధికారి తరుపునైనా ఏదో హామీ లభించినట్లు అందులో ఉల్లేఖించకూడదు.

సర్దార్ పటేల్‌తో ఈసారి కలిసిన తరువాత మళ్లీ శివానీకి వెళ్లాను. గురూజీని కలిసాను. ఈ కలయిక నాలుగు గంటలపైగా కొనసాగింది. అసలు ఇచ్చింది రెండుగంటలే. మధ్యలో ఆపి నేను జైలు అధికారిని 'టైం ఐ పోయిందా?' అని అడిగాను. 'మీకు అవసర మైనంత సమయాన్ని తీసుకోండి. మేము కాదనము' అని ఆ అధికారి అన్నాడు. సత్యాగ్రహాన్ని ఆపడానికి జారీ చేయవలసిన ఆజ్ఞాపత్రంలోని ప్రతి శబ్దాన్ని గురూజీ మాటిమాటికి దిద్దుతూ పోయినారు.

ఒకదాని తర్వాత ఒకటిగా నాలుగు చిత్తుప్రతులు తయారైనాయి. శబ్దప్రయోగం సరిగా లేదని కొన్నింటిని నిరాకరించారు. అయిదవ చిత్తుప్రతి తృప్తికరంగా తయారైంది సంఘాన్ని గురించి అల్పభావన ఏ మాత్రం ఏర్పడకుండా గురూజీ ఒక్కొక్క శబ్దాన్ని తూచి తూచి వాడారు. అంగీకారం తెలియచేస్తూ రెండు ప్రతులు తయారైనాయి. ఒకటి గురూజీ దగ్గర ఉంచి, రెండో ప్రతిని తీసుకొని అయిదు గంటల తరువాత కారాగారం నుండి బైటికి వచ్చాను. పత్రికా ప్రతినిధులు నా చుట్టూ చేరారు 'సర్దార్ పటేల్ ఏమైనా మీకు మాట ఇచ్చారా' అనే ప్రశ్నను అందరూ అడిగారు. 'ఎవరూ ఎవరికీ మాట ఇవ్వలేదు. కాని ఏదైనా ఆశించవచ్చు కదా' అని నా సమాధానం.

శివానీ జైలు అధికారుల సౌజన్యాన్ని నేను మరువ లేను. గురూజీ విషయంలో ఏమి చెప్పను? వారి ఆరోగ్యాన్ని గురించి అడిగితే, 'అద్భుతంగా ఉన్నదని' అంటూ నా ఆరోగ్యాన్ని గురించి దిగులు పడ్డారు. కారాగృహంలో వసతులు లేవని ఏడ్చేవాళ్ల ఏడుపులుంటాయి. కానీ గురూజీకి కారాగృహంలో ఉన్నట్లేలేదు. ఆయన ఆనందమయ స్వభావ ప్రభావంతో నేను కూడా కారాగృహంలో ఉన్నానన్న మాటే మరిచాను.

ఆ ప్రకటనలో ఆయన రాసిన మాటలను గురించి నిర్బంధం తొలిగించే దాకా మాట్లాడడం మంచిది కాదు. ఈ ఆలస్యకారణంగా నేడైనా నలుగురి ముందుంచడం నా విధి.

సత్యాగ్రహం ముగిసిన కొన్ని నెలల తర్వాత నిషేధం తొలిగింది. అంతవరకు గురూజీ, నేను, సర్దార్‌పటేల్ అయోమయ స్థితిలో గడిపాం. నిష్కారణంగా సత్యాగ్రహాన్ని ఆపారని గురూజీ అన్నారు. నిషేధం తొలగలేదు. అందుకు నాపైనా, సర్దార్ పైనా ఆరోపణ. సుఖాంతం ఎప్పుడూ సుఖాంతమే. అంతా పవిత్రమే అవుతుంది. సంఘం మీద విధించిన నిషేధాన్ని తొలగించడానికి నేను ప్రయత్నించాననడం భగవద్గీత ప్రకారం అహంకారమవుతుంది. కర్మ కారణంగానైనా దైవం చాత్రి పంచకమ్ అంటారు. ఈ అయిదవ కారణం సాంఖ్యశాస్త్రంలో భగవద్గీత చెప్పినటువంటిది. ఈ విషయంలో అదే ప్రధాన భూమిక వహించింది. నన్ను ప్రవాహంలోకి తోశారు. అంతే.

సంఘం మీద నిషేధం తొలగిన తర్వాత, దానికై ప్రయత్నించిన వెంకటరామశాస్త్రి, మౌళీచంద్ర శర్మలతోపాటు గురూజీ నా పేరు కూడా తమ ప్రకటనలో పేర్కొని నాకు ధన్యవాదాలు తెలుపుతూ ఉత్తరం రాశారు.



- శ్రీ గ.వి.కేతకర్, కేసరి సంపాదకులు, పుణే
(వివేక-వారపత్రిక-జూన్ 17, 1973)
- శ్రీ గురూజీ సమగ్ర గ్రంథావళి
(సంస్మరణ) -12వ భాగం నుంచి

Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience

Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com Ph: +91 94404 45775

40+ Years of Oncology Expertise
Over 7,00,000 Patients Treated
75,000 Successful Surgeries
99% Success Rate

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

SERVICES

SURGICAL SPECIALTIES:	MEDICAL SPECIALTIES:
Anaesthesiology	Bone Marrow Transplant
Breast Surgery	Cardiology
Bone & Soft Tissue Tumors	Chest Medicine
Gynaecology & Gynaec Oncology	Endocrinology
Head & Neck Oncology	Gastroenterology
Minimal Access Surgery	Hematology & Hemato Oncology
Neurosurgery	Internal Medicine
Plastic & Reconstructive Surgery	Intensive Care
Surgical Oncology	Medical Genetics
Thoracic Oncology	Medical Oncology
Transplant Surgery	Nephrology & Dialysis
Urology, Andrology & Endo Urology	Neurology
Vascular Surgery	Orthopaedic & Rheumatology

Book Your Consultation Now +91 9440445775

We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries

We Expertise in Treating All Cancers **Expert Treatment At Affordable Prices**

SCAN ME

అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

అశ్విన్స్
స్పెషలిటీ హాస్పిటల్స్

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
డా॥ జి. సూర్యనారాయణ రాజు
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్

ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
డా॥ రమణి GSV
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ & ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి నెల మొదటి ఆదివారం

ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
డా॥ గెంటే. విక్రమ్ కుమార్
MBBS, MD ఇమ్యునో- హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి నెల రెండవ ఆదివారం

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి కాన్సర్, అండాశయ కాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

అభినవ్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ఉదయం
గం॥ 10:30ల నుండి
గం॥ 2:00ల వరకు

బ్లడ్ కాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసకలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

లోటస్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు హాస్పిటల్: 9440445775, సీత: 9618161032 అచ్చయ్య: 9398573243

మమతా దీదీ

మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్.డి.ఏ ఘన విజయాలు సాధించిన తర్వాత ఇక అందరి దృష్టీ పశ్చిమ బెంగాల్ ఎన్నికల మీద కేంద్రీకృతమైంది. కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, చొరబాటుదార్లతో పాలకులు కుమ్మక్కవుతున్నారని, భవిష్యత్తులో ఇది పశ్చిమ బెంగాల్‌నే కాక, యావద్దేశాన్ని సర్వనాశనం చేసే ప్రమాదం ఉందని, ఈ కుమ్మక్కును భగ్నం చేయాల్సిన బాధ్యత ఓటర్లదేనని పదే పదే స్పష్టం చేశారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జనాభా సంఖ్యలు తారుమారవుతున్నాయని కూడా ఆయన హెచ్చరించారు. ఈ మాటలతో ఆయన రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి శంఖారావాన్ని పూరించడంతో పాటు, రాష్ట్రంలో బీజేపీ అజెండాకు అంకురార్పణ చేసినట్టయింది.

పశ్చిమ బెంగాల్‌లో 2011లో మమతా బెనర్జీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినప్పటి పరిస్థితిని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఇప్పటి పరిస్థితిని అర్థం చేసుకోవడం తేలికవుతుంది. ఆమె కోల్‌కతాలోని రైటర్స్ బిల్డింగ్‌లో, అంటే సచివాలయంలో అడుగు పెట్టినప్పుడు కొందరు రాజకీయ విశ్లేషకులు ఆమె ఘన విజయానికి అయిదు కారణాలున్నాయని వివరించారు. సుమారు 34 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన వామపక్ష కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగెత్తిపోవడం, సింగూర్, నందిగ్రామ్‌లలో రైతుల నుంచి భూములను బలవంతంగా లాక్కోవడానికి వ్యతిరేకంగా ఆమె పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఉద్యమించడం, వామపక్ష ప్రభుత్వ కాలంలో రాజకీయాలు పూర్తిగా నేరపూరితం కావడం, మావోయిస్టులు ఆధిపత్యం చెలాయించిన ప్రాంతాల్లో అరాచక పరిస్థితులు నెలకొనడం, విపరీతమైన అవినీతితో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం వంటి కారణాల వల్ల ఆమె అధికారంలోకి రాగలిగినట్టు విశ్లేషకులు అప్పట్లో వివరించారు.

జి.రాజశేఖర్
సీనియర్ జర్నలిస్ట్

పదిహేను సంవత్సరాల తర్వాత సరిగ్గా అవే కారణాలు మమతా బెనర్జీ హయాంలో కూడా కనిపిస్తున్నాయి. ఏ సర్వేను చూసినా, ఏ అధ్యయనాన్ని పరిశీలించినా ప్రజల్లోని ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా ద్యోతకమవుతోంది. నేరమయ రాజకీయాలు అనేక రెట్లు పెరిగాయని, అట్టడుగు స్థాయిలో కూడా ఇది విశృంఖలమైందని సర్వేలు తెలియజేస్తున్నాయి. వామపక్ష కూటమి నుంచి బయటికి వచ్చి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు సంఘ విద్రోహశక్తులుగా మారడం, వారికి అధికార పార్టీ నుంచి ఇతోధికంగా మద్దతు లభించడం ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది. ఇక అవినీతి, అసమర్థ పాలన రాష్ట్ర పాలనా వ్యవస్థలో అడుగడుగునా ప్రతిఫలిస్తూ ఉంటుంది.

పారని పాచికలు

మమతా బెనర్జీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒక శత్రువుగా చూడడం అనేది మొదటి నుంచి ఉంది. నిధుల మంజూరును మినహాయిస్తే కేంద్ర ప్రభుత్వం ఏ పథకాన్ని చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని వ్యతిరేకించడం, అడ్డుకోవడం అనేది ఒక విధానంగా పెట్టుకుంది. ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సవరణకు వచ్చినా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు రాష్ట్రంలో నేర నిరోధానికి, అవినీతి నిరోధానికి అడుగుపెట్టినా ఆమెలో అసహనం, ఆక్రోశం పెరిగిపోతాయి. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కోసం 2021లోనూ, 2026లోనూ ఎన్నికల ప్రచార వ్యూహాలను రూపొందిస్తున్న 'ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ-ప్యాక్) కార్యాలయాల మీద జనవరి 8న ఈడీ అధికారులు మనీ లాండరింగ్ కేసుల్లో దాడులు జరిపినప్పుడు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని తీవ్రంగా అడ్డుకున్నారు. ఐ-ప్యాక్ మీద అక్రమ నగదు తరలింపు కేసులున్నాయని, వాటిని విచారించడానికే తాము వచ్చామని ఈడీ అధికారులు చెప్పినా మమత ప్రభుత్వానికి చెవికెక్కలేదు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షలతో ఐ-ప్యాక్ కార్యాలయాల మీద దాడులు చేస్తోందంటూ మమతా బెనర్జీ ఆరోపించారు.

మమతా బెనర్జీ నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి బాంగ్లాదేశ్ నుంచి రాష్ట్రంలోకి వలసదారుల అక్రమ ప్రవేశం అనేక రెట్లు పెరిగింది. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ సంస్థలు, అధికార వర్గాలు అనేక సందర్భాలల్లో దీన్ని నిర్ధారించాయి. మొదట్లో వందల సంఖ్యలో ప్రారంభమైన చొరబాట్లు క్రమంగా లక్షల్లోకి పెరిగింది. ఈ అక్రమ వలసదార్ల విషయంలో పశ్చిమ బెంగాల్ ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో ఉందంటే ఆశ్చర్యం కలుగుతుంది. వీరి అరాచకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ మమత ప్రభుత్వం పెడచెవిన పెట్టడమే కాకుండా వారికి ఆధార్, రేషన్, ఓటరు కార్డులు ఇప్పించి వారు రాష్ట్రంలో స్థిరపడడానికి అవకాశాలు కల్పించింది. వారికి ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేసింది. రాష్ట్రంలోకి అక్రమ వలసదార్లు ప్రవేశించడమనేది భద్రతా దళాల సమస్య అని, దానితో తమకు ఎటువంటి సంబంధమూ లేదని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అనేక పర్యాయాలు స్పష్టం చేసింది.

చెప్పేదొకటి, చేసేదొకటి

కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్, బాంగ్లాదేశ్ సరిహద్దుల్లో సరిహద్దు భద్రతాదళ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, భద్రతాదళాల పరిధిని రాష్ట్రం లోపల 50 కిలోమీటర్ల వరకు విస్తరించింది. అక్రమ వలసలతో పాటు ఆయుధాలు, నకిలీ కరెన్సీ అక్రమ సరఫరా, మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టింది. వలసదార్లు రాష్ట్రంలోకి అక్రమంగా ప్రవేశించకుండా చూడడం సరిహద్దు భద్రతా దళాల బాధ్యత అని పదే పదే ప్రకటించిన మమతా బెనర్జీ ప్రభుత్వం తీసుకునే చర్యలను రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని, ఇటువంటి చర్యలు రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకమని, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కబ్జా చేస్తోందని ఆరోపించడం ప్రారంభించింది. సరిహద్దు జిల్లాల్లో భద్రతాదళ వ్యవస్థను పటిష్టం చేయడం దేశ భద్రతకు

ఆటకట్టు?

చాలా ముఖ్యమని భద్రతా నిపుణులు పదే పదే చెబుతున్నప్పటికీ ఆమె మాత్రం సరిహద్దు భద్రతా దళాల అధికారాలను తగ్గించాల్సిందేనంటూ డిమాండ్ చేయడం ప్రారంభించారు. వాస్తవానికి పశ్చిమ బెంగాల్, బాంగ్లాదేశ్ సరిహద్దుల్లోని జిల్లాల్లో వందలాది మంది ఉగ్రవాదులను పట్టుకోవడం, వారికి పాకిస్థాన్ గూఢచారి సంస్థతో సంబంధాలున్నాయని రుజువైంది.

గత పదిహేనేళ్ల కాలంలో సరిహద్దు భద్రతా దళాలు (బి.ఎస్.ఎఫ్) వేలాది మంది అక్రమ వలసదార్లను సరిహద్దుల నుంచి వెనక్కు పంపింది. అయినప్పటికీ, గత మూడేళ్లలో అక్రమ వలసదార్ల సంఖ్య అనేక రెట్లు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారీ ఈ సమస్యను తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తోంది. సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసదార్లు తిష్ఠ వేయడం ఎక్కువ కావడం వల్ల ఆ జిల్లాల్లో జన సంఖ్య తారుమారు కావడంతో పాటు, మాదక ద్రవ్యాల వ్యాపారాలు, భూకబ్జాలు, అక్రమ ఆయుధ సరఫరాలు, దోపిడీలు, అత్యాచారాలు, నకిలీ కరెన్సీ వంటివి విపరీతంగా పెరుగుతూ జాతీయ భద్రతకు తీవ్రస్థాయిలో ముప్పు కలగజేస్తున్నాయి.

మత ఘర్షణలు ఎక్కువే

ఆందోళనకర విషయమేమిటంటే, రాష్ట్రంలో అక్రమ వలసదార్ల సంఖ్య పెరుగుతున్న కొద్దీ మతపరమైన ఘర్షణలు, హింసా విధ్వంసకాండలు పేట్రేగుతున్నాయి. మాల్దాలోని కాలియాచాక్, హౌరాలోని దూలాగఢ్ ప్రాంతాల్లో 2016 నుంచి మత ఘర్షణలు విజృంభిస్తూనే ఉన్నాయి. మైనారిటీల బుజ్జగింపు, ఓటు బ్యాంక్ రాజకీయాల వల్ల రాష్ట్రం ఏ స్థాయిలో నష్టపోతున్నదీ, దేశ భద్రతకు ఎంతగా ముప్పు ఏర్పడుతున్నదీ వివరిస్తూ 2019లో 46 మంది ముస్లిం ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. మహిళల మీద అత్యాచారాలు, డాక్టర్లు, లాయర్ల మీద దాడులు జరుగుతున్నాయని లేఖలో వివరించారు. అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. నేరస్థులంతా ముస్లింలే కావడం తమకు ఆందోళన కలిగిస్తోందని, వీరిని పట్టుకుని శిక్షించని పక్షంలో తమ మతానికి ఇక దేశంలో పుట్టగతులుండవని కూడా వారు వ్యాఖ్యానించారు.

కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదార్ల ఏరివేతకు ఓటర్ల జాబితా సవరణను చేపట్టినప్పుడు, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రౌడీలు, గూండాలు ఎన్నికల అధికారుల మీద దాడులకు దిగారు. ఒక అధికారి హత్యకు గురి కాగా, మరొక అధికారి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్బలం, ప్రోత్సాహాలతో కొనసాగుతున్న ఈ అరాచకాలు, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం రావడం మొదలైంది. అనేక ప్రాంతాల్లో స్థానికులే ఇటువంటి హింసా విధ్వంసకాండలను అడ్డుకుంటున్నారు. పరిస్థితుల్లో మార్పు రావడం మొదలైంది. లౌకికవాదం అనే పదాన్ని అడ్డు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను, పాల్పడుతున్న దురాగతాలను ప్రశ్నించే పౌర సంఘాల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో హిందువుల కంటే హిందువేతరుల సంఖ్య పెరగడం ఎంత ప్రమాదమో అనుభవపూర్వకంగా అర్థం చేసుకున్న ప్రజలు దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు తదితర మతస్థులంతా కలిసి మెలిసి జీవించగల సోనార్ బాంగ్లాను సృష్టిస్తామంటూ మమతా బెనర్జీ చేసిన వాగ్దానం ఎక్కడా కలికానికి కూడా కనిపించడం లేదు. పొరుగున ఉన్న బాంగ్లాదేశ్‌లో హిందువులను ముస్లిం తీవ్రవాదులు ఏ విధంగా హింసిస్తున్నదీ గమనిస్తున్న హిందువులు మమతా బెనర్జీ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకతను పెంచుకున్నట్టు కనిపిస్తోంది.

> **కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదార్ల ఏరివేతకు ఓటర్ల జాబితా సవరణను చేపట్టినప్పుడు, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రౌడీలు, గూండాలు ఎన్నికల అధికారుల మీద దాడులకు దిగారు. ఒక అధికారి హత్యకు గురి కాగా, మరొక అధికారి ఆత్మ హత్యకు పాల్పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్బలం, ప్రోత్సాహాలతో కొనసాగుతున్న ఈ అరాచకాలు, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం రావడం మొదలైంది. నేక ప్రాంతాల్లో స్థానికులే ఇటువంటి హింసా విధ్వంసకాండలను అడ్డుకుంటున్నారు.**

ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు ధోరణులతో పాలన చేసే ఏ పార్టీ ప్రభుత్వమైనా విదేశీ అక్రమ వలసదార్లకు ఆశ్రయమిస్తూనే ఉంటుందని అధిక సంఖ్యాక ప్రజల్లో అవగాహన కలుగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం బాహాటంగా, నిర్లజ్జగా, నిర్మొహమాటంగా ముస్లిం బుజ్జగింపు ధోరణులకు పాల్పడుతూ, హిందువులకు ఇప్పటికే ఏ అధికారమూ లేకుండా చేసిందని, ఈ ప్రభుత్వ విధానాలు ఇదే విధంగా కొనసాగితే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మరో బాంగ్లాదేశ్ కావడం ఖాయమని ప్రజల్లో ఒక స్పృహ ప్రారంభమైంది. త్వరలో ఈ రాష్ట్ర శాసన సభకు జరగబోతున్న ఎన్నికల్లో నిజమైన 'పొరిబర్తన్ బెంగాల్' (పరివర్తన చెందిన బెంగాల్) చోటు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కర లేదు. ★

కథ

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో సెక్యూరిటీ చెక్ అయ్యేక సామాను తీసుకుని బయటికొచ్చేసరికి ఆయన కన్పించారు. నన్ను చూడగానే ఇంత మొహమైంది. కుశలప్రశ్నలై క్యాబులో ఇల్లు చేరేక అడిగానాయన్ని, "నాకోసం బెంగెట్టుకున్నారా, నన్ను చూడగానే మొహం వెలిగిపోయింది" అని.

"నేనూ నిన్నదే అడుగుదామనుకున్నాను– నేను కనబడగానే నీ మొహం అంతైతే!" అన్నారాయన.

భార్యాభర్తల అనుబంధం అలాంటిది. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి బతుకులమ్మ చెట్టునీడలో ఒక్కటయ్యేక, అంతే– ఆ దంపతులు ఒకరికొకరు మాత్రమే తోడూ నీడా!

"ఆ మాత్రం తెలుసుకుందుకు ఈరోజు నేనొచ్చేదాకా ఆగాలా? ఆర్నెల్ల ప్రయాణాన్ని మూణ్ణెల్లకి కుదించినప్పుడే గ్రహించుండాలి" అన్నాను.

ఆయన నవ్వి, "నువ్వు కుదించుకున్నావా, నేను కుదించుకోమన్నానా?" అన్నారు.

కురుసభలో 'తానోడి నన్నోడెనా, నన్నోడి తానోడెనా' అన్న ద్రౌపది ప్రశ్నలా అన్పించింది. ఐనా జవాబు నాలిక చివర సిద్ధంగానే ఉంది. కానీ చెప్పలేక పోయాను సరికదా, మనసు చివుక్కుమంది.

అవదు మరీ.

నా కొడుకు రాఘవని వేలెత్తి చూపాల్సిన సందర్భమొస్తే చాలు– అప్రయత్నంగా మనసు చివుక్కుమంటుంది నాకు.

తొలి కాన్పుకి పల్లవి. మూడేళ్లకి మలికాన్పులో రాఘవ. పల్లవి ఎంత గడసరో, వాడంత అమాయకుడు. ఇంట్లో అమ్మకూచి. బడిలో అక్కకూచి. కట్టుకునే బట్ట ల్నించి, తినే తిండి దగ్గర్నుంచి అన్నీ నేనే చెప్పాలి. పెద్దయ్యాక్కూడా, ఇంట్లో కాసేపు కనబడకపోతే, చంటిపిల్లాడిలా వెదుక్కుంటాడు నాకోసం. ఇంజనీరింగు చదువుకి హాస్టల్లో చేరినప్పుడు రోజూ ఏదో సమయంలో నాతో మాట్లాడేవాడు. అక్కడి అనుభవాలు, అనుభూతులు నాతో పంచుకునేవాడు. 'అన్నీ అమ్మకు చెప్పొచ్చా' అనే విచక్షణ కూడా తెలిసేది కాదు.

వాడికంటూ కొన్ని ఇష్టాలు లేకపోలేదు. కానీ వాటికీ నా ఆమోదముద్ర కావాలి. అందుకు ప్రాధేయ పడతాడు. నేనొప్పుకోలేదో వాటిని వదులుకుందుకూ సిద్ధం.

పల్లవికి పెళ్లైంది. అదీ, అల్లుడూ ఐదేళ్లుగా ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. వాళ్లకో కూతురు. ఎప్పుడైనా ఇండియాకొచ్చి నెల్లాళ్లుండి వెడుతుంటారు. రాఘవకి ఏణ్ణర్ధం క్రితం రాధతో పెళ్లయింది. ఆ వెంటనే వాడికో అమెరికా



అమ్మకాలాది

వసుంధర

ఆఫరొస్తే, సతీసమేతంగా దేశం విడిచిపెట్టాడు. వెళ్లిన నెల్లాళ్లకే రాధకీ అక్కడో ఉద్యోగం దొరికింది. రోజూ కాకపోయినా వారానికో మూడ్రోజులైనా నాతో ఫోన్లో మాట్లాడతాడు. అక్కడి విశేషాలే కాక, ఉద్యోగంలో తన విధుల్ని వివరంగా చెబుతాడు. రాధ చాలా మంచిదనీ, మేమంటే తనకి చెప్పలేనంత ఇష్టమనీ అనేవాడు. రాధ ఎక్కువ మాట్లాడదు. మాట్లాడినప్పుడుకూడా– క్లుప్తంగా కుశల మడిగి తన కుశలం చెప్పి ఫోను వాడికిచ్చేసేది. ఉద్యోగంలో రాధకి తనకంటే పని, బాధ్యతలు ఎక్కువనీ, ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి బాగా అలసి పోతుందనీ వాడామెపై జాలిపడేవాడు. మేమక్కడికి రావాలని తనకంటే ఎక్కువగా రాధే తహతహలాడి పోతోందని పదేపదే అనేవాడు.

"నాన్నకింకా సర్వీసుంది. ఆయన రిటైరయ్యేక వస్తారా" అన్నాను.

"అందుకింకా మూడేళ్లు టైముంది. ఈలోగా రావడం ఆయనకి కష్టమైతే, ముందు నువ్వొచ్చి ఇక్కడ అన్నీ చూద్దువుగాని. తర్వాత మీరిద్దరూ కలిసి మళ్లీ రావచ్చు" అన్నాడు రాఘవ.

వెళ్లాలని నాకూ మనసు పీకుతోంది. ఎందుకంటే– వాడు బొత్తిగా అమ్మకూచి. పైగా మొహమాటస్థుడు. వాడి అలవాట్లు, అభిరుచులు ఈ కాలం పిల్లలకి భిన్నం. వాటి గురించి రాధకి ఫోన్లో చెబుదామంటే, తను మరీ ముక్తసరి. అప్పటికీ ఓసారి బలవంతంగా కొన్ని చెబితే, వినయంగా విని, "నోట్ చేసుకున్నా నత్తయ్యా!" అంది. మరికొన్ని చెబుదామంటే, మళ్లీ నాకు ఫోన్లో దొరకలేదు. ఒక్కసారి నేనే వెళ్లి దగ్గరుండి స్వయంగా చేసి చూపిస్తూ, కోడలికి అన్నీ నేర్పాలన్న కోరిక నాకుంది!

ఇక్కడ మా సమస్యలు మావి. సద్దుకునేసరికి కొన్నాళ్లు పట్టింది. నేనిలా ఊఁ అనగానే అలా టికెట్ పంపాడు వాడు. ఆర్నెల్లకని వెళ్లాను. ఇదిగో మూణ్ణెల్లకే తిరిగొచ్చేశాను. వాళ్లెంత బలవంతపెట్టినా ఉండలేదు

"మూడేళ్లలో ఈ కాలనీతో ఏర్పడ్డ అనుబంధం, ఎక్కడా నిన్ను మూణ్ణెళ్లకు మించి ఉండనివ్వదన్న మాట!" అన్నారాయన.

మధ్యతరగతిలో కాస్త ఎగువన ఉన్నవారుండే కాలనీ అది. మేమక్కడ ఇల్లు కొని మూడేళ్లయింది. అన్నీ విడి భవంతులు. గేటెడ్ కమ్యూనిటీ. కాలనీవాసులు స్నేహపాత్రులు.

ఆయన మాటల్లో నిజం లేకపోలేదు. అది నిష్మూరమై, "మధ్యలో ఈ కాలనీ ఏమిటి? నాకు మీరే కాలనీ!" అన్నాను విసుగ్గా.

"మరి మీ టీం లీడర్ బృందగారు ఫోన్ చేసి, రేపు సాయంత్రం నాలుగింటికి వాళ్లింట్లో నీకు రిసెప్షనుందన్నారు. జెట్లాగ్ అసకుండా వచ్చి తీరాలన్నారు. కానీ నిన్ననే ఊర్నించి మా అమ్మానాన్నా వచ్చారు. అందాకా మా పిన్ని కూతురింట్లో దిగారు. రేపిక్కడికొచ్చి నాల్రోజులుండి వెడతారు. వాళ్లొచ్చిన రోజే నువ్వు మీటింగంటూ బయటికెళ్లడం నీకే బాగుండ దనిపించింది. అందుకని ప్రోగ్రాం ఎల్లుండికి పెట్టుకునేలా బృందగార్ని ఒప్పించాను" అన్నారాయన.

"అత్తయ్యొచ్చేరా?" అని ఉత్సాహనందాలు ప్రదర్శించాను. ఆయన మొహం వెలిగింది.

బృంద, నీరజ, యశోద, పద్మ– కాలనీలో వీళ్లనందర్నీ కలిపి బృంద పేరిట బృందం అంటారు. నేను కాలనీకొచ్చేక బృందంలో ఐదో సభ్యురాల్నయ్యాను. మా ఆయనకంటే ఎక్కువగా మా సభ్యులు నా రాకకై ఎదురుచూస్తారన్నది నిజం.

ఆ ఎదురుచూపులు స్నేహభావంతోనేనా అంటే అది వేరే మాట!

ఇంచుమించుగా సమ వయస్కులం. అందరికీ ఓ కొడుకూ, కూతురూ. మేమా కాలనీకి వచ్చేటప్పటికే బృందంలో పెళ్లికాని కొడుకున్నది నాకు మాత్రమే! అందరి పిల్లలూ విదేశాల్లోనో, దేశంలోనే దూర ప్రాంతాల్లోనో ఉన్నారు.

అంతకుముందు కాలక్షేపానికి ఫోన్లూ, టీవీ సీరియల్సూ, ఫేస్బుక్కూ, వాట్సాపూ, యూట్యూబు గాసిప్సూ వగైరాలపై ఆధారముండేది. బృందం ఏర్పడ్డాక – కబుర్లలో వచ్చిన కిక్కుకి వాళ్లు దంగైపోయారు. వీలైనంతగా అన్నింటినీ పక్కనెట్టి, రోజూ ఏదో సమయంలో ఏదో ఒకరింట్లో కలవడం ఆనవాయితీ అయింది. మా కబుర్లలో ముఖ్యాంశాలు భర్తలు, పిల్లలు.

భర్తలు సమర్థులు, మంచివాళ్లు, లౌక్యమెరుగని అమాయకులు. ఎవర్నైనా ఇట్టే నమ్మేస్తారు. దాంతో బంధుమిత్రులు వాళ్లని మోసగిస్తారు. కన్నవారు కూడా అవసరాలనీ, సెంటిమెంట్లనీ కలగలిపి– కన్న కొడుకుల్ని దోపిడీ చేస్తారు. వాళ్లకి జ్ఞానోదయం కలిగించి, సరైన మార్గానికి మళ్లించి, తగిన హోదాని కల్పించేది భార్యలే!

"నేను లేకపోతే, మా ఆయన ఉన్నదంతా కన్నవాళ్లకీ, తోడబుట్టినవాళ్లకీ ధారాదత్తం చేసి కట్టుగుడ్డలతో మిగిలేవాడు. మా పిల్లలు చదువు సంధ్యలు లేక పల్లెటూళ్లో పాలేళ్లుగానో, పట్నంలో రోజుకూలీల్లాగో గడపాల్సొచ్చేది" అంది బృంద బృందంలో నాకు మొదటిరోజున. మిగతావాళ్లామెకు వత్తాసు పలికారు.

నా అనుభవం వేరు. మామయ్య పల్లె వదిలిరారు. అత్తయ్య మామయ్యని వదిలిరారు. వాళ్లు మాకివ్వడమే తప్ప ఎప్పుడూ మానుంచి పైసా ఆశించలేదు. మావారిపై పూర్తి అజమాయిషీ నాదే! ఐనా అత్తయ్య మావారి గురించి, 'ఇన్నేళ్లొచ్చినా మా వాడింకా అమ్మకూచే' అని సంబరపడుతుంది. అదెలాగో అర్థం కాకపోయినా, మా మధ్య వేలెట్టదని నాకూ సంతోషమే!

ఇది చెబితే, "మా అత్తమామలు మాత్రం రాక్షసులా? నీ మేలు కోరి చెప్పింది నీకలా అర్థమైందా? ఉత్త వెర్రిబాగుల్దానిలా ఉన్నావే!" అని జాలిగా నవ్వింది బృందం,

తర్వాత, "ఆ తరం వాళ్లకి కొడుకంటే ఇష్టమున్నా, కోడలు మాత్రం శత్రువే! కొడుకు బాగుపడితే సుఖపడేది కోడలని వాళ్ల బాధ! దాంతో కొడుకుని ఎదగ నివ్వరు. అందుకు వాళ్లు ప్రదర్శించే లౌక్యం అర్థమవడానికి– తెలివి, అనుభవం, మావంటివారి సాహచర్యం ఉండాలి" అని హితోపదేశం చేసి, "నీ సంగతే తీసుకో! నీ అత్తమామలు మీ ఆయనకేమిచ్చినా, ఊరంతా చాటింపేస్తారు. ఆయన్నించి ఏమైనా తీసుకుంటే మూడోకంటి వాడికి తెలియనివ్వరు. ఇంతవరకూ జరిగినవన్నీ నెమరేసుకుని పునరాలోచించు. వాళ్ల తత్వం బోధపడుతుంది" అంది బృంద.

ఏమనాలో తెలియలేదు. ఇంటికెళ్లేక ఆయనకి చెప్పాను. ఆయన నవ్వి, "ఇలాంటివి మా ఆఫీసుల్లోనూ మామూలే! చాటుగా అంతా బాస్ మీద బోల్డు నేరాలు చెప్పుకుంటాం. ఎదుటపడితే మాత్రం అంతా వినయవిధేయులమే! ఎక్కడైనాసరే, చాటుమాటల్ని కాదనకు, పట్టించుకోకు. నాయకులైతే చట్టసభల్లోనే నోటికేమొస్తే అది– ఇప్పుడో మాటా అప్పుడో మాటా అనడంలేదూ! సినిమాల్లో ఐటమ్ సాంగులా, నేటి సమాజంలో ఇదో కాలక్షేపం! తేలిగ్గా తీసుకో" అన్నారాయన.

మర్నాడు మా వాళ్లను కలిసినప్పుడు, "రాత్రంతా ఆలోచించా. మీరన్నది నిజమే! మావారు నాతో బాగానే ఉన్నా, వాళ్లమ్మ ఆయన్ని అమ్మకూచి అని సంబరపడుతోందంటే, వాళ్లమధ్య నాకు తెలియందేదో ఉన్నట్లేగా" అన్నాను.

విన్నవాళ్ల మొహాలు వెలిగిపోయాయి. దాంతో భర్తల అంశం మూలపడి, కొడుకుల అంశం కబుర్లకొచ్చింది.

ఇక్కడా నాకో సమస్య వచ్చింది. మిగతావాళ్ల కొడుకులు పెళ్లికై వేరుకాపురాల్లో ఉన్నారు. ఇప్పుడు కొడుకులపై వాళ్లకి చాలా అసంతృప్తులున్నాయి. నాకేమో రాఘవ ఇంకా అమ్మకూచి. వాడి గురించి గొప్పగా చెప్పుకున్నాను.

ఏమనాలో తెలియలేదు. ఇంటికెళ్లేక ఆయనకి చెప్పాను. ఆయన నవ్వి, "ఇలాంటివి మా ఆఫీసుల్లోనూ మామూలే! చాటుగా అంతా బాస్ మీద బోల్డు నేరాలు చెప్పుకుంటాం. ఎదుటపడితే మాత్రం అంతా వినయవిధేయులమే! ఎక్కడైనాసరే, చాటుమాటల్ని కాదనకు, పట్టించుకోకు. నాయకులైతే చట్టసభల్లోనే నోటికేమొస్తే అది– ఇప్పుడో మాటా అప్పుడో మాటా అనడంలేదూ! సినిమాల్లో ఐటమ్ సాంగులా, నేటి సమాజంలో ఇదో కాలక్షేపం! తేలిగ్గా తీసుకో" అన్నారాయన.

మావాళ్లు అప్పటికేమనలేదు. వాడి గురించి నేనేంచెప్పినా, మావాడూ అలాగే అంటూ గతం లోంచి మచ్చుల అచ్చులు వెలికిదీశారు. ఐతే వాళ్లు మావాడిమీద ఓ కన్నేసుంచారు. అలా నెల్లాళ్లలో వాళ్లు గ్రహించేశారు– రాఘవ నేననుకంటే ఎక్కువగా అమ్మకూచి అని!

ఓ రోజు బృంద నా అదృష్టాన్ని అభినందిస్తూనే, "చూడు కామాక్షీ! పెళ్లి కాకముందు మావాళ్లూ ఇలాగే ఉండేవారు. పెళ్లాం వచ్చేక పూర్తిగా అటువైపు తిరిగి పోయారు. వాళ్లకిప్పుడు రుచులు, అభిరుచులు, అభిప్రాయాలు అన్నీ మారిపోయాయి. పెళ్లాల గూటి చిలకలు వాళ్లిప్పుడు. ఇలాగౌతుందని తెలిస్తే, పెళ్లికి కొన్నాళ్లాగే వాళ్లం. తొందరపడి పెళ్లిచేసి వాళ్లని దూరం చేసుకున్నందుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని నిట్టూర్చింది.

"పెళ్లయ్యేక రాఘవా ఇంతే! మీవాడు నీవాడుగా ఉండాలంటే ఇప్పట్లో పెళ్లి చెయ్యకు" అంది బృందగానం. తన బిడ్డ తనకు మాత్రమే సొంతమనుకునే తల్లుల విషాదం స్ఫురించిందా గానంలో.

మనసేదోలాగైపోయింది. అలాగని ఉద్యోగస్థుడైన కొడుక్కి వయసుకి తగ్గ ముచ్చటని ఆపుతానా? అసలే ఈరోజుల్లో అబ్బాయిలకి పెళ్లవడం కష్టంగా ఉంది. మావాడికేమో తన పెళ్లాన్ని తనే వెదుక్కునే చొరవలేదు.

వాడికి సంబంధాలు చూస్తున్నాం. ఆశ్చర్యమేమిటంటే, "మీవాణ్ణి భర్తగా పొందే అమ్మాయి, ఏ జన్మలోనో బంగారు పూలతో పూజ చేసుకునుండాలి" అంటూ బృందం కూడా సంబంధాలు చెప్పారు.

"నిన్నూ, నీ కొడుకునీ వేరు చెయ్యాలని వాళ్లు తహతహలాడుతున్నట్లున్నారు" అన్నారాయన నాతో.

"రాఘవ పెళ్లితో వాస్తవం బోధపడుతుంది వాళ్లకి. అందుకు వాడి పెళ్లి నాకో సవాలు" అన్నాను.

రాఘవకి పెళ్లయింది. అమెరికా వెళ్లాడు. అక్కణ్ణించికూడా నాకింకా ఫోన్లు చేస్తూ, విశేషాలు పంచుకుంటూనే ఉన్నాడు. నన్ను అమెరికా రప్పించుకుందుకు టికెట్ పంపాడు,

ఇక నాకు ప్రయాణం హడావిడి. కూడా తీసుకెళ్లడానికి వాడికిష్టమైన పచ్చళ్లు, తినుబండారాల తయారీకి పూనుకున్నాను. శ్రావణమాసం, గణేశ చతుర్థి వగైరా పూజలకు పుస్తకాలు సిద్ధం చేశాను. పూరీ ప్రెస్సు, జంతికల గొట్టం వగైరా కొన్ని పరికరాలు కొన్నాను. ఇంకా కొడుక్కీ, కోడలికీ బట్టలు వగైరా వగైరాలు.

బృందం సభ్యులు రోజూ మా ఇంటికొస్తున్నారు. వచ్చింది వంటసాయానికైనా చేసింది మాత్రం శల్యసారథ్యం!

"మా వాడికి నేను చేసిన గోంగూరపచ్చడి మహా ఇష్టం. పెళ్లయ్యేక అది తింటే, కళ్లు తిరగడం మొదలైందిట" అంది బృంద.

ఊరగాయల్లో కొలెస్టరాలు. పాత తెలుగు సినిమాలు సిల్లీ. తెలుగులో మాట్లాడితే అదోలా చూస్తారు. మన పండుగలన్నీ మూఢనమ్మకాలు– ఇవీ అక్కడి అభ్యంతరాలు. అంతకీ సంప్రదాయం తప్పదనుకుంటే నెట్లో అన్నీ ఉన్నాయట.

"మన ఉనికి, మన భాష, మన తిండి, మన వినోదం, మన అలవాట్లు–ఆచారాలు, మన సంప్రదాయం– అన్నింటిపట్లా నిరసనే వాళ్లకి" అంది బృందగానం.

అమెరికాలో నాకెదురుకానున్న అనుభవాల్ని వాళ్లు జోస్యం చెబుతున్నారు. వింటుంటే, ఈ నా తయారీమీద విరక్తి పుడుతోంది. ఎలాగో సంబాళించుకుని, "ఇక్కడుండి మనమేదో అనుకుంటాం కానీ, ఒకరు కాదు ఇద్దరు కాదు.

మీవాళ్లు నలుగురూ ఇలాగే ఉన్నారంటే– దూరమెడితే మనకీ ఇలాంటి భావాలే కలిగి, మన పిల్లల్నీ అనుసరిస్తామేమో!" అన్నాను.

"భలేదానివమ్మా! ఈ మార్పు దూరంవల్ల వచ్చింది కాదు. వాళ్లని కట్టుకున్న వాళ్లు, కన్నవాళ్లైన మనని దూరం పెట్టడానికి తెచ్చిన మార్పది. ఈనాటి అమ్మాయిలు నెరజాణలు. మొగుణ్ణి కొంగున ముడేసుకుందుకిదో మార్గం" అంది బృందగానం.

అటు తిరిగీ ఇటు తిరిగీ కోడళ్లమీదకే వచ్చింది ఆరోపణ. ఇది కేవలం బృంద గానం కాదు. ఇంకా ఎందరిదో బృందగానం.

ఇప్పుడు యాభయ్యో పడిలో ఉన్నవాళ్లకి ఉమ్మడి కుటుంబాలు లేవు. ఎక్కడ చూసినా– మొగుడూ, పెళ్లాం ఇద్దరే! కారణం కోడళ్ల నెరజాణ తనమేనా? కొడుకుల పాత్ర లేదా?

రాఘవ అలాంటి కొడుకు కాడు. రాధ వాణ్ణి మార్చలేదు. అదీ నా నమ్మకం. బృందం వాళ్లా నమ్మకాన్ని సవాలు చేస్తున్నారు. అందుకని ఈ ప్రయాణం నాకో సవాలు.

ఇలా అనుకుని వెళ్లేనా, అక్కడ బృందం మాటే నిజమైంది.

రాఘవ ప్రేమాభిమానాలకీ, రాధ వినయానికీ ఏ లోటూ లేదక్కడ. కానీ నాతో ఉన్న అనుబంధానికి కారణమైన రుచులు, అభిరుచులు, అలవాట్లు, సంప్రదాయాలు, ఆచారాలు– మొత్తం అన్నింటినీ నిరసిస్తున్నాడిప్పుడు రాఘవ. గతంలో తాను అజ్ఞానంలో ఉన్నట్లూ, ఇటీవలే జ్ఞానోదయమైనట్లూ అంటున్నాడు. నేనూ పొరపాట్లు సవరించుకోవాలన్న భావన వాడిలో ఉంది. వాడు ఇండియాలో నాకు ఫోన్ చేసినప్పుడే ఇవన్నీ వ్యక్తంచేసినా, అప్పటికి వాడిని నా కొడుకుగా భ్రమిస్తుండడంవల్ల మనసుకి పట్టించుకోలేదు. ఇక్కడ వీడేం మాట్లాడినా కోడలి గూటి పలుకుల్లా ఉన్నాయి.

"అప్పటి సంగతి తెలియదత్తయ్యా! ఇప్పుడాయనకి ఊరగాయలు పడవు. అవి మానేసేక ఆయన ఆరోగ్యం మెరుగైంది" అంటూ రాధ అనేక విషయాల్లో– నన్నడిగే బదులు, వాడి గురించి నాకే చెబుతుంటే ఏదోలా అనిపించింది. కానీ ఆ మాటలకి ఆమోద ముద్రగా చిందించిన వాడి చిరునవ్వు నన్ను నోరు విప్పనివ్వలేదు.

వాడిప్పుడు నాతో చిన్నప్పటి అనుబంధాలన్నీ మర్చిపోయాడు. రాధ, రాధ బంధువులు, రాధ వంటలు, రాధ ఉద్యోగం, రాధకు మామీదున్న కన్సర్న్– ఇవే నాకు సుప్రభాతం, రాజభోగం, పవళింపు సేవ.

రాఘవ, రాధ నాకిష్టమైన వంటలు వేరే చేసేవారు. నాకోసమని గుడికొచ్చే వారు. నన్ను

రాఘవ ప్రేమాభిమానాలకీ, రాధ వినయానికీ ఏ లోటూ లేదక్కడ. కానీ నాతో ఉన్న అనుబంధానికి కారణమైన రుచులు, అభిరుచులు, అలవాట్లు, సంప్రదాయాలు, ఆచారాలు– మొత్తం అన్నింటినీ నిరసిస్తున్నాడిప్పుడు రాఘవ. గతంలో తాను అజ్ఞానంలో ఉన్నట్లూ, ఇటీవలే జ్ఞానోదయమైనట్లూ అంటున్నాడు. నేనూ పొరపాట్లు సవరించుకోవాలన్న భావన వాడిలో ఉంది. వాడు ఇండియాలో నాకు ఫోన్ చేసినప్పుడే ఇవన్నీ వ్యక్తం చేసినా, అప్పటికి వాడిని నా కొడుకుగా భ్రమిస్తుండడం వల్ల మనసుకి పట్టించుకోలేదు.

దక్షిణాది హోటళ్లకు, ఇండియన్ దుకాణాలకీ తీసుకెళ్లేవారు. తెలుగువారికి పరిచయం చేసేవారు. నా ఇష్టాల్నీ, అభిరుచుల్నీ, అలవాట్లనీ గౌరవ పూర్వకంగా ఇతరులకి చెప్పేవారు.

ఏంచేసినా అవి కేవలం నాకోసమనీ– నేను, వాళ్లు వేరనీ కొట్టొచ్చినట్లు అనిపించేది.

వీటికి తగ్గట్లే ఇండియా నుంచి ఆయన గోలొకటి! నేను కనబడక, రెండో రోజు నుంచే ఆయనకేదోలా ఉందిట. క్షణాలు యుగాల్లా గడుస్తున్నాయిట. బింకం కొద్దీ రమ్మనరు కానీ, నేనెప్పుడొస్తానా అనుంది ఆయనకి. నిజం చెప్పొద్దూ వచ్చేక రెండ్రోజులకే నేనూ ఆయన్ని మిస్సవడం మొదలైంది. చివరికి మూణ్ణెల్లలో ఇండియా తిరిగొచ్చాను.

మర్నాడు అత్తయ్యొచ్చి పలకరించినప్పుడు, ఉత్సాహంగా అమెరికా కబుర్లు చెప్పి, "ఇంకో ఆర్నెల్లకి ఎక్స్టెన్షన్ తీసుకుంటామని ఇద్దరూ ఒకటే గోల' అని గొప్పగా చెబుతుంటే – అత్తయ్య నవ్వి, "అంటే మా అమ్మకూచిగాడికోసం ఉన్న ఆర్నెల్లనీ మూణ్ణెల్లకి కుదించుకుని వచ్చేశావన్నమాట!" అంది.

అమ్మకూచి అన్నమాట విని ఉలిక్కిపడ్డాను. మూణ్ణెల్ల కాపురం చూస్తేనే, రాఘవ నాకు రాధకూచి అనిపించాడు. మరి ఇన్నేళ్లుగా మా అన్యోన్యతని చూసిన అత్తయ్య ఆయన్ని ఇంకా అమ్మకూచి అని ఎలా సరిపెట్టుకోగల్గుతోంది?

ఉండబట్టలేక అడిగేశాను. అత్తయ్య మళ్లీ నవ్వి, "స్త్రీపురుషుల్లో– ఆలంబన లేందే బతకలేంది మగాడొక్కడే! పెళ్లయ్యేదాకా అమ్మ, పెళ్లయ్యేక పెళ్లాం మగాడికి ఆలంబన. అంటే పెళ్లయ్యేక మగాడికి పెళ్లామే తల్లి. ఆ పెళ్లాం చుట్టూ తిరిగేవాడు అమ్మకూచి కాక ఇంకేమౌతాడు? నేను నీలో వాడికి అమ్మని చూశాను. అందుకే తృప్తిగా ఉన్నాను" అంది.

తెల్లబోయాను. అంటే– మామయ్యకి అత్తయ్య అమ్మ. నేను ఆయనకి అమ్మ. రాఘవకి రాధ అమ్మ.

రాధలో అమ్మని చూస్తే– రాఘవ అమ్మకూచి ఐనందుకు నాకు బాధని పిస్తుందా?

రేపు బృందగానంలో ఏంచెప్పాలో స్ఫురిస్తోంది. ★



మార్క్సిజం-శ్రీరామరాజ్యం

యూరప్ దేశాలలో రాజనీతి శాస్త్ర వికాసానికి మూలకారణం గ్రోసస్ అనే రాజనీతిజ్ఞుడు. అతడు అంతర్జాతీయ నియమావళిని రూపొందించాడు. ఇప్పటివరకు యుద్ధ సమయాల్లో కూడా ప్రపంచ దేశాలవారు ఆ నియమాలే పాటిస్తున్నారు. గ్రోసస్ రూపొందించిన ఆంతరిక విశ్లేషణ... హాబ్స్, లాక్, రూసో మొదలైన ఆధునిక దార్శనికుల విశ్లేషణలకు మూలాధారాలయ్యాయి.

రాజనీతి శాస్త్ర వికాసం

జాన్ చౌర్డా, గ్రోసస్‌లు రాజనీతి శాస్త్ర వికాసంలో ప్రముఖ పాత్ర పోషించారు. వారు చరిత్రపై ఆధారపడిన వికాసవాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చారు. వారికంటే ముందున్న వారు మనుష్యులందరూ స్వర్ణయుగం నుంచి పతనం చెందారని, తిరిగి దానివైపు నడుస్తున్నారని భావించేవారు. పై తత్వవేత్తలు మాత్రం రాజనీతి శాస్త్రాన్ని స్థాపించేటప్పుడు... చరిత్రను ఆధారంగా తీసుకున్నారు. మాకియవెల్లీ కంటే భిన్నంగా న్యాయము – నైతిక నియమాలను రాజనీతికి మూలతత్వంగా స్వీకరించారు.

వారు రాజ్యానికి, ప్రభుత్వానికి మధ్య భేద ముండాలని భావించారు. రాజ్యం – ప్రభుత అనేవి రాజ్యం దృష్టిలో ముఖ్యమైనవి. కానీ వాటి ప్రయోగం పాలనా వ్యవస్థ ద్వారా నిర్వహించడం సాధ్యమని భావించారు. వారు ప్రభుత్వంలోని వివిధ రకాలను గురించి వర్ణనలు చేశారు. ఇంతాచేసి వారు 'ప్రయోగవాదులు' అయ్యారు. దీని ఆధారంగానే వారు రాజనీతిని, చరిత్రను మేళవించారు. ఈ మేళవింపులో వారు ఖగోళ విజ్ఞానాన్ని కూడా మాధ్యమంగా స్వీకరించారు. ఫ్రాన్స్ వారి ధార్మిక అసహిష్ణుత (మతద్వేషం) స్థానంలో వారు సహిష్ణుత (సామరస్యం) ఏర్పడడానికి బీజాలు వేశారు. కుటుంబమే రాజ్యానికి ఆధారమన్నారు. కుటుంబ జీవనం ఆర్థికపరమైందన్నారు. అందు వల్లనే వారు వైయక్తిక సంపత్తిని మూలాధికార రూపంలో స్వీకరించారు. ఇది నేడు వ్యక్తివాదానికి వెన్నెముకగా మారింది. వారు 'ప్రభుసత్త'ను మతం నుంచి వేరు పరిచారు. ఇంకా ప్రభుసత్తను రాజ్యసత్త కంటే పైమెట్టు మీద ఉంచారు. ధర్మం, అర్థం, ఐకమత్యం మొదలైనవి అన్నీ రాజ్యాధికారానికి లోబడి ఉంటాయన్నారు. అదే సమయంలో ప్రభుసత్త కుటుంబ జీవనంచేత బాధితమవుతుందన్నారు. ఎప్పుడైతే వారు నైతిక, ప్రాకృతిక నియమాలకు వ్యాఖ్యాత వ్యక్తిగా నిర్ధారించారో అప్పుడే వారి ప్రభుత వ్యక్తికంటే కిందిస్థాయిలోకి వెళ్లిపోయింది. దీనిలోని అసంగతం స్పష్టమే.

గ్రోసస్ (1583 – 1645) అంతర్జాతీయ నియమావళిని మొట్టమొదటిగా రూపొందించిన వాడు. 16వ శతాబ్దికి చెందిన రాజనీతి, రాజ్యాధికారం ప్రధానంగా ఫ్రాన్స్ చేతిలో ఉండగా... పదిహేడో శతాబ్దికి ఇంగ్లండ్ పరమైంది. ఏ సమయంలో అయితే యూరప్ అనేక మతాలుగా... విభిన్న మతాంతరాలుగా పీలికలైపోయి ఉందో... ఆ కాలంలో గ్రోసెస్ మూలాలు వేళ్లూనుకుని ఉన్నాయి. వ్యవహార రీత్యా ఆ కాలంలో మేకియవెల్లీ పూర్తిగా ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాడు. అంతేకాకుండా అతనిని అనుసరించినవారు ధిక్కారస్వరం ఎక్కువగా వినిపించడానికి కారణం, 'మానవులు తమకు చెందిన అన్ని విషయాలలో, వ్యవహారాలలో ఆధ్యాత్మిక వాదాన్ని పూర్తిగా విడనాడటం.' వారి అభిప్రాయంలో నైతికతను నిర్మించడంలో, పోప్ తృతీయశక్తిగా పనిచేస్తుంటాడు. ఆ నైతికతను అంతరించిపోగానే ఏర్పడే శూన్యాన్ని 'లౌకిక నీతి' పూరిస్తుంది. అందువల్ల పోప్ ప్రభావం వల్ల అనైతికత కూడా పెరగడం మొదలవుతుంది. వస్తుతః ఇతగాడు అట్టి శూన్యత నుంచే అంతర్జాతీయ నియమాలు (విధి విధానాలు) పూర్తి చేయాల్సి ఉంది. ధార్మిక మతాల విభిన్నత, పరస్పర విరోధానికి కారణం ప్రాకృతిక నియమాలకు ఒక స్థాయి, స్థితి లేకుండా పోవడమే పర్యవసానంగా నేటికాలంలో ఇవన్నీ అంతరించిపోయాయి.

ఈ మతవిభేదాల నుంచి తనను తాను రక్షించడం కోసం గ్రోసెస్ తన ఆలోచనా స్రవంతిని క్రీస్తుపూర్వం నాటి తాత్త్విక వివేచనకు ఆధారంగా తీసుకున్నాడు. క్రీస్తుపూర్వం నాటి రోజులలోనే ఒక ఏకతాసూత్రం ఉండేదని అతని అభిప్రాయం. అతడు అరిస్టాటిల్ తత్వశాస్త్రాన్ని పునరుజ్జీవనకు చెందినదిగా భావించాడు. ఆనాటి మేలుతనాల వెలుగులో అనేక విశ్లేషణలు చేశాడు. అరిస్టాటిల్ చెప్పిన వాటిలో ముఖ్యమైనది, 'మానవుడు సంఘజీవి' అనేది. గ్రోసెస్ ప్రకారం ఈ సూత్రం ప్రాకృతిక నియమాలన్నింటికీ తల్లి వంటిది. ఎందుకంటే మానవులందరూ సంఘంతో కలిసి బతకాలనుకుంటారు. అటువంటి వారు నిశ్చయంగా ప్రాకృతిక నియమాలతో ప్రభావితులై ఉంటారు. వాటితో చేసుకున్న ఒడంబడికలతో రాజీపడుతూ బతుకుతూ ఉంటారు. ఈ ఒడంబడికలే పౌరచట్టాల రూపకల్పనకు కారణమయ్యాయి.

మానవుడు తన స్వభావం చేతనే వివేకశీలిగా ఉంటాడు. అందువల్ల అలాంటి ఒడంబడికలను ఆదరిస్తుంటాడు. ఇక్కడ ఏదీ కూడా శక్తిచేత పరివర్తనం చెందదు. ఎందుకంటే ఇదంతా ప్రకృతి నియమాల ఆధారంగా ఏర్పడ్డవి. ఇట్టి ప్రాకృతిక నియమాల ఆధారంగానే అతడు అంతర్జాతీయ పౌరనియమావళి వికాసం చెందుతుందంటారు. మానవుడు స్వభావ సిద్ధంగా శ్రద్ధ, న్యాయం, ఆదరం ఇత్యాదులను అనుసరిస్తుంటారు. మానవుల దైనందిన కార్యాలు కొన్ని ఒడంబడికలను అనుసరించే జరుగుతుంటాయి. అందుకు కారణం అతడు ప్రకృతికి చెందినవాడు కావడమే. మనం ఒకరిపై మరొకరు విశ్వాసం కలిగి ఉంటాం. సత్యం చెబుతుంటాం. ఇలా ఉండడానికి ఎట్టి ప్రయోజనాలు సిద్ధించడమూ కారణం కాదు. పైగా ఇది మన స్వభావమే అయి ఉన్నది. ఈ ప్రపంచంలో, 'ప్రబలము – నిర్బలము' అనే రెండు రకాల సత్త ఉండనే ఉంది. అందువల్లనే మనం ప్రాకృతిక నియమాలను పాటిస్తూ ఉంటాం.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

భారత్- శ్రీలంక దేశాల సంయుక్త ఆతిథ్యంలో జరుగుతున్న 2026 ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌లో పాల్గొనే అవకాశాన్ని బాంగ్లాదేశ్ చేజేతులా జారవిడుచుకొంది. గుంటనక్క పాక్ క్రికెట్ బోర్డు తప్పుడు సలహాలు పాటించి భారీ మూల్యమే చెల్లించింది.

హిట్ వికెట్...బాంగ్లాదేశ్ క్రికెట్ !

ఊరంతా ఒకదారైతే ఉలిపికట్టెదిట్టది సామెత మన ఇరుగుపొరుగు దేశాలు బాంగ్లాదేశ్, పాకిస్థాన్ లకు అతికినట్లు సరిపోతుంది. ఓవైపు యావత్ ప్రపంచ క్రికెట్ భారత్ చుట్టూ తిరుగుతుంటే.. బాంగ్లా, పాకిస్థాన్‌లు మాత్రం అసూయ, ద్వేషాలతో రగిలిపోతూ, సంకుచిత నిర్ణయాలతో తాము తీసుకొన్న గోతిలో తామే పడి విలవిలలాడుతున్నాయి. భారత్‌తో వైరానికి దిగి ఇప్పటికే పతనం అంచుల్లో కూరుకుపోయిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పెద్దల సలహాలు, సూచనలతో బాంగ్లా క్రికెట్ బోర్డు సైతం సమస్యల ఊబిలో చిక్కుకొంది. క్రికెట్ మేరునగ శిఖరం భారత్‌నే ఢీ కొనబోయి తలబొప్పి కట్టించుకొంది.

బాంగ్లాబోర్డుకు తగిన శాస్తి...

పాక్ కబంధహస్తాల నుంచి భారత్ పుణ్యమా అంటూ బయటపడి ఓ స్వతంత్రదేశంగా అవతరించిన బాంగ్లాదేశ్ కృతజ్ఞతాభావాన్ని విస్మరించింది. బాంగ్లాలో పటిష్టమైన క్రికెట్ వ్యవస్థను పాదుకొల్పడంలో ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన భారత క్రికెట్ నియంత్రణమండలి పాత్ర, చేయూత అంతాఇంతా కాదు. 2008 నుంచి ఐపీఎల్‌లో పాల్గొనడం ద్వారా పలువురు ప్రముఖ బాంగ్లాక్రికెటర్లు కోట్లకు పడగలెత్తగలిగారు. భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా బాంగ్లా క్రికెట్ బోర్డు దండిగా సంపాదించుకోగలిగింది.

భారత్ నుంచి ఇన్నిరకాల ప్రయోజనాలు పొందినా ఇసుమంతైనా విశ్వాసం, కనీస కృతజ్ఞత చూపలేకపోయింది. క్రికెట్‌తో రాజకీయం చేయబోయి అభాసుపాలయ్యింది. భారత్, శ్రీలంక దేశాల సంయుక్త ఆతిథ్యంలో జరుగుతున్న 2026- ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌లో పాల్గొనరాదని నిర్ణయించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అండతో భారత క్రికెట్ బోర్డును మాత్రమే కాదు..అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)నే ధిక్కరించే దుస్సాహసానికి ఒడిగట్టింది.

ప్రపంచకప్ గ్రూప్- సీ లీగ్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా మూడు మ్యాచ్‌లు, ముంబై వేదికగా ఓ మ్యాచ్‌ను బాంగ్లాజట్టు ఆడాల్సి ఉంది. అయితే.. భారత్ వేదికగా జరిగే మ్యాచ్‌ల్లో పాల్గొనడం తమ జట్టుతో పాటు సహాయక సిబ్బంది భద్రతకు ముప్పు పొంచిఉందని, తమ మ్యాచ్‌లను శ్రీలంక వేదికగా నిర్వహించాలంటూ కొత్తరాగం అందుకొంది. బాంగ్లా భయాందోళనలపై ఐసీసీ సభ్యదేశాలు సమగ్రంగా చర్చించాయి. భారత క్రికెట్ వేదికల్లో భద్రతపై సందేహాలకు, అనుమానాలకు తావేలేదని తేల్చి చెప్పాయి. ప్రపంచకప్‌లో పాల్గొనబోతున్న మిగిలిన (18 దేశాల) జట్లకు లేని భయం కేవలం బాంగ్లా క్రికెట్ బోర్డుకే ఎందుకు వచ్చిందంటూ నిలదీసింది. ఈ విషయమై జరిగిన ఓటింగ్‌లో పాక్, బాంగ్లా బోర్డులు వ్యతిరేకిస్తే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా సహా మిగిలిన అగ్రదేశాల క్రికెట్ బోర్డులు భారత్ పక్షాన నిలిచాయి. దీంతో.. ప్రపంచకప్‌లో పాల్గొనేది, లేనిది తేల్చుకోడానికి 24 గంటల గడువు ఇస్తున్నట్లు ఐసీసీ ప్రకటించింది. అయినా బాంగ్లా బోర్డు మంకుపట్టు వీడకపోడంతో ఐసీసీ కఠినచర్యలు తీసుకొంది. బాంగ్లా బహిష్కరించి దాని స్థానంలో స్కాట్లాండ్‌కు ప్రపంచకప్‌లో పాల్గొనే అవకాశం కల్పించింది.

240 కోట్ల భారీనష్టం...

ఐసీసీ నిర్ణయంతో బాంగ్లా క్రికెట్ బోర్డు పరువుతో పాటు భారీ మొత్తంలో నష్టపోనుంది. ప్రపంచకప్‌లో పాల్గొనడం ద్వారా లభించే గ్యారెంటీ మనీ 5 లక్షల డాలర్లు (సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయలు) వదలుకొన్నట్లయ్యింది. అంతేకాదు.. ఐసీసీ నుంచి తనకు వాటాగా వచ్చే వార్షిక మొత్తం రూ.247 కోట్లను సైతం కోల్పోనుంది. బాంగ్లా క్రికెట్ బోర్డు మొత్తం నిధుల్లో 60 శాతం వరకూ ఐసీసీ నుంచే అందుతున్నాయి. ఇక భారత్‌తో ఆడే ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా కూడా బాంగ్లాబోర్డుకు భారీ మొత్తంలో ఆదాయం సమకూరుతూ వస్తోంది. దీనికి అదనంగా స్పాన్సర్లు, బ్రాడ్ కాస్టర్ల నుంచి వాటాగా అందాల్సిన మొత్తాలకు నీళ్లు వదులుకోవాల్సిందే. అదీ చాలదన్నట్లుగా తమ ఆటగాళ్లు ప్రపంచకప్‌లో ఆడే అమూల్యమైన అవకాశాన్ని కాలరాసినట్లయ్యింది.

బాంగ్లా క్రికెటర్ల రుసరుసలు...

దేశంలోని అస్థిర రాజకీయవాతావరణంలో యూనిస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం భారత్‌తో జగడానికి ప్రపంచకప్ క్రికెట్‌ను అస్త్రంగా చేసుకోడాన్ని క్రీడావర్గాలు తప్పుపడుతున్నాయి. చివరకు ప్రపంచకప్ కోసం గత కొద్దిమాసాలుగా కఠోరసాధన చేసిన బాంగ్లాక్రికెటర్లు సైతం రుసరుసలాడుతున్నారు. బాంగ్లా బోర్డు ఈ సంకుచిత నిర్ణయంతో తమకు ప్రపంచకప్‌లో ఆడే అవకాశం లేకపోడాన్ని బాంగ్లాజట్టు సభ్యులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. భారత్‌లో భద్రత, సదుపాయాలు అద్భుతమంటూ లోలోపల అనుకొన్నా ప్రయోజనం లేకుండాపోయింది.

రానున్నకాలంలో భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు సైతం బాంగ్లాకు అంతతేలికకాదు. భారత్‌లో బాంగ్లాజట్లు లేదా బాంగ్లాలో భారతజట్లు పర్యటించడం అసాధ్యమే. ఈ పరిణామాలతో భారత క్రికెట్‌కు జరిగే నష్టం గోరంతైతే.. బాంగ్లాకు నష్టం కొండంత. భస్మాసురుడు తనను తానే భస్మం చేసుకొన్నతీరుకు తాజా నిదర్శనమే బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్వాకం. బాంగ్లాను భారత్ ఢీ కొట్టినా.. భారత్‌ను బాంగ్లా ఢీకొట్టినా చివరకు బంగాళాఖాతంలో కలసిపోయేది బాంగ్లాదేశ్ మాత్రమే.!

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

సంస్కారభారతి ఆధ్వర్యంలో శతగళార్చన

విశాఖపట్నం : రాజ్యాంగం 75, ఆర్ఎస్ఎస్ 100, వందేమాతరం 150 సం.లు పూర్తయిన సందర్భంగా జనవరి 25న సంస్కారభారతి ఆధ్వర్యంలో విశాఖపట్నం–కళాభారతిలో శతగళార్చన RSS@ 100 కార్యక్రమం జరిగింది.

మూడు గంటలపాటు జరిగిన సంగీత విభావరిలో 150 మంది వివిధ సంస్థల విద్యాలయాల నుండి గాయనీ, గాయకులు పాల్గొని ఆలపించారు. స్వర్గీయ కొత్తపల్లి ఘనశ్యామల ప్రసాదరావు రచించిన ధ్యేయగీతం (150 మంది సామూహిక గానం) తో ప్రారంభమై, "విజయ విపంచి" నుండి ఎంపిక చేసిన 12 దేశభక్తి గీతాలతో బృందగానం ఆలపించారు. చివర్లో వందేమాతరం గీతం ముక్తకంఠంతో పాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంకపల్లి బుల్లయ్య కాలేజ్ సెక్రటరీ & కరస్పాండెంట్ డాక్టర్ గుడిమెట్ల మధుకుమార్, అధ్యక్షులుగా సంస్కారభారతి విశాఖ మహానగర అధ్యక్షులు పి.కృష్ణమోహన్, వక్తగా ఆంధ్రప్రదేశ్ సహ ప్రాంతప్రచారక్ జనార్దన్ పాల్గొన్నారు. సంస్కారభారతి అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు వేదనభట్ల శేఖర్, ప్రాంత మహామంత్రి ప్రధాన కార్యదర్శి గూటాల రామ్‌కుమార్ తదితరులతోపాటు 800 మంది ప్రేక్షకులు పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చారు.

అమలాపురం: రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా సంస్కారభారతి ఆధ్వర్యంలో అమలాపురంలో **'రాజ్యాంగ రచన నిర్వహణలో నారీమణులు'** అనే నాటికను 15 మంది ప్రదర్శించారు.

భువనగిరిలో వైభవంగా వందేమాతరం సామూహిక గీతాలాపన

భువనగిరి : శ్రీ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో జనవరి 28న భువనగిరిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 'వందేమాతరం సామూహిక గీతాలాపన' ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్తలు ఎర్ర నర్సింగ్, మంత్రిప్రగడ శ్రీధర్ పాల్గొని 'వందేమాతర గీతం' ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బాదం ప్రకాశ్, వ్యాపారవేత్తలు నాగభూషణం, మార్త వెంకటేశం, చంద్రశేఖర్, భాస్కర్, బెల్ద గణేష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకావిష్కరణ

భాగ్యనగర్ : జనవరి 31న భాగ్యనగర్‌లోని నొవాటెల్ హైటెక్ హోటల్‌లో **'సంచార జాతుల సమగ్ర సర్వే'** (తెలుగు, ఇంగ్లీష్) పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్‌భాగవత్. వేదికపై క్షేత్ర సహసంఘ్‌చాలక్ దూసి రామకృష్ణ, ప్రాంత సంఘచాలక్ బి.సుందర్‌రెడ్డి, భాగ్యనగర్ సంభాగ్ సంఘచాలక్ డాక్టర్ కృష్ణప్రసాద్.

మేడారం జాతరలో వనవాసి కల్యాణ పరిషత్ వైద్యసేవలు

వరంగల్ : జనవరి 28 నుండి 30వ వరకు జరిగిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే ప్రజలకు 25 మంది డాక్టర్లు, 10మంది ఫార్మసీ విద్యార్థులతో మూడు రోజులు 10వేలమందికి వైద్యసహాయం అందించారు. ఈ సేవ కోసం 4 మొబైల్ మెడికల్ వాహనాలు ఉపయోగించారు. ఈ శిబిరంలో వనవాసీ కల్యాణపరిషత్ అఖిల భారత మార్గదర్శకులు సోమ యాజులు, ప్రాంత అధ్యక్షులు కాట్రాజు వెంకటయ్య, ప్రాంత చికిత్సప్రముఖ్ గురురాజు, ఎన్ఎమ్ఓ ప్రాంత సంయోజక్ డాక్టర్ శ్రీనివాస్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరిలో రన్ ఫర్ భారత్‌మాత

సికింద్రాబాద్ : సంఘ శతాబ్ది సందర్భంగా ఫిబ్రవరి 1న మల్కాజగిరి నగరంలో రన్ ఫర్ భారత్‌మాత కార్యక్రమం (5 కి.మీ) జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, లాలాపేట్ చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి 1000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కె.ఎల్.ఎన్ స్వామి, ముఖ్య వక్తగా డాక్యుమెంటరీ చిత్ర నిర్మాత, రచయిత, సామాజిక కార్యకర్త మదన్ గుప్తా పాల్గొన్నారు. యువత వివేకానంద ఆలోచనలను అనుసరించి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

తెలుసుకుందాం

డొక్కా సీతమ్మ

అన్నపూర్ణమ్మగా మన్ననలు పొందిన డొక్కా సీతమ్మ, తండ్రిని మించిన తనయ. తూర్పుగోదావరి జిల్లాలోని లంకల గన్నవరానికి చెందిన భవానీశంకరం అన్నార్తులను ఆదుకుంటూ 'బువ్వన్న'గా ప్రసిద్ధులు. ఆయన కుమార్తె సీతమ్మ అదేబాటలో నడిచి అన్నపూర్ణమ్మగా పేరు పొందారు. ఆకలికి కులమతాలతో నిమిత్తం లేదని, మానవత్వమే మిన్నని చాటారు. విశాల హృదయులు సీతమ్మ భర్త జోగన్న. ఆమె వితరణకు అందించిన సహకారం ఎనలేనిది. ఆ దంపతులు అనేక సామాజిక కార్యక్రమాలూ నిర్వహించారు. ఆకలి తీర్చడమే కాదు. వారి ఇంట ఎందరికో ఉపనయనాలు, వివాహాలు, పురుళ్లు, బారసాలలు జరిగాయి. నాటి ఆంగ్ల ప్రభువు ఏడవ ఎడ్వర్డ్ చక్రవర్తి పట్టాభిషేక మహోత్సవానికి సీతమ్మగారికి ఆహ్వానం అందింది. కానీ ఆమె రాలేని పరిస్థితిలో ఎడ్వర్డ్ ఆమె చిత్తరువును రాజప్రాసాదంలో మొదటి వరుసలో భక్తిపూర్వకంగా ఆవిష్కరించారు.

కథ

కుక్క అత్యాశ

ఒక గ్రామంలో ఒక కుక్క ఉండేది. అది కొన్ని రోజులుగా ఆహారం దొరక్క అల్లాడిపోతోంది. పగలు, రాత్రి వీధులన్నీ తిరిగినా దానికి సరైన తిండి దొరకడం లేదు. ఆకలితో కడుపు ఎండిపోయి, నీరసంతో నడవలేని స్థితికి చేరుకుంది.

ఒకరోజు ఉదయం, అది ఒక మాంసం దుకాణం దగ్గరకు వెళ్లింది. దుకాణదారుడు పనిలో ఉండగా, కింద పడి ఉన్న ఒక పెద్ద మాంసం ముక్క దాని కంటపడింది. ఎవరూ చూడకుండా గబుక్కున దానిని నోట కరుచుకుని, అక్కడి నుంచి వేగంగా పారిపోయింది.

మాంసం ముక్క దొరికినందుకు ఆ కుక్క ఎంతో సంతోషపడింది. "ఈరోజు పండగే! ఈ మాంసం ముక్కను ప్రశాంతంగా కూర్చుని తింటాను" అని మనసులో అనుకుంది. కానీ, వీధిలో ఉంటే ఇతర కుక్కలు వచ్చి ఆ ముక్క కోసం గొడవ పడతాయని భయపడి, ఊరి చివర ఉన్న అడవి వైపు పరుగు తీసింది.

ఆ దారిలో ఒక చిన్న కాలువ, దానిపై చెక్క వంతెన ఉంది. కుక్క ఆ వంతెన మీద నడుస్తూ కాలువ దాటసాగింది. వంతెన మధ్యలోకి రాగానే, అది యాదృచ్ఛికంగా కింద నీటిలోకి చూసింది. నీరు చాలా స్వచ్ఛంగా, నిశ్చలంగా ఉంది. నీటిలో తన ప్రతిబింబం కనిపించింది. కానీ అది తన



పద్యం

పరహితమైన కార్యమతిభారతముతోడిది యైన పూను స
త్పురుషుడు లోకము ల్పొగడ, పూర్వమునం దొక రాలవర్షమున్
కురియగ చొచ్చినన్ కదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరి నొక కేల ఎత్తెనట కృష్ణుడు ఛత్రము భాతి భాస్కరా!

భావం : పరులకు మేలు చేసే పని ఎంత కష్టమైనదైనా ఉత్తములు దాని సాధనకు పూనుకుంటారు. రాళ్ల వర్షం కురిసినప్పుడు గోవులను, గోపాలకులనూ రక్షించడానికి శ్రీకృష్ణుడు కొండను ఎత్తి గొడుగుగా పట్టాడు.

శ్లోకం

బుద్ధ్యా భయం ప్రణుదతి తపసా విందతే మహాఃl
గురు శుశ్రూషయా జ్ఞానం శాంతిం యోగేన విందతి!!

భావం: వివేకం భయాన్ని పోగొడుతుంది. తపస్సుతో గొప్ప తేజస్సు, గురువును సేవించడం వల్ల జ్ఞానం కలుగుతుంది. యోగంతో (మనో నిగ్రహంతో) శాంతిని పొందవచ్చు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

మైక్రోసాఫ్ట్	మార్క్ జుకర్‌బర్గ్
ఫేస్‌బుక్ (మెటా)	జెఫ్ బెజోస్
అమెజాన్	ధీరూభాయ్ అంబానీ
రిలయన్స్	టెస్లా
మస్క్	బిల్ గేట్స్

ఫ్లెణ్ణ-స్త్రెల్లా
'స్ఫుణంఱ ల్లుఱుఱుర్ధ్ర-స్త్రెల్లుఱంర్ధ్ర; స్త్రెల్లుర్ధ్రర్ధ్ర
-క్తుఱుర్ధ్రఱ 'స్ఫుజ్ఞుర్ధ్ర ర్తుజ్ఞ-(ఱుర్ధ్ర) క్తుఱుస్తర్ధ్ర
;స్తర్ధ్రర్తక్షణ స్త్రెల్లా-ర్తెల్లుక్తిగ్రై : ణుఱుఱుల్లా

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

పత్తిపాటి రామయ్యనాయుడు

ప్రముఖ అణుశాస్త్రవేత్త, వైద్య వైజ్ఞానికుడు, రేడియోధార్మిక శాస్త్రజ్ఞుడు. ఆంధ్రప్రదేశ్‌లోని, చిత్తూరు జిల్లా మదనపల్లిలో 1904లో జన్మించారు. పారిస్‌లో నోబెల్ బహుమతి గ్రహీత మేడం క్యూరీ వద్ద పరిశోధనలు చేశారు. 1938లో భారతదేశంలో మొట్టమొదటి అణుధార్మిక పరిశోధనశాల స్థాపించారు.

జనరల్ నాలెడ్జ్

1. 'తెల్ల ఏనుగుల దేశం' అని దేనిని పిలుస్తారు?
2. ఏ విటమిన్ లోపం వల్ల 'రేచీకటి' వస్తుంది?
3. మానవ శరీరంలో అతిపెద్ద ఎముక ఏది?

సమాధానాలు : 1. థాయ్‌లాండ్; 2. విటమిన్-A; 3. ఫీమర్ (తొడ ఎముక).

మెదడుకు మేత

చెట్టుకు కాయని కాయ.. కరకరలాడే కాయ.. ఏమిటది?

జవాబు : కజ్జికాయ



ప్రతిబింబమని గ్రహించలేకపోయింది. నీటిలో మరో కుక్క ఉందని, దాని నోట్లో కూడా తన నోటిలో ఉన్న దానికంటే పెద్ద మాంసం ముక్క ఉందని భ్రమపడింది.

దానికి వెంటనే అత్యాశ పుట్టింది. "నా దగ్గర ఉన్న ముక్క ఎలాగో నాదే.. ఆ నీటిలో ఉన్న కుక్క నోట్లోని ముక్కను కూడా నేను లాక్కుంటే, పండగే పండుగ" అనుకుంది!". ఆ రెండో ముక్క కోసం ఆరాటపడుతూ, నీటిలో ప్రతిబింబాన్ని భయపెట్టి, ఆ మాంసం ముక్కను లాక్కోవాలనుకుంది. పెద్దగా అరిచేందుకు గట్టిగా నోరు తెరిచింది. అంతే! దాని నోటిలో ఉన్న మాంసం ముక్క కాస్తా నీటిలో పడిపోయింది. నీటి కదలికతో కుక్క ప్రతిబింబం కూడా మాయమైపోయింది. దాంతో... నీటిలో కనిపించింది మరో కుక్క కాదని, తన నీడేనని గ్రహించింది. ఉన్నదానితో తృప్తి పడకుండా, లేని దానికోసం ఆశపడి నష్టపోయానని ఎంతో పశ్చాత్తాపపడింది. ★

మంచిమాట

గెలుపు భారమైనా భరించు, కానీ ఓటమిని తేలికగా అంగీకరించకు

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీ నరసమ్మ
ఇప్పుడు మీ కోసం సరికొత్త ప్యాకింగ్‌లో సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
CRANE
SWEET BETEL NUT PIECES
Since 60 Years
PREMIUM
CRANE
BETEL NUT PIECES
₹5
CRANE
₹5
TARA ◆ 9044

వారఫలాలు

09-15 ఫిబ్రవరి 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

బంధువుల క్షేమసమాచారాలు ఊరట నిస్తాయి. విద్యార్థులకు అనుకూల ఫలితాలు. వాహన సౌఖ్యం. వ్యాపారులకు ఊహించని లాభాలు దక్క వచ్చు. ఉద్యోగులకు పనిభారం నుంచి కొంత విముక్తి. కళాకారులకు అవకాశాలు కొన్ని దక్కుతాయి. పరిశోధకులు, క్రీడాకారులు పట్టుదలతో అనుకున్నది సాధిస్తారు. 12,13 తేదీల్లో సోదరులతో విభేదాలు. ఆరోగ్యసమస్యలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

భూవివాదాలు పరిష్కరించుకుంటారు. ఆశ్చర్య కరమైన విషయాలు తెలుస్తాయి. గత సంఘటనలు కొన్ని గుర్తుకు వస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. ఆదాయం మరింత ఆశాజనకంగా ఉంటుంది. కళా కారులకు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రాజకీయ వేత్తలు, పరిశోధకులకు సంతోషకరమైన విషయాలు తెలుస్తాయి. 14,15 తేదీల్లో శారీరక రుగ్మతలు. అకారణ విరోధాలు. ఆదిత్య హృదయం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆత్మీయులతో కొద్దిపాటి విభేదాలు నెలకొన్నా నేర్పుగా పరిష్కరించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయవర్గాలకు కొత్త ఆశలు. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులకు విజయాలు వరిస్తాయి. 9,10 తేదీల్లో మానసిక అశాంతి. కుటుంబంలో చికాకులు. గణేశాష్టకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఇంటి నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు కొత్త సంస్థల ప్రారంభంలో బిజీగా గడుపుతారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్క వచ్చు. రాజకీయవర్గాలకు ఊహించని ఆహ్వానాలు. క్రీడాకారులు, పరిశోధకులకు విశేషమైన అభివృద్ధి కనిపిస్తుంది. 11,12 తేదీల్లో మానసిక అశాంతి. శారీరక రుగ్మతలు. దూరప్రయాణాలు. కాల భైరవ అష్టకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ప్రత్యర్థులను చాకచక్యంగా ఆకర్షిస్తారు. పరి చయాలు పెరుగుతాయి. దేవాలయాలు సంద ర్శిస్తారు. వాక్చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకుంటారు. వ్యాపార లావాదేవీలు క్రమేపీ లాభిస్తాయి. ఉద్యో గస్తులకు, పారిశ్రామికవర్గాలకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. రచయితలు, క్రీడాకారులకు అవకాశాలు దక్కుతాయి. 13,14 తేదీల్లో వివాదాలు. శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆత్మీయుల సలహాలు స్వీకరిస్తారు. కుటుంబ సభ్యుల నుంచి కొన్ని విషయాలలో ఒత్తిళ్లు. వ్యాపారు లకు సామాన్యలాభాలు అందుతాయి. కళాకారులకు ఒత్తిడులు పెరుగుతాయి. క్రీడాకారులు, పరి శోధకులకు కాస్త ఊరట లభిస్తుంది. 11,12 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనలాభం. కొత్త పరిచయాలు. కుటుంబసౌఖ్యం. దేవీఖడ్గమాల పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఇంటి నిర్మాణయత్నాలలో కదలికలు ఉంటాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారులు మరింతగా లాభపడతారు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగి ఊపిరిపీల్చుకుంటారు. రాజకీయవర్గాలకు కొన్ని ఇబ్బందులు తొలగుతాయి. కళాకారులు, రచయితలకు కృషి ఫలించి ముందడుగు వేస్తారు. 14,15 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. వృథా ఖర్చులు. హనుమాన్ చాలీసా పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కుటుంబ సభ్యులతో మనస్పర్థలు తొలగుతాయి. కొన్ని శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులకు ఎట్టకేలకు పదోన్నతులు దక్కవచ్చు. కళాకారులకు అంచనాలు నిజమవుతాయి. పారిశ్రామికవేత్తలు, రచయితలకు అన్నింటా విజయమే. 10,11 తేదీల్లో వృథాఖర్చులు. శారీరక రుగ్మతలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఎంతటి వారినైనా వాక్పటిమతో ఆకట్టుకుంటారు. వ్యాపారులకు ఊహించని విధంగా లాభి స్తాయి. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. పారిశ్రామికవర్గాలకు కొత్త కంపెనీల ఏర్పాటులో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయ వేత్తలు, క్రీడాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 14,15 తేదీలలో వ్యయప్రయాసలు. ఆకస్మిక ప్రయాణాలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు పంచు కుంటారు. ప్రముఖులు నుంచి ఆహ్వానాలు అందు కుంటారు. గృహ నిర్మాణయత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు అనుకూల మార్పులు, విధుల్లో ప్రోత్సాహం. రాజకీయవర్గాలకు కొత్త ఆశలు. 9,10 తేదీల్లో అనుకోని ఖర్చులు. బంధువిరోధాలు. దేవీస్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయం గతం కంటే ఆశాజనకంగా ఉంటుంది. కొన్ని అంచనాలు నిజమవుతాయి. వ్యాపా రులకు ఊహించని పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు విధుల్లో కొత్త ఆశలు చిగురిస్తాయి. రచయితలు, పరిశోధకులకు శ్రమ ఫలిస్తుంది. 13,14 తేదీల్లో ధనవ్యయం. శారీరక రుగ్మతలు, ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠిం చండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

విద్యార్థులు ప్రతిభను చాటుకుంటారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు కలసి వస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. యుక్తితో శత్రువులను ఆకట్టుకుంటారు. వ్యాపారులు లాభాలబాటలో నడుస్తారు. ఉద్యోగస్తులకు సమస్యలు తీరతాయి. కళాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. క్రీడాకారులు, రచయితలకు వ్యయ ప్రయాసలు. 10,11 తేదీలలో కుటుంబంలో సమస్యలు, హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

పదరసం-550



ఆధారాలు

అడ్డం

1. భవంతి (3)
4. గాంధారి పెద్ద కోడలు (4)
7. దశరథుడి చిన్న భార్య (2)
8. ముక్క, ఖండం (3)
10. వందమందే (4)
11 మాట, శకలం (3)
12. వారాంతపు విపణి (2)
13. ధూమం (2)
14. క్షీరం.. అటు నుంచి (2)
16. ఇంద్రుడి ఉద్యానవనం (3)
18. సంబరం, ఉత్సవం (3)
19. పేరు చివర మర్యాద వాచకం, వారి... (2)
21. బదరీ వృక్షం, ఎగిసిపడు (2)
23. చేతితో కొలత, మూరకు తక్కువ (2)
24. ఆధారం, ఊతం (2)
25. పశ్చిమ దిశ (4)
27. పరదా, యవనిక (2)
29. అలనాటి ద్రవ్యకొలమానాల్లో ఒకటి (2)
30. శివుడాజ్ఞ లేనిదే ఇది కూడా కుట్టదట (2)
31. పగలు, స్వర్గం (2)
32. బతికించేది (3)
33. దేవతలు (3)

నిలువు

1. ప్రహారి (3)
2. ఆలుమగలు (4)
3. ఒకేఒక (3)
5. లలాటం (3)
6. అప్పాజీ అసలు పేరు (4)
9. మాద్రి పెద్ద కుమారుడు (4)
10. కొత్తగా (4)
11. కక్ష, ద్వేషం (2)
13. కలయిక, సంబంధం (2)
15. గుడిసె లాంటిదే (2)
17. దగ్గర, సమీపం (2)
18 గూఢచారి (2)
20. అమ్మ సోదరులు (5)
21. మరునాడు (2)
22. మృగతృష్ణ (4)
24. జ్ఞాతి (3)
26. ఒక రకం అడవులు (2)
28. ఆహారంలో ద్రవపదార్థం... ద్రవం (2)
30. స్త్రీ వస్త్ర విశేషం... కోక.... (2)

పదరసం - 549 సమాధానాలు

1 తా	ర	■	2 తె	3 గ	డు	■	4 భా	ర	5 తి
తా	■	6 తు	మ్మె	ద	■	7 జ	వం	■	య్య
8 జీ	9 తం	■	ర	■	10 ఆ	న	■	11 బా	న
■	12 బు	13 ధ	■	14 పా	వ	ని	■	వ	■
15 న	ర	వ	16 ర	■	ల	■	17 వి	లు	18 వ
వ	■	19 ళం	గ	■	■	20 నా	రి	■	ల
21 నీ	డ	■	22 డ	23 జ	ను	■	24 వి	25 న	యం
తం	■	26 పిం	■	ను	■	27 ధ	■	య	■
■	28 మ	గ	నా	లు	■	రి	■	29 నం	30 దం
31 ము	ర	ళి	■	■	32 పు	త్రి	క	■	డం

తెలుగు సినిమా రంగంలో ఇప్పుడు సరికొత్త జోష్ కనిపిస్తోంది. జనవరి నెలలో ఏకంగా 27 చిత్రాలు విడుదలయ్యాయి. చిన్న చిత్రాలకు ఆశించిన స్థాయిలో ఆదరణ లభించక పోయినా... సంక్రాంతి బరిలో దిగిన ఐదు చిత్రాలలో మూడు సినిమాలు చక్కని లాభాలను పొందడంతో నిర్మాతలు ఊపిరి పీల్చుకుంటున్నారు. చిరంజీవి 'మన శంకర వర ప్రసాద్ గారు' ఏకంగా రూ. 400 కోట్ల గ్రాస్ వసూలు చేసి ప్రాంతీయ భాషా చిత్రాలలో సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒకరాజు' వంద కోట్ల క్లబ్‌లో చేరింది. శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' సినిమా చక్కని ప్రేక్షకాదరణ పొంది, సంక్రాంతి హీరోగా మరోసారి నిలబెట్టింది.

వరుస సినిమాలతో సరికొత్త జోష్

ఎప్పటిలానే ఈసారి కూడా ఫిబ్రవరి మాసంలో చిన్న సినిమాలదే హవాగా కనిపిస్తోంది. ఫిబ్రవరి మొదటి వారాంతంలో ఏకంగా 11 సినిమాలు విడుదల కాబోతున్నాయి. ఇందులో గుణశేఖర్ దర్శకత్వం వహించిన 'యుఫోరియా', శివ కందుకూరి నటిస్తున్న 'చాయ్ వాలా', నవీన్ చంద్ర 'హనీ' వంటి సినిమాలు ఉన్నాయి. ఫిబ్రవరి రెండోవారంలో విశ్వక్‌సేన్ హీరోగా కె.వి.అనుదీప్ తెరకెక్కించిన 'ఫంకీ' వస్తోంది. సీనియర్ నటుడు అర్జున్ తన కుమార్తె ఐశ్వర్యను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ రూపొందించిన 'సీతాపయనం', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలు రానున్నాయి. మార్చి 19న యశ్ కన్నడ అనువాద చిత్రం 'టాక్సిక్'తో పాటు, అడివి శేష్ 'డెకాయిట్' రావాల్సి ఉంది. అదే నెల చివరి వారంలో రామ్‌చరణ్ 'పెద్ది', నాని 'ది ప్యారడైజ్' రావాలి. అయితే ఈ రెండు సినిమాలు వాయిదా పడొచ్చనే వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇవి వాయిదా పడితే... చిరంజీవి నటించిన 'విశ్వంభర' లేదా పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' ఈ సమయంలో విడుదలయ్యే ఆస్కారం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

సంక్రాంతి బరిలో దిగి చక్కని విజయాన్ని అందుకున్న శర్వానంద్ నటించిన మరో రెండు సినిమాలు ఇదే సంవత్సరం రానున్నాయి. గత యేడాది చివరిలో రావాల్సిన 'బైకర్' అతి త్వరలోనే జనం ముందుకు వస్తుందని తెలుస్తోంది. అలానే ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న శర్వా మరో సినిమా 'భోగి' కూడా ఇదే యేడాది ద్వితీయార్ధంలో వచ్చేస్తుంది. మే 1న అఖిల్ అక్కినేని 'లెనిన్' విడుదల కానుంది. ఇప్పటికే సెట్స్‌పై ఉన్న అక్కినేని నాగచైతన్య 'వృషకర్మ' కూడా ఈ యేడాది ప్రథమార్ధంలో విడుదల కానుంది. ఫిబ్రవరిలో రావాల్సిన నిఖిల్ 'స్వయంభూ' చిత్రాన్ని మేకర్స్ ఏప్రిల్ 10కి వాయిదా వేశారు. ఇది పాన్ ఇండియా మూవీగా రానుంది. జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీని కూడా జూన్ 25న విడుదల చేస్తామని చెప్పారు కానీ అది కూడా వాయిదా పడే ఆస్కారం ఉంది. బహుశా అదే రోజున నాని 'ప్యారడైజ్'ను విడుదల చేయొచ్చు.

ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతికి విడుదలై అభిమానులను నిరాశకు గురిచేసింది. దీనికి సీక్వెల్ ఉంటుందని మేకర్స్ ప్రకటించారు. ప్రభాస్ సినిమాలకు సీక్వెల్స్ అనేవి చాలా సాధారణంగా మారిపోయింది. అయితే ఇప్పటికే హామీ ఇచ్చిన 'సలార్ 2', 'కల్కి 2' ఎప్పటికి పూర్తయ్యి విడుదల అవుతాయో తెలియదు. అయితే ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న 'ఫౌజీ' సినిమా మాత్రం ఇదే యేడాది దసరా కానుకగా అక్టోబర్ 15న విడుదల అవుతోంది. ఆ తర్వాత వెంటనే ప్రభాస్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మూవీ 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొంటాడు. ఆ సినిమా రిలీజ్ డేట్‌ను సైతం మేకర్స్ లాక్ చేశారు. 'స్పిరిట్' మూవీ వచ్చే యేడాది మార్చి 5న వస్తుంది. కొంతకాలంగా సాలీడ్ హిట్ కోసం ఎదురు చూస్తున్న విజయ్ దేవరకొండ ప్రస్తుతం రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే సినిమాలో చేస్తున్నాడు. రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పిరియాడిక్ మూవీలో రష్మిక మందణ్ణ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సెప్టెంబర్ 11న వివిధ భాషల్లో విడుదల చేస్తున్నారు. సాయిదుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల యేటి గట్టు', వరుణ్ తేజ్ నటిస్తున్న 'కొరియన్ కనకరాజు', విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' చిత్రాల విడుదల తేదీ ఖరారు కావాల్సి ఉంది. గత యేడాది 'శుభం' మూవీతో నిర్మాతగా మారిన సమంత ఇప్పుడు తనే హీరోయిన్‌గా నందినీరెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే టిపికల్ యాక్షన్ మూవీని నిర్మిస్తోంది. అది కూడా త్వరలో విడుదల కోసం తుది మెరుగులు దిద్దుకుంటోంది.

వెంకటేశ్, త్రివిక్రమ్ తొలి కలయికలో రూపు దిద్దుకుంటున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇది ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో విడుదలయ్యే ఆస్కారం ఉంది. శివ నిర్వాణ దర్శకత్వంలో రవితేజ చేస్తున్న 'ఇరుముడి' అనే సినిమా కూడా ఇదే యేడాది వస్తుంది. ఈ యేడాది కృష్ణ మనవడు, రమేశ్ బాబు కొడుకు జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ అశ్వినీదత్, జెమినీ కిరణ్ కలిసి 'శ్రీనివాస మంగాపురం' అనే సినిమా నిర్మిస్తున్నారు. అది మే నెలా ఖరులో వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రషా హీరోయిన్‌గా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెడుతోంది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా మారిన వేణు తన రెండో సినిమాగా 'ఎల్లమ్మ'ను ప్రకటించాడు. దీన్ని కూడా దిల్ రాజు నిర్మించడానికి ముందు కొచ్చాడు. ఈ సినిమాతో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా మారుతున్నాడు. ఈ సినిమా కూడా ఇదే యేడాది వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. నాగార్జున వందో సినిమా అన్ని అనుకున్నట్టు జరిగితే అది కూడా ఇదే యేడాది రావచ్చు. ఆ రకంగా అగ్ర, యువ కథా నాయకులంతా ఈ యేడాది సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. మరి వీటిలో ఏవేవి విజయాన్ని సాధిస్తాయో చూడాలి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.151/-

వెల : ₹.800/900 : 999/1200

వెల : ₹.100/-

వెల : ₹.150/-

వెల : ₹.99/-



వెల:₹.1598/- సెట్



వెల:₹.449/-



వెల :₹.450/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 17

PNM HIGH SCHOOL

RUN BY VIVEKANANDA SEVA SAMITHI

STILL LOOKING FOR THE RIGHT SCHOOL ?

ADMISSIONS OPEN

No Registration Fee for Nur & PP-I till 30th April .

The Only non-profit organization working in the field of education

- NO DONATION, NO ADMISSION FEES
- MOST AFFORDABLE FEE STRUCTURE
- FREE TRANSPORTATION FOR NURSERY & LKG
- HOLISTIC AND VALUE BASED EDUCATION
- MODERN TEACHING AIDS
- MULTI MEDIA LEAD CLASS FOR PRIMARY & PRE PRIMARY

12-6-11/1/2A/1, Sharda Nilayam, Opp. BJP Office, Kukatpally, Hyderabad - 500 072.

Ph : 6300716495, 9703053333